ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

122778

లిపిడెక్స్ కాప్‌స్యూల్స్

సన్నముగా నుండగోరుదురా ?

సులభమైన విధానము - లిపిడెక్స్ వాడండి.

శరీరముయొక్క అదనపు బరువును, లావును, ఉదర పరిమాణమును తగ్గించి దృఢత్వమును కలుగజేయును. ఆహార నియమము లేదు. దుష్ప్రభావములు నీయదు. మలబార్ కెమికల్స్ వారిచే పాల్‌ఘాట్‌లో తయారుచేయబడినది.

వివరములకు - డిస్ట్రిబ్యూటర్స్

మానేపల్లి వాగేశ్వరరావు & కో., భీమవరం - పశ్చిమ గోదావరి జిల్లా.

సంపుటి 13 :: సంచిక 266 | విజయవాడ, ఏప్రిల్ 8, 1973 ఆదివారం | 8 పేజీలు :: 18 పైసలు

సిక్కింలోని దక్షిణ, పశ్చిమ జిల్లాలలో "ప్రజా ప్రభుత్వం"

ఆయుధాలతో సహా 60 మంది పోలీసులు లొంగిపోయినట్టు జాయింట్ ఫ్రంట్ ప్రతినిధి వెల్లడి

సిక్కిం దక్షిణ, పశ్చిమ జిల్లాలలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు సంయుక్త ఫ్రంట్ అసిస్టెంట్ పబ్లిసిటీ సెక్రటరీ నేడిక్కడ చెప్పారు.

"ఆయుధాలు, మందుగుండు సామగ్రితో సిక్కింలోని శాంతిభద్రతల నిర్వహణ బాధ్యతను సైన్యానికి అప్పగించాలని భారత ప్రభుత్వానికి సూచించ వలసిందిగా ఆయనకు విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రతినిధివర్గానికి నెటుల్‌లామా నాయకత్వం వహించారు.

సిక్కింలో పెక్కుప్రాంతాలలో భారత సైనిక దళాలు

గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 7— సిక్కిం చోగ్యాల్ విజ్ఞప్తిమేరకు భారత సైనిక దళాలు సిక్కింలోని వివిధ ప్రాంతాలలో శాంతిభద్రతల నిర్వహణకు తోడ్పడుతున్నవి.

అయినప్పటికి దక్షిణ, తూర్పు, పశ్చిమ సిక్కింలో ప్రభుత్వం అణచివేయబడి పోతున్నట్టు వార్తలు వస్తున్నాయి.

మొన్నటి నుంచి ఇండియా హౌస్‌లో తలదాచుకొనివున్న సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులే సంప్రతింపులకు సిక్కిం ప్రభుత్వం ప్రత్యేకదూతలను పంపుతున్నదని.

పత్రికా విలేకరులతో మాట్లాడినప్పుడు సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ దోర్జీ విలేకరుల సమావేశాన్ని రద్దు చేశారు. తర్వులో ప్రత్యేకంగా దీనికి కారణం.

గ్యాంగ్‌టక్ పట్టణం నిర్మానుష్యంగా వున్నది. దుకాణాలు పూర్తిగా మూసివేశారు.

ప్రదర్శకుల యాత్ర నిలిపివేత

గ్యాంగ్‌టక్ పట్టణానికి ప్రభుత్వపరమైన 11 వేల మంది పౌరులు నిమిత్తం వస్తున్న 12 కిలో మీటర్ల దూరంలో నిలిపివేశారు.

ఈ పోలీసుల యాత్ర గురించి కనగానే సిక్కిం చోగ్యాల్ భారత సైన్యం సహాయం

(మిగతా 3 వ పేజీలో)

ప్రత్యేకరాష్ట్ర సాధనకై జై ఆంధ్ర ఫ్రంట్ ఏర్పాటు

రాజమండ్రి మహాసభలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, ఏప్రిల్ 7— ప్రత్యేకాంధ్ర ఆకాంక్షగా పనిచేస్తున్న సంస్థలన్నింటితో వేదికక్కడ జరిగిన సదస్సులో "జై ఆంధ్ర ఫ్రంట్" ఏర్పడింది.

ఈ నూతన ఫ్రంట్‌లో మాజీ కాంగ్రెసువాదులు కూడా చేరడానికి వీలుగా రాజకీయ, ఆర్థిక వియమావళి రూపొందించగలమని శ్రీ గొట్టు లక్ష్మన్న తెలియజేశారు.

ఉదయం జరిగిన విషయ నిర్ణయ సభ సమావేశంలో శ్రీ జి. వి. కొండయ్య ఒక తీర్మానంలో ఆంధ్రులకు సమైక్యరాష్ట్రంలో జరిగిన అన్యాయాలను ఖండించారు.

గ్రామాలలో సత్యాగ్రహాలు నిర్వహించాలని, పంచాయితీలకు శిక్షణ ఇవ్వాలని కూడా ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ప్రతినెల 21వ తేదీన బంద్‌లు, సత్యాగ్రహాలు జరపాలనికూడా విజ్ఞప్తి చేశారు.

సదస్సుకు ప్రత్యేకవాద నాయకులు పలువురు హాజరయ్యారు. వారిలో శ్రీయుతులు డాక్టరు ఎ. వి. నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, తెన్నేటి, నడింపల్లి నరసింహారావు, లత్వన్న, జి. వి. కొండయ్య తదితరులున్నారు.

సదస్సు ప్రారంభించే ముందు శ్రీ వి. రత్నసభాపతి "జై ఆంధ్ర" పతాకాన్ని ఆవిష్కరించారు.

సదస్సుకు వివిధ జిల్లా నుంచి పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

తొలుత విషయ నిర్ణయసభ స్థానిక సుబ్బరాయ కళామందిరంలో జరిగింది.

సదస్సుకు పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు హాజరుకావడం ఒక విశేషం.

కేరళలోని కాలికట్‌కు అయిదవ ప్రణాళిక కాలంలో విమాన సౌకర్యం ఏర్పడగలదని మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ 6వ తేదీన లోకసభలో చెప్పారు.

రాజప్రాసాదాన్ని ఘెరావ్ చేయడానికి పదివేలమంది గ్యాంగ్టక్ పయనం

గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 7—

"ఆయుధాలు, మందుగుండు సామగ్రితో 60 మంది పోలీసులు ప్రజా ప్రభుత్వానికి లొంగిపోయారు. ప్రభుత్వంలో సహకరిస్తున్నారు" అని ఆయన వివరించారు.

రాణిపూర్ వద్ద చేరిన పదివేల మంది ప్రజలు రాజధానికి వెళ్ళి, నేటి సాయంత్రం రాజప్రాసాదాన్ని ఘెరావ్ చేయగలరని ప్రంట్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

"ఇప్పటికి ఇంకా వేలాది ప్రజలు రాణిపూర్ చేరుకుంటున్నారు. అయితే, ఘెరావ్ పూర్తిగా శాంతియుతంగా జరుగుతుంది." అని ఈ వర్గాలవారు చెప్పారు.

భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఆరుగురు సభ్యులుగల నేషనల్ పార్టీ ప్రతినిధివర్గం భారత రాజకీయ అధికారిని మొన్నటి నుంచి ఇండియా హౌస్‌లో తలదాచుకొనివున్న సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులతో సంప్రతింపులకు సిక్కిం ప్రభుత్వం ప్రత్యేకదూతలను పంపుతున్నదని.

పత్రికా విలేకరులతో మాట్లాడినప్పుడు సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ దోర్జీ విలేకరుల సమావేశాన్ని రద్దు చేశారు. తర్వులో ప్రత్యేకంగా దీనికి కారణం.

గ్యాంగ్‌టక్ పట్టణం నిర్మానుష్యంగా వున్నది. దుకాణాలు పూర్తిగా మూసివేశారు.

"రాష్ట్ర విభజన సమస్యను కేంద్ర నాయకులు త్రోసిపుచ్చలేదు"

హైదరాబాద్‌లో డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— రాష్ట్ర విభజన సమస్యను కేంద్ర నాయకులు త్రోసిపుచ్చలేదని తెలంగాణా నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ చెప్పారు.

కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘం సభ్యులతోను, ప్రధాని తోను, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మతోను చర్చలు జరిపిన డాక్టర్ చెన్నారెడ్డి ఢిల్లీ నుంచి విన్న తిరిగివచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత సంక్షోభానికి శాశ్వత పరిష్కారం కనుగొనేవిషయం రాష్ట్ర విభజనతోసహా పెక్కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను కేంద్ర నాయకత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

న్యాయస్థానాల తీర్పుల ఫలితంగా పెక్కు సమస్యలు ఉత్పన్నం కాగలవని, రాష్ట్ర విభజనవల్ల ఉత్పన్నం కాగల సమస్యలకంటె ఇతరత్రా మరింత క్లిష్ట సమస్యలు రాగలవని తాను కేంద్ర నాయకులకు చెప్పినట్టు తెలంగాణా నాయకుడు తెలియజేశారు.

రాష్ట్ర భవిష్యత్తును గురించి ప్రధాని తీవ్రంగా పరిశీలిస్తున్నారని, రాష్ట్ర విభజన సమస్యను ఆమె త్రోసిపుచ్చలేదని ఆయన చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి తన కు రెండు ప్రత్యామ్నాయమార్గాలు కానవస్తున్నవని ఆయన అన్నారు. రాష్ట్రవిభజన లేదా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆయన సూచించారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించి ఈ సమస్యను ఒకసారి పరిష్కరించడం జరిగితే ప్రజల బాధలు పడనివోగలవని డాక్టరు రెడ్డి చెప్పారు.

"రాష్ట్రాన్ని విభజించాలన్న వాదనకు దారితీసిన సాంఘిక, ఆర్థిక సిద్ధాంతాన్ని గురించి కలగించవలసిందిగా ఎత్తకలవాడు కోరగా, ఆయన ఈ క్రింది సమాధానం చెప్పారు:

"నేను సామ్యవాదిని. నేను ఏ "ఇజాలకు" అన్యాయం చేయలేదు. రాష్ట్ర విభజన కొరకు నాకు రెండు కారణాలు కనబడుతున్నాయి. (1) 1956 లో ఆంధ్ర నాయకులు చేసిన పద్ధతిగా తెలంగాణాలో లభించాల్సిన తెలంగాణాలో ఇచ్చు చెయ్యబడలేదని తెలంగాణా ప్రజలు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. (2) తమ ఉద్యోగావకాశాలు హరించిపోయినట్టు యువకులు అభిప్రాయపడుతున్నారు."

"రాష్ట్ర విభజన విడదోయగలిగితే ఉద్యోగావకాశాలు కల్పించడాలంటే. కాని అది సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిధిగా తమ ఉద్యోగావకాశాలు హరించిపోయినవన్న

(మిగతా 3 వ పేజీలో)

దీప్తి ఇంటర్నేషనల్

నేత్రాలు

ఈస్ట్‌మన్‌కలర్

తెలుగు సినిమా చరిత్రలో ఒక అపూర్వ సంఘటన !

మొదటిరోజునే రెండులక్షల యాభైవేల రూపాయలు వసూలు చేయడం,

కేవలం నాలుగు

12,00,000-00

పన్నెండు లక్షల రూపాయలు వసూలు చేయడం

అనన్యసామాన్యం-అనితరసాధ్యం

ఈ ఘనవిజయాన్ని సాధించిన ఘనత మా విశ్వశాంతి యూనిట్ కే దక్కింది.

దీనికంతటికీ మీ ఆదరాభిమానాలే కారణం.

1973 ఏప్రిల్ 8 ఆదివారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర చైత్ర శుద్ధ పంచమి
పంచమీ: ఉ॥ 07–24 షష్ఠి: తె॥ 4–57
వర్జ్యం: ఉ॥ 10–23 నుంచి 11–52 వరకు

• • • •

1973 ఏప్రిల్ 9 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి
సప్తమీ: రాత్రి 2–32 అష్టమి: రాత్రి 1–50
వర్జ్యం: ప॥ 11–19 నుంచి 12–48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సిక్కింలో సంక్షోభం

సిక్కింలో చాలా సున్నితమైన వ్యవహారంలో ఇండియా తనకు ఇష్టం లేకపోయినా చిక్కుకోవలసి వచ్చింది. దానినుంచి ఎంత త్వరగా, జాగ్రత్తగా బయటపడితే అంత మంచిది.

అక్కడ కొనసాగుతున్నట్టిది రాజరిక వ్యవస్థ, ఫ్యూడల్ పరిపాలనా పద్ధతి. సుమారు రెండు లక్షలమంది జనాభాలో మూడు వంతుల మంది నేపాలీలు. మిగిలిన ఒక్కవంతు మాత్రమే సిక్కిం ఆదిమనివాసులైన భూటియాలు, లెప్చాలు మొదలైనవారు. ఈ అల్పసంఖ్యాకవర్గానికి చెందినవాడే సిక్కిం చోగ్యాల్.

సిక్కింలో ప్రజాస్వామ్య వ్యవస్థ కనుక నెలకొనివుంటే, న్యాయంగా అసెంబ్లీలో నేపాలీల ప్రాతినిధ్యమే హెచ్చుగా వుండివుండాలి. కాని, అక్కడ అమలులోవున్న ఎన్నికల విధానం ప్రకారం పద్దెనిమిదిమంది ఎన్నికైన ప్రతినిధులలో ఏడుగురు మాత్రమే నేపాలీలు. మిగిలినవారు అల్పసంఖ్యాకవర్గం ప్రతినిధులు.

అందువల్ల ఈ ఎన్నికల విధానాన్ని మార్చాలని, పయోజన ప్రాతిపదికపై ఎన్నికల పద్ధతిని నిర్ణయించాలని, ఫ్యూడల్ పరిపాలనా పద్ధతులను సంస్కరించాలని, ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సిక్కిం నేషనల్ కాంగ్రెస్, సిక్కిం జనతా కాంగ్రెస్ కొంతకాలంగా ఆందోళన చేస్తున్నాయి. ఇప్పుడు వున్నట్టుండి ఆకస్మికంగా వాటి ఆందోళన తీవ్రరూపం ధరించి చోగ్యాల్‌పై తిరుగుబాటుగా పరిణమించింది. జనతా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ప్రధాన్‌ను ఇటీవల అరెస్టుచేయడం ఇందుకు తక్షణ కారణంగా కనిపిస్తుంది.

ఈ ఆందోళనను అణచివేయడానికి ఇండియా సైనిక సహాయాన్ని చోగ్యాల్ కోరారు. భారత సైన్యం రంగంలోనికి దిగింది. ఆందోళనకారులు ఆక్రమించిన కొన్ని పోలీసు స్టేషన్‌లను భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకొనడమేకాక, చోగ్యాల్ అభ్యర్థనపై రాజధాని గాంగ్‌టక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నది. అంతేకాక, ప్రస్తుతం సిక్కింలో శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను కూడా భారత సైన్యం స్వీకరించింది.

సిక్కిం స్వతంత్రరాజ్యమైన 1950 నాటి ఒడంబడిక ప్రకారం అది ఇండియన్ ప్రొటెక్టరేట్. దాని రక్షణ బాధ్యత, విదేశాంగ వ్యవహారాల బాధ్యత కూడా ఇండియాదే. దీనికి తోడు అది ఇండో–టిబెటన్ సరిహద్దులో అతి కీలకమైన స్థానంలో వున్నది. అందువల్ల సిక్కిం రక్షణ దృష్ట్యానేకాక, స్వీయ రక్షణావసరాల దృష్ట్యా కూడా ఇండియా సిక్కింలో ప్రత్యేక బాధ్యతలను నిర్వహిస్తున్నది. అక్కడ ఎట్టి సంక్షోభం చెలరేగినా ఇండియా దానిపట్ల ఆసక్తిని చూపించకతప్పదు.

కనుకనే, చోగ్యాల్ కోరగానే ఇండియా తమ సైన్యాన్ని సిక్కింలో వినియోగించవలసి వచ్చింది. అయితే, ప్రస్తుతం అక్కడ చెలరేగిన సంక్షోభం పాలకునికి, ప్రజలకు మధ్య ఏర్పడిన ఆంతరంగిక సమస్య. దానిలో ఇండియా ఏ పక్షాన్ని సమర్థించినా, ఒక స్వతంత్రరాజ్యం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడంగానే అన్యదేశాలు పరిగణించే ప్రమాదం వున్నది. ముఖ్యంగా చైనా, పాకిస్తాన్, నేపాల్ ఈ విషయంలో గోరంతను కొండంతలుగా చేసి మనపై దుష్ప్రచారం సాగించగల అవకాశం వున్నది.

అయితే, ఈ కారణాన సిక్కింలో మనకు గల ప్రత్యేక బాధ్యతలను అలక్ష్యం చేయడానికి కూడా వీలులేదు. అంతేకాక, చోగ్యాల్ ఇండియా జోక్యాన్ని అభ్యర్థించినట్టే, ఆయనకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తున్న రెండు రాజకీయ పక్షాలు కూడా ఇండియా జోక్యాన్ని కోరుతున్నాయి. అటు పాలకుడు, ఇటు ఆందోళనకారులు కూడా కోరుతున్నందున ఇండియా జోక్యం చేసుకొనడం తప్పనిసరి.

సిక్కింలో శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పడం ఇండియా తక్షణబాధ్యత అయినప్పటికి, ప్రస్తుతపు ఆందోళనకు మూలకారణాలను తొలగించడానికి, పాలకునికి, ప్రజలకు మధ్య తిరిగి సామరస్యం నెలకొనేటట్టు చేయడానికి ఇండియా మధ్యవర్తిత్వ కృషి చేయడం సముచితం. అంతకు మించి తనపట్ల అపార్థాలను తావిచ్చేవిధంగా వ్యవహరించడం మంచిదికాదు.

త్వరలో బంగ్లాదేశ్ నాయకులతో తిరిగి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— ఢాకాలో బంగ్లాదేశ్ నాయకులతో అయిదు రోజులు చర్చలు జరిపి వచ్చిన ప్రధాని ప్రత్యేక దూత శ్రీ హక్సర్ త్వరలో తిరిగి చర్చలు జరగాలవని సూచనప్రాయంగా చెప్పాడు.

పాకిస్తాన్ యుద్ధఖైదీల సమస్యపై ఇండియా పై బరిలో హద్దు లేదని ఆయన విశదపరచాడు.

ఢాకా చర్చలు రెండు మిత్ర దేశాల మధ్య కొనసాగుతున్న సంప్రతింపులలో ఒక భాగమని ఆయన వర్ణించాడు.

పాకిస్తాన్ పర్యటించే ప్రతిపాదన లేదని ఆయన చెప్పాడు.

. అంతకుముందు కలకత్తాలో విలేకరులతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ సార్వభౌమాధికారాన్ని పాకిస్తాన్ గుర్తించేవరకు త్రైపాక్షిక సంప్రతింపులు సాధ్యం కావని ఆయన అన్నాడు.

ఉపఖండం సమస్యల పరిష్కారంలో ఇండియా ఇప్పటికే చొరవతో పనిచేసిందని ఆయన అన్నాడు.

సమస్యల పరిష్కారానికి పాకిస్తాన్ పై బరి అవరోధంగా వున్నదని ఆయన అన్నాడు.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రహమాన్ త్రిప్లా సందర్శిస్తారా అని ప్రశ్నించగా సందర్శించవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించాడు.

బంగ్లాదేశ్ నాయకులతో ఏ దయిన ఒప్పందం గురించి చర్చిస్తారా అని ప్రశ్నించగా నేను అందుకోసం వెళ్ళలేదు. అని ఆయన అన్నాడు.

స్వతంత్రపార్టీ జాతీయ సదస్సు

14, 15 తేదీలలో మద్రాసులో

పూరి, ఏప్రిల్ 7— స్వతంత్ర పార్టీ ఆరవ జాతీయ సదస్సు మద్రాసులో 14, 15 తేదీలలో జరుగుతుందని ఇక్కడి పార్టీ వర్గాలవారు చెప్పారు.

పార్టీ జాతీయ కార్యవర్గం 12వ తేదీన, జాతీయసమితి 13వ తేదీన సమావేశమౌతాయి.

పొట్టిరకం వరివంగడాలు సాధించిన అభివృద్ధి

కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఈ రాబీపంట కాలంలో వేలాది ఎకరాలలో వేసిన "యర్ర దాళవా" సస్యశ్యామలంగావుంది. రోడ్డు కిరువైపులా ఎటుచూచినా, కనుచూపుమేర పచ్చని పంట పొలాలు కన్నుల పండువుగా వున్నాయి.

రాబీపంటకాలంలో అధిక దిగుబడి విత్తనాలను వుపయోగించి. అధికపంటను పొందేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యక్షంగాచూచి. తెలుసుకునేందుకు హైదరాబాద్, విజయవాడల నుంచి ఎత్రికా ప్రతినిధుల బృందం ఒకటి ఈ మూడు కోస్తా జిల్లాలను మార్చి చివరి వారంలో పర్యటించడం జరిగింది.

అక్కడ ఎటుచూచిన సస్యశ్యామలమే, కరువు రాక్షసిలేదు. కృష్ణా తరంగిణి కృష్ణా జిల్లాలో 85 300 ఎకరాలు; గోదావరి వని పశ్చిమ గోదావరి జిల్లాలో 2.42,000 ఎకరాలు, తూర్పు గోదావరి జిల్లాలో 2 23 000 ఎకరాలు–మొత్తం 5.50,300 ఎకరాలలో అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలను వుపయోగించారు. ఇందులో మూడు జిల్లాలలో కలిపి 3,85,750 ఎకరాలలో డిసెంబర్ 10 తేదీ కంటె ముందే నాట్లు వేసి ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు.

దీనివల్ల రాబి పంటకాలంలో అదనంగా రెండు లక్షల టన్నులు అనగా, 25 కోట్ల రూపాయల విలువగల ధాన్యాన్ని పండించడం జరిగింది.

ఈ కృషి విమర్శ–వ్యవసాయశాఖ తీసుకున్న శ్రద్ధవున్నదే: అఖిలభారత వరిఉత్పత్తి పరిశోధనల సమన్వయ కర్త 'పద్మశ్రీ' బిరుదాంకితుడు డాక్టరు ఎస్. వి. ఎస్. సహస్ర పరిజ్ఞానం అమృతహస్తం వున్నది. వీటికితోడు. రైతులలో కొత్త వరివంగడాలను స్వీకరించి, అధికోత్పత్తి సాధించాలనే ఉత్సాహం, జిజ్ఞాస వున్నవి.

పత్రికా ప్రతినిధుల బృందంపెంట వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ వై. వి. ఎస్. శాస్త్రి మున్నగువారు వున్నారు.

1972 ఖరీఫ్ పంటకాలంనుంచి కరువు నెలకొనడంవల్ల, వరి, జొన్న పంటల దిగుబడి వివరీతంగా తగ్గిపోయింది. ఈ కొరతను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సెప్టెంబర్‌నుంచి ఒక పథకాన్ని రూపొందించింది.

ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలలో

"ఆంధ్రజ్యోతి"
ప్రత్యేక ప్రతినిధి

విస్తృతంగాను, శ్రీకాకుళం, నెల్లూరు, కర్నూలు, తెలంగాణా జిల్లాలలో ప్రాజెక్టులు, చెరువులు, కుంటల కింద కొద్ది విస్తీర్ణంలో రెండవ పంట వేయడం అలవాటు.

అందువల్ల, అధిక విస్తీర్ణంలో రెండవ పంటను చేపట్టేముందు కోస్తా జిల్లాలలో అధిక రాబడి నితనాలు ఉపయోగించి నెల రోజులు ముందుగానే నాట్లు వేసి, అధికోత్పత్తి సాధించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

రాబి పంటను జనవరి, ఫిబ్రవరి మధ్య ప్రారంభించే బదులు డిసెంబర్ 10 వ తేదీ కంటె ముందుగానే నాట్లువేసి, అతి స్వల్పవ్యవధిలో 130 – 135 రోజులలో మార్చి మాసాంతానికి వరకు పంటచేతికి వచ్చే అవకాశంవుంది. అందుకు వీలైన 'ద్వార్ఫ్ రకాల' వరివంగడాలను పరిచయపుపయోగించడానికి రైతుకు ప్రోత్సాహం కల్పించడం జరిగింది.

బి ఇ. టి. 1001. బి. ఇ. టి. 1030, రత్న, తెల్లహంస, వంగడాలు. ద్వార్ఫ్‌రకాలు

అనవాయితీగా నాట్లువేసే నాళికి "బ్లాస్టోరియా" వ్యాధి సోకకుండా, నాట్లు నెల రోజులముందు వేయడంవల్ల నివారించవచ్చు. పంట చేతికివచ్చే సమయంలో ఈ వ్యాధిసోకి, తెల్లచెన్ను ఏర్పడి రైతు నష్టపోకుండా నివారించడానికి అవకాశం కలిగింది.

పన రైతు అనుసరిస్తున్న వరి – కాయధాన్యం వరి పద్ధతికి బదులు ఈ కొత్త కార్యక్రమం కింద వరి కాయ ధాన్యాలు వేయడం జరుగుతుంది.

దీని వల్ల రెండవపూట చేసేవరికి పుష్కలంగా నీరు లభించే అవకాశం వుంది. నీరు తగ్గినప్పుడు అందుకు అనుగుణంగా పండే కాయధాన్యాలను పండించవచ్చు.

"ద్వార్ఫ్" రకాలను వుపయోగించినప్పుడు మొలకల నాట నుంచి – పంట చేతికి వచ్చేవరకు పంటను పసిగట్టి చూచుకున్నట్టు అతి జాగ్రత్తగా చూచినట్టవుతుంది. ఈ జాగ్రత్తలు కేవలం రైతులే కాకుండా వ్యవసాయశాఖ ఉద్యోగి ప్రతి ఒక్కరు తీసుకోవాలి.

ఇందుకు సంబంధించిన అంశాలను మరొక వ్యాసంలో పేర్కొనడం జరుగుతుంది.

ధన్‌బాద్ దుర్ఘటన

కొందరు అధికార్ల సస్పెన్షన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— ధన్‌బాద్ సమీపంలో కాలరీ క్వార్టర్స్‌వద్ద ఏప్రిల్ రెండవ తేదీన జరిగిన దౌర్జన్య సంఘటన సందర్భంగా తూర్పు జమూరియా కాలరీ మేనేజరును, అసిస్టెంటు లేబర్ ఆఫీసరును, ఒక సూపర్ వైజర్‌ను సస్పెండ్ చేసినట్టు లోక సభలో ఉక్కుగనుల శాఖ మంత్రి, శ్రీ మోహన్ కుమార్ మంగళం మొన్న తెలియజేశాడు.

శ్రీ డిసేన్ భట్టాచార్య మరి నల్గురు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఆయన పై ప్రకటన చేశారు.

ధన్‌బాద్ సమీపంలోని సంఘటనలపై భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ సంస్థ దర్యాప్తు జరుపుతున్నదని కూడా మంత్రి చెప్పాడు.

కాలరీ స్థానిక మేనేజర్ శ్రీ కాంగ్. అసిస్టెంట్ లేబర్ ఆఫీసరు శ్రీ ఎ.పి. పింగ్‌లను "ముద్దాయిలు"గా పేర్కొనడం జరిగిందని, వారు పారిపోయినట్టు తెలుస్తున్నదని శ్రీ కుమారమంగళం తెలియజేశాడు.

ఈ దాడి కాలరీ స్థానిక మేనేజ్‌మెంట్‌తో లాలూచీతో జరిగినట్టు బీహార్ ప్రభుత్వం తన విమర్శికలో పేర్కొన్నట్టు మంత్రి తెలియజేశాడు.

ధన్‌బాద్‌వద్ద జరిగిన సంఘటనలో మృగ్గురు మరణించినట్టు శ్రీ కుమారమంగళం చెప్పాడు.

కొత్తగా బయల్పడిన "క్వాజార్" తార

లండన్, ఏప్రిల్ 7— ఆరిజోనాలో పనిచేస్తున్న ఇద్దరు ఖగోళ శాస్త్రజ్ఞులు విశ్వంలో ఇంతవరకు మానవుడు కనుగొన్న ఖగోళ వస్తువులన్నింటికీ అతిదూరంగావున్న ఒక నక్షత్రాన్ని తాము కనుగొన్నట్టు ప్రకటించారు. ఆ శాస్త్రజ్ఞుల పేర్లు డాక్టరు ఆర్. ఎస్. కార్స్‌వెల్, డాక్టరు పి. ఎ. సిర్రిట్ షేడర్ వీరు న్యూమెక్సికో అబ్జర్వేటరీలో పనిచేస్తూ తాము కనుగొన్న విషయాన్ని బ్రిటిష్ మేగజీన్ "నేచర్"లో వెల్లడించారు.

వారు కనుగొన్న సుదూర నక్షత్రం "క్వాజార్" అనబడే రకానికి చెందినది. క్వాజార్ నక్షత్రాలు అమిత శక్తిగల రేడియో తరంగాలను ప్రసారం చేస్తూ వుంటాయి.

అరిజోనా శాస్త్రజ్ఞులు కనుగొన్న క్వాజార్ కాంతి వేగంలో మూడికి 90 వంతుల వేగంతో–అంటే సెకండుకు 233, 200 కిలోమీటర్ల వేగంతో మన నుంచి దూరంగా పోతున్నది. ఏ వస్తువు ఇంతకంటె వేగంగా పయనించ లేదు.

అసలు విశ్వ సృష్టి ఎలా జరిగిందనే ప్రశ్నకు సమాధానం అన్వేషించడంలో తాము కనుగొన్న క్వాజార్ తోడ్పడగలదని ఆ శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు.

కృష్ణా జిల్లా నుంచి సి. ఆర్. పి. దళాలు తరలింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 7— కృష్ణా జిల్లాలో మకాంచేసి వున్న ఒక సి.ఆర్.పి. బెటాలియన్‌ను నిన్న పంపించి వేశారు.

జిల్లాలో ఇంకా మిగిలివున్న సి. ఆర్. పి. దళాలను వచ్చే రోజులలో పూర్తిగా తరలించనున్నట్లు తెలిపింది.

గంధవాలగూడెంలో ఇక్కడ స్టేడియం గ్రౌండ్సులో గుడారాలు వేసుకొని సి. ఆర్. పి దళం వుంటూవచ్చింది. నేడు దాని స్టేడియం గ్రౌండ్సు పూర్తిగా ఖాళీ చేయడంతో చాలా విశాలంగా కనపించింది.

ఆర్థిక సహాయ సంస్థ విశాఖ ప్రాంతీయ కార్యాలయం కృషి

విశాఖపట్నం, ఏప్రిల్ 7— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఆగస్టులో ప్రారంభించబడినప్పటి నుంచి ఇంతవరకు 41 పరిశ్రమలకు 36 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఆంధ్రోద్యమంవల్ల ఋణాల వసూళ్లు తగ్గినవని, మంజూరయిన యూనిట్స్ నిర్మాణాలు తగ్గాయని విభాగం కార్యాలయాధికారి శ్రీ టి. సత్యనారాయణ చెప్పారు.

ఆగస్టు, సెప్టెంబర్ మధ్య నెలకు సగటున 12 దరఖాస్తులు రాగా, డిసెంబర్ మార్చి మధ్యలో పది దరఖాస్తులు మాత్రమే వచ్చినవని అయన చెప్పారు.

అవి యూనిట్లు ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించినవని, కార్యాలయాలు మూసివేయకపోతే మరికొన్ని ఉత్పత్తి ప్రారంభించి వుండేవని అయన అన్నారు.

విశాఖపట్నం టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు 42లక్షలుమంజూరు

విశాఖపట్నం, ఏప్రిల్ 7— విశాఖపట్నం టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు గృహ నిర్మాణ, ఎస్టేటాభివృద్ధి నిమిత్తం 42 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అయంగర్ వెల్లడించారు.

ఈ సొమ్మును నగరంలో పెక్కు గృహ నిర్మాణ పథకాలకు వినియోగించ గలమని అయన వివరించారు.

ఘించి నూతన మంత్రివర్గం

పారిస్, ఏప్రిల్ 7— కొత్తగా ఎన్నికలు జరుపబడిన ఫ్రెంచ్ ప్రభుత్వంలో 13 మంది గాలిస్టు పార్టీవారిని మంత్రులుగా చేర్చుకొన్నాడు.

ప్రెసిడెంట్ సమ్మిళిత సహకారమును పెంపొందించడం కోసం మంత్రి అయారు.

మంత్రివర్గంలో సెంట్రిస్ట్ రిఫార్మర్స్‌కు రెండుస్థానాలు. ఇండిపెండెంట్ రిపబ్లికన్‌కు నాలుగు స్థానాలు లభించినవి.

జీవవాక్యం

నీరులేని శేరేపాలెం

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం తాలూకా శేరేపాలెం జిన్నూరు ఛానల్‌కు చివరిది. అందువల్ల నీరు సరయిన విధంగారాదు. నీటి కొరత చాలా తీవ్రంగా వున్నది. జరిగిన గరివాన తరువాత వార్యా, దార్యా పంటలు పూర్తిగా ఇప్పటివరకు చెల్బితిన్నందువల్ల రైతులు చాల ఆందోళనలో వున్నారు.

మొన్న జనవరి ఎదవ లేదీ తరువాత అసలు నీరు పైనుంచి రాలేదు. ఈ విషయంలో దీనికి సంబంధించిన అధికారులు కలుసుకొని మాట్లాడగా వారు వచ్చి పరిస్థితిపరిశీలించి ఇక్కడకు నీటివరఫరా చేయడం కష్టమని తెలియచేశారు.

ఎండలకు నీటిపారుదలేక చెరువులలో బావా నీరు లేకపోవడంవల్ల గ్రామ ప్రజలు త్రాగడానికి, పశువులు త్రాగడానికి బావా నీటికరవు ఏర్పడినది. అందువల్ల దూర దూరాలకు లోడుకావలసి వస్తున్నది.

రైతులంతా అప్పులుచేసి, పొలాలను దున్ని, వాటిమీద ఆశలు పెట్టుకొంటే వారి ఆశలన్నీ నిరాశలయి తినడానికి తిండిగింజలులేక, అప్పులు తీర్చలేక చాల ఇబ్బందుల పాలౌతున్నారు.

ఈ పరిస్థితులలో ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకులలో అప్పుగా తీసుకొన్న పైకరాని, పొలాలలో తీసుకొన్న పైకంగాని కట్టలేని దీనావస్థలో రైతులు వున్నారు.

అప్పుగా తీసుకొన్న సొమ్ము వాంబుదావేసి, కొత్తగా ఋణాలను ఇప్పించే అవకాశం కలుగజేయా రెవిన్యూ శిస్తు వసూళ్ళనుకూడా ప్రస్తుతానికి ఆపుచేసి రెవిన్యూ ఇప్పించవలసిని కోరుతున్నారు. పొలాలు చెంతనే చెరువు నీరారక పనులనుకూడా అడుకోవలసిని అభ్యర్థిస్తున్నారు.

ఋణాధారత, ఋణ భారంవల్ల ఇప్పటికి ముగ్గురు వ్యక్తులు దుర్మరణాలకు పాల్పడినారు.

పరిస్థితులు సంక్షోభగా సంక్షోభంలో ముందుగా ఏలా ఉంటుందో ఇంకా పంచుకుంటి దుర్మరణాల పాలవుటగా చెప్పగలము.

సుబ్బారావు సర్పంచ్, పౌరులు

పరీక్షల రుసుము చెల్లింపుకు గడువు

మెట్రిక్, డిగ్రీ తరగతుల చివరి పరీక్షలకు ప్రయివేటుగా విద్యార్థులు హాజరుకావడానికి చెల్లించవలసిన ఎక్జామినేషన్ రుసుము తదితరాలు పిఠాపురి ఒకటిగా నిర్ణయించారు.

ఈ సంవత్సరం అక్టోబరు నుంచి మార్చి వరకు జరిగిన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకర్తలో పరిస్థితులవలన విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయారు.

ఆంధ్ర యూనివర్శిటీ అధికారులు ఈ విషయాన్ని గమనించి ఎగ్జామినేషన్ ఫీజుల గడువును పొడిగించగలరని ఆశిస్తున్నాను.

ఎం. ఎస్. రావు,
తెనాలి, గుంటూరు జిల్లా

రాశిఫలం

8–4–1973 ఆదివారం

శ్రీ ప్రమాదీచ చైత్రశుద్ధ పంచమి ఆదివారం మృగశిర నక్షత్రం. వాస్తవానికి ఇరవై రాశులు మంచివారు;

మేషం: ఆందోళనకరమయినరోజు. ప్రతి విషయంలోను అవరోధం జరుగుతుందేమోనన్న భయం కలుగుతుంది. నలుగు పనులు, ఆస్తి వివాదాలు దిద్దువచ్చి పర్యవసిస్తుంది. మీద విలువ దిగజారుతుంది.

వృషభం: ఇష్టంలేనిది. అకస్మాత్తు చెడువలసి వస్తుంది. వ్యవహారాలలో ఆటంకం కలుగుతుంది. అయితే, తగాదాలు సమసిపోవు. కలుసుకోగలిగితే కీడిగా అనారోగ్యం చేస్తుంది.

మిథునం: చాలామంది మిత్రహస్తాలు అందుకోగలవని చాలా పథకాలు ప్రణాళికలు వేస్తారు. మీకు బాగా యిష్టులకు దూరమై అంతర్మథన ఏర్పడుతుంది. చెంతనే డబ్బు వస్తుంది.

కర్కాటకం: సమస్యలు రోజుకి. ప్రతి సందర్భంలోను, ఎదుటివారి స్వభావంకారణం నష్టపడవలసి వస్తుంది. మీనుకొన్న పనులు సాధించలేరు. డబ్బుకు దాగా ఇబ్బంది ఎదురౌతుంది.

సింహం: మీరు నిర్వహించవలసిన పనులు గురించి చాలా ఆందోళనపడతారు. ఆలోచనలోగాని, వస్తువులు సమకూర్చుకొనడంలోగాని, మిత్రులు సహకారం చేయుట. డబ్బుకు యిబ్బందిపడతారు.

కన్య: ప్రోత్సాహమయిన రోజు. పెళ్లిరిగినవారిని కూడా, శత్రువర్గాలలో మీ పక్కకు తిప్పుకొంటారు. ఆస్తి వస్తువులు సంపాదించుకొంటారు. వృత్తి తిన్నగా సాగుతుంది.

తులా: నిన్నటికన్నా యీ రోజు ఉత్సాహవంతంగా ఉంటుంది. మీకు చిక్కులు కలిగిస్తూ ఉన్నవారు. రోజంతా కుటుంబంలో డబ్బు చిక్కులు ఎదురౌతాయి.

వృశ్చికం: ఓర్పుతో పనులు సాధించుకొంటారు. అకస్మాత్తుగా డబ్బు, సంతృప్తికరంగా వస్తుంది. పాయింట్ అవసరంగా, ఒక ప్రయోజనంలేకుండా తిరుగుతారు.

ధనుస్సు: సుఖం అనుభవించడానికి వాహనయోగం వస్తుంది. ఆస్తి కొంటారు. కుటుంబంలో అనుకూలత తక్కువ. అనారోగ్యం చేస్తుంది. ధనాదాయం పెరుగుతుంది.

మకరం: బంధుమిత్రులలో పండుగ వాతావరణ ఏర్పడిస్తారు. స్వంత మనుష్యుల అనారోగ్యం కొంచెం కలవర పెడుతుంది. వ్యవహారాలు అకస్మాత్తుగా బద్దలవుతాయి. ఇవి కార్యాల విషయంలో అనుకూలత కనిపిస్తుంది.

కుంభం: సంఘంలో గౌరవాలు అధికమౌతాయి. ఉద్యోగంలో అధికారం, గౌరవం పెరుగుతుంది. వ్యాపారాలలో మార్పులు వస్తాయి. రాజకీయాలలో విజయవంతంగా వుంటుంది.

మీనం: ఈ రోజు గతం కంటెమంచిగా ఉంటుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది. ధనాదాయం తృప్తికరంగా పెరుగుతుంది. పిల్లల అనారోగ్యపు ఆందోళనలు తగ్గుతాయి. వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

—"మిహిరశ్రీ"

రైతుల పిల్లలు ఎక్కువగా చేరేవిధంగా కొత్త కోర్సులు

వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ విజ్ఞప్తి

హిస్సార్, ఏప్రిల్ 7— వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో రైతు కుటుంబాలకు చెందిన యువకులు హెచ్చుగా చేరే విధంగా కొత్త కోర్సులను ప్రారంభించాలని వ్యవసాయ విద్యార్థులకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కోరారు.

హరియానా వ్యవసాయవిశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవసమిస్తు హైస్కూల్ విద్య ముగించి విద్యార్థిసాన్ని. పనిని ఒకసారి కొనసాగించడానికి బదులుగా వ్యవసాయదారుల పిల్లలను దృష్టిలో వుంచుకొని ఈ కోర్సులను రూపొందించాలని అయన అన్నారు.

అప్పుడే వ్యవసాయం పరిశోధన సంస్థలనుంచి పొలాలకు మారడం పూర్తి కాగలదని అయన అన్నారు. కొత్త కోర్సు సంక్షేమంగను, అవరణాత్మకమైనదిగాను వుండాలని కేంద్రమంత్రి కోరాడు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు విద్యార్థులను చేర్చుకొనేటప్పుడు విద్యార్థుల ఎన్నికకు జరిగే పరీక్షలు సమాజంలో వెనుకబడిన తరగతులలోని పిల్లలకు అవకాశం లేకుండా చేసేవిగా వుండరాదని అయన సూచించాడు.

వ్యవసాయాభివృద్ధి కేవలం ఉత్పత్తిని పెంచడానికి మాత్రమేగాక ఎక్కువ ఉద్యోగాల కల్పనకు, గ్రామాలలో ఆదాయం పెరగడానికి కూడా తోడ్పడాలని అయన అన్నారు.

ఈ లక్ష్యసాధనకు ప్రతి బ్లాక్‌లోను టూమిని. నీటిని పూర్తిగా వినియోగించడానికి తగు పథకాలు రూపొందించాలని శ్రీ ఫక్రుద్దీన్ కోరాడు.

వ్యవసాయ విశ్వవిద్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వంలోని వ్యవసాయ, ఆహార, నీటి సంపద్శాఖ, అటవీశాఖల మధ్య సహకారం అవసరమని అయన విజ్ఞప్తి చేశాడు.

భారత వ్యవసాయ పరిశోధనా మండలి వైస్ చైర్మన్‌గారు డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ మాడి వైస్ చాన్సలర్ డాక్టర్ బి. డి. పాల్‌కు, డాక్టర్ రావుదల్‌సింగ్‌కు యూనివర్శిటీ ఛాన్సలర్ శ్రీ బి. ఎస్. భక్రవర్తి డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీలు ప్రదానం చేశారు.

గుంటూరు - నంద్యాల పాసింజర్ రైళ్ళ పునరుద్ధరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— నెం 251, 256 గుంటూరు–నంద్యాల పాసింజర్ రైళ్ళను నేటినుంచి పునరుద్ధరిస్తున్నట్టు దక్షిణ మధ్యరైల్వే ప్రకటించింది.

నెం 421, 422 కాకినాడ పోర్టు–తాడేపల్లిగూడెం పాసింజర్ రైళ్ళను నేటినుంచి రాజమండ్రి–తాడేపల్లిగూడెం మధ్య నే నడుపుతారు.

ఏప్రిల్ 13 నుంచి మద్రాసు–న్యూఢిల్లీ ఎ. సి. ఎక్స్‌ప్రెస్‌లోనూ, ఏప్రిల్ 18 నుంచి న్యూఢిల్లీ–చెన్నై ఎ. సి. ఎక్స్‌ప్రెస్‌లోను ఒక మూడవ తరగతి ఎయిర్‌కండిషన్డ్ కోచ్‌ను ప్రవేశపెడతారు. వేసవి కాలంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ ఏర్పాటును సెప్టెంబరు 30 వరకు కొనసాగిస్తారు.

ఉక్కు దిగుమతికి నూతన పథకం

పక్షం రోజులలో ప్రకటించనున్నట్టు

వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ లాల్ వెల్లడి

బొంబాయి, ఏప్రిల్ 7— ఇంజనీరింగ్ వస్తువుల తయారీకి అవసరమైన ఉక్కు దిగుమతికి సంబంధించిన కొత్త పథకాన్ని పక్షం రోజులలో ప్రకటించగలరని కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. బి. లాల్ ఉత్పత్తిదారులకు, ఎగుమతిదారులకు హామీ నిచ్చారు.

దీనివల్ల ఒక నిర్ణీతకాలం ఈ వస్తువుల ఎగుమతికి అవకాశం కలుగుతుందని అయన అన్నారు. ఉక్కుశాఖ కార్యదర్శితో సంప్రతించి ఈ పథకానికి తుది రూపమివ్వగలమని అయన చెప్పారు.

అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసిన ఎగుమతుల వ్యూహం గోష్ఠిని అయన ప్రారంభించారు.

జపాన్, పశ్చిమ జర్మనీవంటి కొన్ని దేశాలు కరెన్సీ విలువ హెచ్చింపడంతో ఎగుమతులను హెచ్చించడానికి ఇండియాకి అవకాశం కలుగుతున్నదని అయనఅన్నారు. ఇండియా ఎగుమతుల ఖర్చు తక్కువగా వుంటాయని, అందువల్ల దిగుమతి చేసుకునే దేశాలు మన వైపు మొగ్గడానికి అవకాశాలు వున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకొనాలని అయన సూచించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్

'సమైక్య రాష్ట్రంలోనే ఆర్థిక సమస్యల పరిష్కారం'

ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చల అనంతరం రాష్ట్ర మాజీమంత్రి శ్రీ అంజయ్య పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సమస్యలు పరిష్కరించడం కేవలం సమైక్య రాష్ట్రంలోనే సాధ్యమన్న తమ అభిప్రాయాన్ని మాజీ కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు పునరుద్ఘాటించారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి గాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మ, తదితర నాయకులతో ఢిల్లీలో చర్చలు జరిపి నే డిక్కడికి వచ్చిన అనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు రూపొందించే విషయంలో కేంద్రం పరిశీలన దృక్పథంతోనే వున్నట్టు తాను కేంద్ర నాయకులతో జరిపిన చర్చల అనంతరం భావిస్తున్నానని అన్నారు.

ఇప్పుడు ప్రస్తుతం నాయకత్వం సమస్య కాదని అయిన అన్నారు, కొందరు రాష్ట్ర భవిష్యత్తు వంటి ప్రధాన సమస్యల నుంచి దృష్టిమళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు.

వారు ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నాయకత్వం గురించి పోటీలేదని శ్రీ అంజయ్య అన్నారు.

అందరు సమస్యా పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారన్నారు, ఏ వ్యక్తి అయినా అనుకూలంగా గాని, వ్యతిరేకంగాగాని అభిప్రాయం వ్యక్తంచేస్తే, అందుకు దాని వెనుక గూఢార్థాలను అంటగట్టరాదని. పార్టీ పెంటరీ ప్రజాస్వామ్యంలో మెజారిటీ అభిప్రాయాన్ని లెక్కించాలని శ్రీ అంజయ్య అభిప్రాయపడ్డారు.

ఇప్పుడు కేంద్రం రాష్ట్ర నాయకులకు చర్చల విషయం దొరవ చూపించింది. విర్ణయానికి రావడం వారిని వదలారిని ఆయన అన్నారు.

హైదరాబాద్ జిల్లాలోని హుడాకనగర్‌లో హరిజన హౌసింగ్ కాలనీకి గవర్నర్ సంహాదారు శ్రీ నరేన్ ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

కాళహస్తి గ్రామాలలో నాటుసారా పట్టివేత

ముగ్గురి అరెస్టు

కాళహస్తి, ఏప్రిల్ 6— ఎక్సైజు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టర్లు తాలూకాలోని చుట్టుప్రక్కల గ్రామాలలో దాడిజరిపి నాటుసారా డంటను స్వాధీనం చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. నాగభూషణం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నారాయణరెడ్డి, శ్రీ ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీరాములు అధ్వాలమిట పుత్తూరులో దాడి జరిపి, 20 లీటర్ల నారాయాటను నాశనం చేశారు.

మునసబుకు శిక్ష

కాళహస్తి, ఏప్రిల్ 6— పుత్తూరు తాలూకా ముదియూడు గ్రామ మునసబు శిస్తువసూళ్ళను దుర్వినియోగం చేశారనే మూడు వేరాలకు కాళహస్తి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎ. వెంకటరెడ్డి మొన్న తీర్పు చెప్పారు. ఐ. పి. సి 409 క్రింద ఒక్కొక్క నేరానికి నందరూపాయల జరిమానా విధించారు. మరో ఇరవై మూడు నేరాలను తగు సాక్ష్యాధారాలు లేనందున తీసివేశారు.

సమితి ఆఫీసు మేనేజరుకు వీడ్కోలు

కాళహస్తి, ఏప్రిల్ 6— సత్యవేడు సమితి మేనేజరుగా పనిచేస్తున్న శ్రీ శ్రీనివాసన్నకు ఆదివారం సందర్భంగా, సమితి సిబ్బంది, సమితి స్టాఫ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. పాండ్యా అధ్యక్షతన వీడ్కోలు డ్రాక్ రెవలడ్‌మెంటు అపిసరు శ్రీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొనారు.

శ్రీ వేణుగోపాలరెడ్డికి సమితి శ్రద్ధాంజలి

కాళహస్తి, ఏప్రిల్ 6— చిత్తూరు జిల్లా కాంగ్రెస్ నాయకులు, సత్యవేడు సమితి అధ్యక్షులు శ్రీ ఈశ్వరదాత వేణు గోపాలరెడ్డి అకాలమరణానికి ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. పాండ్యా అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు.

గోదావరిజిల్లాలో డ్రైనేజి పనులకు అయిదుకోట్ల రూపాయలు

గవర్నరుకు ఎం.ఎల్.ఎ. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఈ సీజన్‌లోనే గోదావరి డెల్టాలో డ్రైనేజి పనుల నిమిత్తం అయిదుకోట్ల రూపాయలు తక్షణం మంజూరు చేయాలని ఈనాడు శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు రాష్ట్ర గవర్నరు సంహాదారు శ్రీ వరీన్‌కు సమర్పించిన విజ్ఞప్తిపత్రంలో కోరారు.

డ్రైనేజి పనులను ప్రతి ఏటా అయిదు కోట్లరూపాయల ఖర్చుతో పనికాలు మాపాంచియుంటాయని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది డ్రైనేజి సెస్సుక్రింద ఎనిమిదికోట్లు వసూలు చేశారని ఆయన తెలిపారు. మరి ఆదుకోటు వసూలు చేయడానికి కార్యక్రమం కూడా రూపొందించారన్నారు.

అయితే ఆంధ్రలో ఏర్పడిన అస్థిర పరిస్థితుల దృష్ట్యా వసూళ్ళు జరగలేదని శ్రీ ప్రభాకరరావు చెప్పారు.

డ్రైనేజి పనుల నిమిత్తం గోదావరి తూర్పు, మధ్య డెల్టాలలో పెద్ద విస్తీర్ణం భూములలో రెండవ పంట సాగుకు అనువు తింపలేదని, అందువల్ల ఈ డ్రైనేజి పనులు అమలుజరిపే ప్రత్యేక బాధ్యత ప్రభుత్వానికి వుందని ఆయన అన్నారు.

భారత శాస్త్రజ్ఞులతో రష్యా నిపుణుల చర్చలు

బెంగుళూరు, ఏప్రిల్ 6 — సోవియట్ సైన్స్ అకాడమీ ప్రతినిధిబృందం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్ ధావన్, మరి ఇతర ప్రముఖులతో వెడిక్కడి చర్చలు జరిపింది.

రష్యా ప్రతినిధి వర్గానికి వి.ఎస్. పెట్రోవ్ నాయకత్వం వహించారు.

సోవియట్ రాకెట్ క్యారియర్ సహాయంతో ఇండియా ఉపగ్రహాన్ని ప్రయోగించే సమస్యపై చర్చలు జరిగాయి.

శ్రీ బ్రహ్మానందరెడ్డితో నాల్గవరోజు కూడా పలువురి సంప్రతింపులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు నాల్గవ రోజున కూడా ప్రత్యేక రాష్ట్రవాదులతోను, సమైక్యతా వాదులతోను చర్చలు కొనసాగించారు.

ఈరోజు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నవారిలో ఆంధ్రసేన వ్యవస్థాపక అధ్యక్షుడుగా శ్రీ మాదాల జానకీరామ్ కార్యాలిక అధ్యక్షుడు శ్రీ వాలిన సూర్యాధ్యక్షరావు కూడా వున్నారు.

శ్రీ జానకీరామ్ నిన్ననే హైకోర్టు ఉత్తరువుపై జైలు నుంచి విడుదలైనారు.

రాష్ట్ర విభజన మినహా మరొక పద్ధతి ఏదీ ఆంధ్ర ప్రజలను సంతృప్తి పరచజాలదని స్పష్టంగా పేర్కొంటూ శ్రీ జానకిరాం ఒక మెమొరాండాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్రసేన నాయకులతో సుమారు గంటసేపు చర్చలు జరిపారని తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర పల్లె లాభాలను ఆయన వారికి వివరించారట. ముల్కీ నిబంధనల రద్దుకు తెలంగాణా ప్రజలు సమ్మతించి, మరకలులేని సమగ్ర రాష్ట్రానికి అమోదిస్తే, అందుకు ఆంధ్ర ప్రజలు సమ్మతించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించినట్టు తెలిసింది.

శ్రీ జానకీరామ్ ఒక ప్రకటన చేస్తూ, త్వరలో ఏర్పాటు కానున్న రెండు వార్డులలోపల తమ ఆంధ్రసేన ఇతర సంస్థలు పోటీతోను పరీక్షమయ్యే సమస్య లేదని చెప్పారు.

అయితే, పేర్పాటుకు దోహదపడగల విధానం రూపొందించే ఏ పార్టీతోనైనా సరే ఆంధ్రసేన సహకరించగలదని ఆయన అన్నారు.

విద్యార్థులు, ఎస్.టి.యు.యు; యువజన సంఘాల సభ్యులపై బనాయించిన క్రిమినల్ కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 25 వరకు ఆంధ్రసేన అధ్యక్షుడుగా కొనసాగవలసిందిగా ఆయన శ్రీ ధాన్కర రావును కోరారు.

"ఆంధ్రప్రదేశ్ సమగ్ర ప్రధాని లక్ష్యం"

శ్రీ చొక్కారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఆంధ్రప్రదేశ్ సమగ్రతను కాపాడేందుకు ప్రధాని ఇందిరా గాంధీ చిత్త శుద్ధితో కృషిచేస్తున్నారని మాజీ మంత్రి శ్రీ చొక్కారావు నేడిక్కడ చెప్పారు.

ఏడు రోజులపాటు ఢిల్లీలలోనే వుండి, నేడిక్కడకు తిరిగి చేరుకున్న సందర్భంగా శ్రీ చొక్కారావు పై విషయం తెలిపారు.

అయితే శ్రీమతి గాంధి సమస్య గురించి అరమరికలులేని ధోరణితో వున్నారని, కాంగ్రెస్‌వాదుల చర్య సంపూర్ణ అవగాహన అవసరమని అమె కోరుతున్నారని శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అశ్లీలచిత్రాల ప్రదర్శన

పోలీసులచే ఇరువురు వ్యక్తుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఇక్కడి ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అశ్లీల చిత్రాలను ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణపై నగర పోలీసులు ఇరువురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని విద్యుత్శక్తి బోర్డు పెవిలియన్‌లో ప్రదర్శించిన మూడు అశ్లీల చిత్రాలను వీక్షించడానికి ఒక్కొక్క మనిషికి అయిదురూపాయల చొప్పున వసూలు చేసినట్టు పోలీసులు చెప్పారు.

పెవిలియన్‌లో అశ్లీల చిత్రాలను ప్రదర్శిస్తున్నారన్న సమాచారం అందుకొని పోలీసులు మంగళవారం రాత్రి పెవిలియన్‌పై దాడి చేశారు.

ఎనిమిదిమంది విద్యార్థులతో సహా 20 మంది ప్రేక్షకులు ఆ చిత్రాలను చూస్తూ వుండగా పోలీసులు కనుగొన్నారు. ఎగ్జిబిటర్‌ను, పెవిలియన్ వాచ్‌మన్‌ను అరెస్టు చేసి, ప్రొజెక్టర్‌ను ఫిల్ము స్వాధీనం చేసుకున్నారు.

కన్నడ భాషావేత్త శ్రీ వెంకట్రామయ్య మృతి

బెంగుళూరు, ఏప్రిల్ 7— కన్నడ భాషా పండితుడు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీసభ్యుడు శ్రీ సి. కె. వెంకట్రామయ్య మంగళవారం రాత్రి ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 76 సంవత్సరాలు.

"నేషనల్ ఫ్రంట్" ఏర్పాటు సమస్య

పాత కాంగ్రెస్ మహాసభలో ప్రధాన చర్చనీయాంశం

సమస్యలపై దేశవ్యాప్తంగా సత్యాగ్రహానికి సన్నాహం

గయ, ఏప్రిల్ 6 — దేశం ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలపై సిద్ధాంత విభేదాలు అతీతంగా ప్రతిపక్ష పార్టీలతో "నేషనల్ ఫ్రంట్" ఏర్పాటుచేసే సమస్యను ఇక్కడి జరగనున్న సంస్థా కాంగ్రెస్ సమావేశాలలో ప్రధానంగా చర్చిస్తారు.

నేషనల్ ఫ్రంట్ ఏర్పాటవాలన్న ప్రజల ప్రగాఢవాంఛను పార్టీ నాయకత్వం "గుర్తించింది", అరోపిస్తూ "అభినందిస్తున్నది".

పాలకపక్షం విజయాలకు కారణం ప్రతిపక్షంలో చీలికలేనని పార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు.

"ఫెడరల్ పార్టీ" అలోచన గురించి శ్రీ ఎజాజ్ బట్నాయక్, శ్రీయుతులు, సి. బి. గుప్తా, రామనాథ్, సాదిక్ అలీ, రవీంద్ర వర్మతో చర్చించారు.

తమ వ్యక్తిత్వాన్ని కోల్పోకుండానే, ఎన్నికలలో ఒకే గుర్తుపై పోటీ చేయాలనే శ్రీ ఎజాజ్‌నాయక్ ఫెడరల్ పార్టీ లక్ష్యం. అయితే ఈ అలోచనను ఇంకా తాము అమోదించలేదని పార్టీ ప్రతినిధి అన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం

ఉత్తరప్రదేశ్‌లోను, అవసరమైతే వచ్చే ఏడాది ఒరిస్సాలోను అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయడానికి సంస్థా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మొదటి చర్యను రీడుచున్నది.

ఈ మేరకు మైనారిటీ సమస్యలపై ఒక తీర్మానం, హరిజనులపై జరుగుతున్న అన్యాయాలపై మరొక తీర్మానానికి తుది రూపమిచ్చింది.

వచ్చే అదివారం ఇక్కడ జరుగనున్న పార్టీ ప్లీనరీ సమావేశంలో, తమ పార్టీ ప్రతిపక్షంగా తగిన పాత్రను నిర్వహించడానికి ఎలాగా నిలుమూడవలసి సంభవించవచ్చు.

అయితే సరిగా ఏ రూపంలో ఇంతటి దనే సమస్యపై తుది నిర్ణయం తీసుకోలేదు.

పార్టీ నిర్మాణ వ్యవస్థలో మార్పులు

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవేంద్ర వర్మ పత్రికలవారితో మాట్లాడుతూ, పార్టీ నియమావళిని సూక్ష్మం ద్వారా నిర్మాణ వ్యవస్థలో మార్పు తేవాలన్న సూచన పార్టీ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ చేశారని, దానిని పరిశీలించాలని తెలియజేశారు.

దేశంలోని ఆర్థిక సంక్షోభం, రాజకీయ పరిస్థితులపై రేపు సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెడతారు.

ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శ

హరిజనులు, ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందుకు ఇక్కడి సమావేశమైన సంస్థా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్రంగా విమర్శించింది.

ఆదివారం ఇక్కడి జరుగనున్న ప్లీనరీ సమావేశంలో ప్రవేశపెట్టే తీర్మానాలు తుదిరూపమిచ్చే నిమిత్తం మూడు గంటలసేపు ఇక్కడి పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిపింది.

సమాజంలోని అంతిమ వర్గాలపై చూపుతున్న వాంఛిక, ఆర్థిక వివక్షను తొలగించడం ఎజెండాలో తక్షణ వ్యాప్తంగా సత్యాగ్రహాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

రాష్ట్రాలలో హరిజనులకు, ఆదివాసులకు గల హక్కులు అనుభవించలేకపోటన్నారని సమావేశం పేర్కొన్నది.

సిక్కింలో ప్రజా ప్రభుత్వం

(1వ పేజీ తరువాయి)

కోరారు. నిన్న సాయంత్రం అరుగంటలపాటు సైన్యం సంహారాల ప్రాంతానికి వెళ్ళింది.

సిక్కిం రక్షణ దళాలను తొలగించి వారి స్థానంలో భారత సైన్యం చేరగానే వలంటీర్లు యాత్ర పరిపాలనలని సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

దర్బార్ అధికారులకు, నాయకులకు మధ్య చర్చలు విఫలం కావడంతో ఈ యాత్ర తలపెట్టారు.

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్, రాజకీయ అధికారి శ్రీ కె.ఎస్. బాజ్‌పాయ్ రాజధాని వెళ్ళి శాంతి భద్రతల నిర్వహణ బాధ్యతను భారత సైన్యానికి అప్పగించారని చెప్పారు. సిక్కిం దళాల ఉపసంహరించుకున్నాయి.

సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులు కోరారూ వెళ్ళి, శాంతియుతంగా వుండాలని, భారత్ సైన్యంలో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత దేశం తోడ్పాటు చేయగలదని చెప్తూ నాయకులు ప్రసంగించినపుడు ప్రదర్శకులు హర్షధ్వానాలు చేశారు.

విరాయిదులైన ప్రజలకు, నాయుదులైన గూండాలకు మధ్య అక్కడక్కడ సంఘర్షణలు జరిగినట్టు వార్తలు అందినవి. స్వల్పంగా కాల్పులు జరిగినట్టు కూడా తెలుస్తున్నది.

మగ్గురు ప్రదర్శకులను గాయపరిచి సిక్కిం యువరాజును న్యాయస్థానంలో హాజరుపరచాలని ప్రదర్శకులు కోరారు.

కోపోద్రిక్తులైన ప్రదర్శకులు భారీగు స్టేషన్లను ఆక్రమించుకుంటున్నారని. ప్రభుత్వం కార్యాలయాలను తగులబెడుతున్నారని తెలుస్తున్నది.

లోకసభలో వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా సీనియర్ కాంగ్రెసు సభ్యులు శ్రీ టి. వర్దా అజాద్‌ను అదుపులో వుంచడానికి స్పీకర్ శ్రీ ఢిల్లాన్ ప్రయత్నించగా వారిరువురి మధ్య నేడు లోకసభలో అగ్రహ పరిణామాలతో కూడిన వాగ్యుద్ధం జరిగింది.

తనను అదుపులో వుంచడానికి స్పీకర్ ప్రయత్నించడంతో శ్రీ అజాద్‌కు ఉడుకు ఎక్కువైంది. తాను అభిప్రాయాలు స్పష్టంగా వ్యక్తం చేయనీయకుండా స్పీకర్ ఎప్పుడూ అజంకపడ్డారనేవుంటారిపరాదా అరోపించారు.

కటుతప్పి ప్రవర్తించవలదని స్పీకర్ అయనను అదేశించగా "నన్ను బడిపిల్లాడిగా చూడకండి" అని శ్రీ అజాద్ అన్నారు.

కోసీనది ప్రధాన కాలువ ఏ సమయంలోనైనా నాశనంకాగల అవకాశాలు కలవని దీపార్ ఇరిగేషన్ మంత్రిచేసిన ప్రకటనపై శ్రీ అజాద్ ప్రశ్నచేస్తూ వుండగా స్పీకర్ బెల్ మోగించారు. శ్రీ అజాద్‌కు కోపం వచ్చింది. తాను మాట్లాడుతున్నపుడల్లా స్పీకర్ బెల్ మ్రోగిస్తున్నారని విరసన చెప్పారు.

తెలంగాణా ప్రాంతం మత్స్య కారులకు సత్వర సహాయం

గంగపుత్ర సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 7— ఆంధ్ర ప్రాంతంలోని మత్స్య పారిశ్రామికులకు చేస్తున్న సహాయం, తెలంగాణా మత్స్య పారిశ్రామికులకు కూడా కల్పించాలని ప్రదేశ్ గంగపుత్ర సంఘం ఇటీవల గవర్నర్ సంహాదారుడు శ్రీ వి. కె. రావు, తదితర అధికారులకు ఒక విజ్ఞాపన పత్రం అందజేసింది.

తెలంగాణాలోని 300 ప్రాథమిక మత్స్య సహకార సంఘాలకు ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని ఆ పత్రంలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని మత్స్య కారులకు డీజల్ కాలిక ఋణాలు మీద లక్షలు విడువచేసే బోట్లు, తుపాను వచ్చినప్పుడు 50 లక్షల రూపాయలు సహాయం అందచేసిన విషయాన్ని ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం వర్షాలు లేక చెరువులు, కుంటలు ఎండిపోయి మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నందువల్ల ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని కోరారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. మల్లయ్య నాయకత్వంలో నగర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ పి. బాలయ్య ప్రభృతులు ఇటీవల గవర్నర్ సంహాదారు శ్రీ వి. కె. రావును తదితర అధికారులను కలుసుకొని ఈ విజ్ఞాపన పత్రాలు అందజేశారు.

పాకిస్తాన్ రాజ్యాంగం సమస్య

భుట్టో ప్రతిపాదనలకు ప్రతిపక్షాల తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— పాకిస్తాన్ రాజ్యాంగం విషయంలో ప్రెసిడెంట్ భుట్టో ప్రతిపాదించిన రకరకాల సూచనలను ప్రతిపక్ష నాయకులు తిరస్కరించివున్నారు. నేషనల్ అసెంబ్లీ బహిష్కరణను కొనసాగించడం లేదనికూడా వారు తన్నర్థాత్రి ప్రకటించారు.

ప్రతిపక్షాలు అడిగిన దానికంటే ఎక్కువగా అర్థి పేటెడ్ ఇచ్చారు.

తాను కొన్ని రాజీ సూచనలు చేసినానని, వాటిని పాకిస్తానీ పీపుల్స్ పార్టీ లోని సభ్యులు ఇంకా తనను సమర్థించే 95 మంది నేషనల్ అసెంబ్లీ సభ్యులు ఆమోదించినారని ప్రెసిడెంట్ భుట్టో ప్రతిపాదించినప్పటికీ, రాజ్యాంగాన్ని పున్నట్టు పెడితేనే ఆమోదించగలరని కూడా హెచ్చరించారు.

రాజ్యాంగాన్ని జాతీయ శాసనసభ ఆమోదించడానికి ఏప్రిల్ 21వ తేదీని ఆయన గడువుగా నిర్ణయించారు.

ఆ విషయమై రేడియో పాకిస్తాన్ రోజంతా మౌనం వహించింది. అయితే ఎక్కడికంకు జమాయత్-ఇ-ఇస్లామీ పార్టీకి చెందిన ప్రొఫెసర్ గఫూర్ అహమ్మద్ ఆహ్వానంపై బాలవివాహాధ్యాయం పట్టి వివరించింది.

తమ ప్రశ్నలకు ప్రెసిడెంట్ భుట్టో ఇచ్చిన సమాధానాన్ని అసత్యాల పుట్టలని ప్రతిపక్ష పార్టీల యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ ఆరోపించింది. నేషనల్ అసెంబ్లీని రెండువారాలపాటు బహిష్కరణ కొనసాగించాలని నిర్ణయించింది.

144 మంది సభ్యులుగల నేషనల్ అసెంబ్లీలో పీపుల్స్‌పార్టీ, మిత్ర పార్టీలకు కలసి మొత్తం 110 మంది సభ్యులతో మెజారిటీ కలదని పీపుల్స్‌పార్టీ చెప్పుకొంటున్నది.

రాజ్యాంగానికి ఆమోదం లభించడానికి కనీసం 75 ఓట్లు అవసరం. ఆగస్టు 14వ తేదీలోగా రాజ్యాంగం అమలులోకి రాకపోయిన రూపు ఆమోదం ఏప్రిల్ 21వ తేదీలోగా లభించాలని భుట్టో పట్టబడుతున్నారు.

న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య

న్యూయార్క్, ఏప్రిల్ 7— తనపట్టున్న మెజారిటీతో రాజ్యాంగానికి నేషనల్ అసెంబ్లీలో ఆమోదింపజేసినట్లయితే ప్రెసిడెంట్ భుట్టో బలూచిస్తాన్, వాయవ్య రాష్ట్రాలలో తీవ్ర ధోరణితో ప్రతిపక్షతను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుందని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

ఈ ధోరణి బంగ్లాదేశ్ అవతరణకుదారితీసే సంఘటనలుగా పరిణమించవచ్చునని, తరువాత పాకిస్తాన్ ఛిద్రమైపోగలదని కూడా వ్రాసింది.

ప్రెసిడెంట్ భుట్టోను భారత బంగ్లాదేశ్ ప్రభుత్వాలు పరిష్కరించక పోవడానికి హేతువువున్న పాకిస్తాన్‌లో ప్రస్తుతంఏర్పడివున్న అసంతృప్తికర పరిస్థితి రెండు దేశాలకుపనికి సుఖంగా లేదని కూడా ఆ పత్రిక పేర్కొన్నది.

న్యూయార్క్ టైమ్స్ "పాకిస్తాన్‌పట్ల సుస్థిరమైన ప్రమాదం" అన్న శీర్షికతో సుదీర్ఘమైన సంపాదకీయం వ్యాఖ్యానించింది.

"రాజకీయ నృత్యకళ లాంటిది" అని "నృత్యంలో నాజూకైన మలుపులకు అవసరం" అని ప్రెసిడెంట్ భుట్టో ఇటీవల పాకిస్తాన్ సందర్శించిన ఒక ప్రముఖునితో అనినట్టు ఆ పత్రిక వ్రాసింది.

భుట్టోతో చర్చలకు ప్రతిపక్షాల సంసిద్ధత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7— రాజ్యాంగం విషయమై ప్రస్తుతం ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికిగాను ప్రెసిడెంట్ భుట్టోతో చర్చలు జరపాలని అలోచిస్తున్నట్టు ప్రతిపక్ష నాయకులు ప్రకటించారు.

చెన్నారెడ్డి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

[illegible] తెలంగాణా యువకులలో [illegible] కొరకుపోవడానికి [illegible]

తెలంగాణాను ఏర్పరచాలని చేయడానికి ఆంధ్ర ప్రజలు సమర్థిస్తే ఆంధ్రప్రదేశ్‌ను కొనసాగించేవి, వారు పరిణామాలు కొనుక్కున్నారని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రులను ఆయన కొనియాడారు. "వారు నిజాయితీ గలవారు, వారి ఉద్యమం కేవలం రాష్ట్ర విభజనకు ఉద్దేశించినదే" అని ఆయన అన్నారు.

సమైక్యదువాదులు మధ్య విభేదాలు కలవని ఆయన అన్నారు. అందువల్ల వారు ముందు అంతరికి అమోదయోగ్యమైన పథకంతో ముందుకు రావాలని, ఆ తర్వాత దాన్ని పరిశీలించవచ్చునని డాక్టర్ రెడ్డి చెప్పారు.

శ్రీ రాజమల్లు సూచనను వ్యతిరేకిస్తూ కొంతమంది తెలంగాణా సమైక్యతావాదులు చేసిన ప్రకటనలను గురించి ఆయన ప్రస్తావించారు. శ్రీ రాజమల్లు సూచించిన రాయితీలకు తెలంగాణాలో సుముఖత లేదని డాక్టర్ రెడ్డి చెప్పారు.

తెలంగాణా కాంగ్రెసు [illegible] భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి ప్రస్తావించగా, కార్యవర్గం 11వ తేదీన ఇక్కడ సమావేశమై పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించవలసిందని డాక్టర్ చెన్నారెడ్డి బదులుచెప్పారు.

శ్రీ రాజమల్లు సూచన

ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు చేసిన సూచన గురించి ప్రస్తావించవలసిందిగా కోరగా, డాక్టర్ చెన్నారెడ్డి దీనిని ఇలా అన్నారు:

"పరతులులేని సమైక్య రాష్ట్రం అంటే ఏమిటి? అని రాజమల్లు నుంచి రాబోయేకు ఇంద్రధనుస్సు."

సమైక్యదువాదుల మధ్య విభేదాలు కలవని ఆయన అన్నారు. అందువల్ల వారు ముందు అంతరికి అమోదయోగ్యమైన పథకంతో ముందుకు రావాలని, ఆ తర్వాత దాన్ని పరిశీలించవచ్చునని డాక్టర్ రెడ్డి చెప్పారు.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది

కనుకనే మామూలు బిళ్ళల కన్నా

రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.



మామూలు బిళ్ళల పలెగార, ఆస్ప్రో అతి సూక్ష్మమైన అణువులు త్వరగా ఇముడుతాయి. నొప్పిని కలిగించే చోటును శీఘ్రగతిని చేరి సత్వర నివారణ కలిగిస్తాయి.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను: తలనొప్పి • బిళ్ళ నొప్పి జలుబు • ఫ్లూ • కీళ్ళ నొప్పులు • గొంతు నొప్పి • పంటి నొప్పులకు వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

నిర్లోస్ (N) తయారు

(A.G.57 TL)

'ప్యాడక్ నిర్బంధాల నుంచి సిక్కింను విముక్తి చేయండి'

జోక్యం కల్పించుకోవలసిందిగా ప్రధాని ఇందిరకు సిక్కిం సంయుక్త కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

గాంగ్‌టక్, ఏప్రిల్ 6—ప్రజాస్వామిక హక్కులు కావాలంటున్న ప్రజల కోరికలను అణచివేసి, తన హ్యూమన్ హక్కుల పరిరక్షణ కోసం సిక్కిం దర్బార్ ప్రారంభించిన దాడుల దమన కాండనుంచి అమాయకులైన సిక్కిం ప్రజలను రక్షించేందుకు ఇండియా జోక్యం చేసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి సిక్కింలోని సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ దోర్జీ నేడు విజ్ఞప్తిచేశారు.

మత కలోలం రెచ్చగొట్టేందుకు, ప్రజలను విసుకి లేకుండా బాధించేందుకు గూండాలకు సిక్కిం రాజకీయ ప్రభుత్వం అయుధాలు కూడా ఇస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

తాను, తన సహచరులు తమ ప్రజల ఇబ్బందులను తెలుసుకోవేందుకు ఇండియా హౌస్‌కు ప్రతినిధివర్గంగా వెళ్ళినప్పుడు తమకు రక్షణ లేకుండాపోయినదని, ఫలితంగా తాము ఇండియా హౌస్‌లోనే ఆశ్రయం కోరవలసి వచ్చినదని శ్రీ దోర్జీ చెప్పారు.

అసమీతివరులైన దర్బార్ అధికారులకు అగౌరవప్రదమైన ప్రవర్తన కొందరు మంది పౌరులక వర్గం కుటుంబ సభ్యులకోసం ప్రజలను దోపిడీచేయడాన్ని ప్రోత్సహిస్తున్నదని శ్రీ దోర్జీ అన్నారు.

ప్రభుత్వం ఆశ్రిత పక్షపాతానికి వేదుమోసినదని. సిక్కింలో సంస్కరణ కోసం, అభివృద్ధికోసం ఇండియా అందించిన ఉదారమైన నిధులను దుర్వినియోగ పరిచినట్టు శ్రీ దోర్జీ ఆరోపించారు.

రాజధాని గ్యాంగ్‌టక్ భారతసేనల స్వాధీనం

ఇండియాకు చోగ్యాల్ విజ్ఞప్తి

గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 6—సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌ను స్వాధీనపరచుకోవలసిందిగా చోగ్యాల్ భారతప్రభుత్వాన్ని కోరారు.

భారత వైమానిక నేటి రాత్రి రెండు మార్గాలద్వారా రాజధానిలో ప్రవేశించాయి. పట్టణాన్ని స్వాధీనంలో ఉంచుకున్న సిక్కిం గార్డు రాజప్రసాదం ప్రాంతంలోకి ఉపసంహరించుకున్నాయి.

పశ్చిమబెంగాల్ అప్రమత్తత

కలకత్తా, ఏప్రిల్ 6— సిక్కింలో పరిణామాల దృష్ట్యా ఎట్టి అల్లర్లు చెలరేగకుండా అప్రమత్తతతో వుండాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్రప్రభుత్వం నేడు డార్జిలింగ్ జిల్లా అధికారులను హెచ్చరించింది.

"సోషలిస్టు ఫోరం రద్దుకాదు"

చైర్మన్ శ్రీ అర్జున్ అరోరా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—కొందరు సూచించినట్లుగా సోషలిస్టు ఫోరం రద్దుచేయడం జరగదని చైర్మన్ శ్రీ అర్జున్ అరోరా నేడు చెప్పారు.

ఫోరం తరపున ఇట్టి అభిప్రాయాన్ని వ్యక్తం చేసినవారికి అలా చెప్పే అధికారం లేదని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి వార్తలను ఎవరో కొందరు సభ్యులు పెల్లడించారని విమర్శిస్తూ, ఎవరో కొందరు పార్టీ తరపున నిర్ణయాలు చేయడానికి వీలులేదని ఆయన అన్నారు.

సిండికేట్ నుంచి కాంగ్రెస్‌లో ప్రవేశించిన వారు కొందరు వున్నారని, వారి నిజస్వరూపాలను బయటపెట్టే కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వివరించారు.

నెహ్రూ ఫోరంలోని కమ్యూనిస్టు వ్యతిరేక వర్గాలవారిని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టు మద్దతుతోనే శ్రీమతి గాంధీ ప్రధానమంత్రి ప్రభుత్వం 15 నెలలపాటు కొనసాగిందని ఆయన అన్నారు.

ఎంత గొప్పవాడైనప్పటికీ ఒక వ్యక్తికి ఫోరం రద్దు గురించి ప్రకటన చేసే అధికారం వుండబోదని ఆయన అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ చొక్కారావు హైద్రాబాద్ తిరిగిరాక

శ్రీ దీక్షిత్, తదితర నాయకులతో చర్చలఅనంతరం

హైదరాబాద్, ఏప్రిల్ 6— ప్రత్యేకవాద తెలంగాణా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ జె. చొక్కారావు నేటి రాత్రి ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు.

డాక్టర్ చెన్నారెడ్డి విన్న ప్రధానితో చర్చలు జరిపిన విమ్మట నేటి సాయంత్రం హైదరాబాద్ బయలుదేరే ముందు హోమ్ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో కూడా చర్చలు జరిపారు. శ్రీ కె. సి. పంత్‌తో కూడా ఆయన మాట్లాడారు.

శ్రీ చొక్కారావు నేడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తోను, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మ, కార్యదర్శి శ్రీ యాదవ్‌తోను చర్చలు జరిపారు.

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్తప్రయోగం. అవయపం చిన్నదగుట. అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టం, నపుంసకత్వం. ఉబ్బసం కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపు నొప్పి, చెవుడుకు పోస్టు ద్వారా చికిత్స చేయబడును.

డా॥ పి. కుమారస్వామిదేవర, టి. బి. రోడ్, తెనాలి, ఫోను: 551. బ్రాంచి: 9D కిపాడిస్ట్రీట్, మద్రాసు-17.

SUVARNA

గుంటూరులో సెంట్రల్ కేఫ్‌కు (ఎయిర్ కండిషన్డ్) ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీ చేబ్రోలు హనుమయ్య

హోటల్ పరిశ్రమ అభివృద్ధి అవశ్యకత

గుంటూరు సెంట్రల్ కేఫ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ హనుమయ్య అభిభాషణ

గుంటూరు, ఏప్రిల్ 7— రాష్ట్రంలో హోటల్ పరిశ్రమను ఇంకా అభివృద్ధి చేయవలసిన అవశ్యకత ఎంతేని కలదని, ఈ రంగంలో శ్రీ గురిజాల సోదరులు తెనాలి, గుంటూరులో గణనీయమైన కృషి సల్పుతున్నారని మొన్న ఇక్కడి లంకెరోడ్డులో సెంట్రల్ కేఫ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య అభిభాషించారు.

అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం ప్రజానీకం అభిరుచులకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో ఎయిర్ కండిషన్డ్ బోర్డింగ్, లాడ్జింగ్ రెస్టారెంటును సర్వాంగ సుందరంగా రూపకల్పన చేశారని మేనేజింగ్ పార్టనర్ శ్రీ గురిజాల సాంబశివరావును శ్రీ హనుమయ్య ప్రశంసించారు.

నాలుగు అంతస్తులలో 21 ప్రత్యేక గదులతో వివిధ ఆకర్షణలతో దీనిని నిర్మించిన శ్రీ గురిజాల సాంబశివరావు తొలుత అహూతులకు స్వాగతం పలికారు.

తెనాలి, విజయవాడ, గుంటూరుకు చెందిన పలువురు హోటల్ యజమానులు, ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని శ్రీ గురిజాల సోదరుల కృషిని అభినందించారు.

తెనాలి హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ గురిజాల సీతారామయ్య, శ్రీ పరుచూరి అచ్యుతరామ్ ప్రభృతులు తమ శుభాకాంక్షలను తెలియచేశారు.

సెంట్రల్ కేఫ్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ గురిజాల వెంకటేశ్వరరావు కృతజ్ఞతాభివందనలతో ప్రారంభోత్సవం కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

నిరసన దీక్షకు ఆర్. టి. సి. కార్మిక నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 6— అనవసరపు భత్యం కావాలన్న తమ కోర్కెను ప్రభుత్వం, మేనేజిమెంటు గుర్తించడానికి గాను. అంగీకరించిన కోర్కెలను తక్షణమే అమలుపర్చాలని కోరుతూ జంటనగరాలలోని ఆర్. టి. సి. కార్మికులు 24 గంటల పాటు విరాహార దీక్ష జరపాలని ఆర్. టి. సి. కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామమోహనరావు నిడదవోలు డిపోలో మొన్న జరిగిన సమావేశంలో సూచించారు.

ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో ప్రభుత్వం, మేనేజిమెంటు విఫలమయితే తీవ్రవర్యలను కార్మికులను రెచ్చగొట్టదమే కాగలదని అన్నారు.

బస్సు ప్రమాదంలో హెడ్ కానిస్టేబిల్ మృతి

విజయవాడ మాచవరంలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 6-నేడు మాచవరం దొన్‌లో జరిగిన నీటి బస్సు ప్రమాదంలో తాలూకా పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబిల్ మరణించాడు.

తాలూకా పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబిల్ శ్రీ ఎస్. జాకోబ్ విజయవాడ పబ్లిక్ లైబ్రరీ గార్డుగా మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనిచేసి భోజనానికై సైకిల్‌పై వెడుతుండగా మాచవరం అంజనేయస్వామి దేవాలయం వద్దనున్న 19 వ నంబరు బస్సు గ్రుద్దుకొంది.

హెడ్ కానిస్టేబిల్‌కు తలపై బలమైన గాయం తగిలింది. రెండు చేతులు విరిగిపోయినట్టు తెలిసింది.

ప్రమాదం జరిగిన అనంతరం హెడ్ కానిస్టేబిల్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా పాయింట్రం సుమారు నాలుగు గంటలకు అతడు చనిపోయాడు.

ఈ హెడ్ కానిస్టేబిల్ నెలాఖరు లోపుగా రిటైర్ కానున్నట్టు తెలుస్తున్నది.

అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర హైకోర్టుచే రెండు జి.ఓ.ల కొట్టివేత

మంత్రి హోదాలో శ్రీ హయగ్రీవాచారి పక్షపాత దృష్టితో వ్యవహరించారని తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 6— కడచిన మే నెలలో హైదరాబాద్ జిల్లా పరిధికు చెందిన ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సస్పెండ్ చేసిన పంచాయతీరాజ్ శాఖకు చెందిన పరోక్ష అధికారిని హోదా తగ్గిస్తూ జారీ చేసిన రెండు ప్రభుత్వ ఉత్తరువులు అప్పటి పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి పక్షపాతంవల్ల, దురుద్దేశంవల్ల జారీ అయినవేనని విమర్శిస్తూ, రెండు ఉత్తరువులను నేడు హైకోర్టు కొట్టివేసింది.

మొదటి ఉత్తరువులు అప్పటి హైదరాబాద్ కలెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి దురుద్దేశంవల్ల, పక్షపాతం వల్ల జారీ అయినట్టిదని న్యాయమూర్తి కె. రామచంద్రరావు తీర్పు చెప్పారు.

పై రెండు ఉత్తరువులవల్ల నష్టపోయిన అధికారులు శ్రీయుతులు ఎన్. సాంబశివరాజు, ఎన్. సత్యానందం పెట్టుకున్న రెండు పిటిషన్లను న్యాయమూర్తి అనుమతించారు.

తన పట్ల కలెక్టరు, పంచాయతీరాజ్ మంత్రి కక్ష సాధింపు పై జరిగి వున్నారని శ్రీ రాజు ఆరోపించారు. తాను అసిస్టెంట్ ఇంజినీరుగా వున్నప్పుడు, శ్రీ హయగ్రీవాచారి బంధువుపై చర్య తీసుకొన్నానని, అందుచే శ్రీ హయగ్రీవాచారి అట్టి చర్య తీసుకోకుండా వుండేందుకు అపకీర్తి కృషి చేశారని శ్రీ రాజు పేర్కొన్నారు.

శ్రీ రాజు పనిని దుర్వినియోగం చేశారన్న ఆరోపణ గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం న్యాయవాది ఈ ఆరోపణ అసంబద్ధమైనదేనని ఒప్పుకున్నారు.

శ్రీ హయగ్రీవాచారి శ్రీ రాజుపై ద్వేషం పెంచుకున్నారని కేసును సమర్థించిన వారు సవాలుదారుడు చేశారని న్యాయమూర్తి అన్నారు.

తాను శ్రీ రాజుకు ఎంతో కొంత సహాయం చేద్దామనుకున్నానని హయగ్రీవాచారి ఆరోపించారని, శ్రీ సత్యానందం ఆరోపించడం జరిగింది. అలాగే తెలంగాణా ప్రాంతీయ సంఘం చైర్మన్‌గా వున్నప్పుడు తాను ప్రాపన కొన్ని లెటరును ఒక ఫైల్ నుంచి తొలగించవలసిందిగా శ్రీ హయగ్రీవాచారి తనను కోరారని, కాని తాను అందుకు అశక్తతను వెల్లడించానని శ్రీ సత్యానందం ఆరోపించారు.

తొమ్మిదినుంచి తరగతులకు ఐ.టి.ఐ. విద్యార్థుల హాజరు

ఆంధ్ర ప్రాంతం సంఘం నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 6— గుంటూరులో ఆంధ్ర ఐ. టి. ఐ. విద్యార్థి ప్రతినిధుల సమావేశం కె. దుర్గారావు అధ్యక్షతన మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళాలో జరిగింది.

తొమ్మిదవ తేదీనుంచి విద్యార్థులు తరగతులకు హాజరుకావలసినదిగా ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సదస్సులో ముఖ్యంగా ఈ క్రింది వివరాలపై ప్రభుత్వంవారికి విజ్ఞప్తిచేశారు.

1. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ను, సెయింటెండ్ సెస్ట్రియిక్ రోజులలో కూడా ఇవ్వాలి.

2. ఐ. టి. ఐ. విద్యార్థులకు జూలైలో జరిగే ఆల్ ఇండియా ట్రేడ్ టెస్టులో ఆంధ్ర ఐ. టి. ఐ విద్యార్థులను కూడా పరీక్షలకు హాజరుకానివ్వాలి.

3. విద్యార్థులపై క్రిమినల్ కేసులను కొట్టివేయాలి.

ఈ విషయాలలో ప్రభుత్వం వారు తమతో సహకరించవలసిందిగా ఈ సభ విజ్ఞప్తి చేసింది.

యూనివర్శిటీ కాంపస్ విద్యార్థుల సమావేశం

విశాఖలో ఈ నెల 9 న

విజయవాడ, ఏప్రిల్ 6— ఈ నెల తొమ్మిదవ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు టి. ఎల్. ఎన్. సభలో ఆంధ్ర సెన్సు టెక్నాలజీ కాలేజి ఆంధ్ర యూనివర్శిటీ అల్స్. లా కాలేజి, ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థుల జనరల్‌బాడీ సమావేశం జరుగుతుంది. ఆంధ్ర యూనివర్శిటీ కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ వెంకయ్యనాయుడు, సైన్స్ టెక్నాలజీ కాలేజి అధ్యక్షుడు శ్రీ కె. విశ్వేశ్వరరావు ఇంజనీరింగ్ కాలేజి కార్యదర్శి శ్రీ హరిబాబు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం విజ్ఞప్తి ప్రకారం విశాఖపట్టణంలో జరిగే ఈ సమావేశానికి హాజరుకావలసిందిగా విద్యార్థులకు వారు విజ్ఞప్తిచేశారు.

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టు దాడులు

వంద మంది మృతి

సైగాన్, ఏప్రిల్ 6 — దక్షిణ వియత్నాంలో కడచిన రెండు రోజులుగా కమ్యూనిస్టు దళాలు జరిపిన దాడులలో వందమంది దక్షిణ వియత్నామీయులు చనిపోయారు. 534 మందికి గాయాలు తగిలాయి.

అయితే, కమ్యూనిస్టులకు జరిగిన నష్టాలు తెలియలేదు.

ఇది ఇలా వుండగా, జనవరి 27 న పారిస్ ఒప్పందం జరిగినప్పటినుంచి కమ్యూనిస్టు దళాలు 9,927 సార్లు యుద్ధ విరమణ ఉల్లంఘించాయని సైగాన్ సైనిక అధికారులు పేర్కొన్నారు.

చౌక డిపోల ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరా

ప్రభుత్వానికి కాంగ్రెస్ ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— కాయధాన్యాల పంపిణీతోపాటు అన్ని నిత్యావసర వస్తువులను చౌక డిపోల ద్వారా సరఫరాచేయాలని ప్రభుత్వాన్ని నేడు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు కోరారు.

గోధుమ లోకు వ్యాపారం జాతీయం సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో జరిగిన చర్చలలో పాల్గొంటూ, ప్రభుత్వం ధైర్యంగా సర్వ తీసుకున్నందుకు వారు అభినందించారు.

తూర్పు 19 న కడపలో కాల్పుల సంఘటనపై విలేకరుల దర్యాప్తు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఏప్రిల్ 6— మార్చి 19 వ తేదీన ఎన్. జి. ఓ. ల భవనం వద్ద పి. ఆర్. వి. లాఠీఛార్జి చేసి, కాల్పులు జరిపినపుడు 25 మంది గాయపడ్డారు అయినట్టు జిల్లా ఎన్ జి. ఓ.ల సంఘం ఫిర్యాదు చేయగా, వారిలో 23 మంది సురక్షితంగా వున్నట్టు తెలిసింది.

అయితే, సరైన అడ్రసులు తెలియకపోవడంవల్ల ఇద్దరి జాడకూడా తెలియలేదు.

విలేకరులు 25 మంది ఇళ్ళకు వెళ్ళి స్వయంగా దర్యాప్తు జరిపారు. 23 మంది సురక్షితంగా వున్నట్టు తెలిసినందువల్ల ఇక ఏ మాత్రం దర్యాప్తు అవసరం లేదని విలేకరులు భావిస్తున్నారు.

విలేకరులు తమ నివేదికను జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్, ఎన్. జి. ఓ.ల నాయకులకు సమర్పిస్తున్నారు.

ఒకే రోజున ఇండియా, ఇరాక్‌ల మధ్య అయిదు ఒప్పందాలు:

క్రూడ్ ఆయిల్ సప్లయికి సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— మధురవద్ద పెట్రోల్ శుద్ధి కర్మాగారానికి అవసరమైన క్రూడ్ ఆయిల్‌సప్లయిని రూపంలో ఇండియాకు ఇరాక్ రు. 37.5 కోట్లు ఋణం యివ్వనున్నది.

ఉభయదేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక, వాణిజ్యం సంబంధాలను ఏర్పరచేందుకు కొంటూ ఇండియా, ఇరాక్‌లు నేడు అయిదు ఒప్పందాలు కుదుర్చుకున్నవి.

వాటిలో ఒకదాని ప్రకారం—పదేండ్ల కాలంలో ఇండియాకు ఇరాక్ మూడు కోట్ల టన్నుల క్రూడ్‌ఆయిల్ సప్లయి అవుతుంటుంది.

ఉభయ దేశాల మధ్య అన్ని రంగాలలో సహకారానికి జాయింట్ కమిషన్‌ను ఏర్పాటుచేసుకుంటూ ఉభయ దేశాలు పత్రాలు యిచ్చిపుచ్చుకున్నాయి.

ఈ ఒప్పందాలపై ఇరాక్ మంత్రి డాక్టర్ హమాది, భారత మంత్రులు శ్రీ దార్. జి. కె. దాదుచా, ఆర్. డి. పి. భట్టోపాధ్యాయ సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాల ప్రకారం ఇండియా, రైల్వే లైన్లు స్టీల్‌రోలింగ్ మిల్లు, జాతీ, పంచదార పరిశ్రమలు, ఎరువుల మిల్లు మొదలైనవి నిర్మాణ పథకాలను అమలుజరపడంలో ఇరాక్‌కు సహాయపడుతుంది.

కేరళ దుర్ఘటనలో మృతుల సంఖ్య 35 కు పెరుగుదల

కోజికోడ్, ఏప్రిల్ 6 — క్రిందటి మంగళవారంరాత్రి పాల్ఘాట్ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలోవున్న మంగళం ఆనకట్ట సమీపాన ఆటవీప్రాంతంలోగల ఒక వ్యవసాయ కూలీల కాలనీమీద విరుగుపడిన దుర్ఘటనలో మృతుల సంఖ్య 35 వరకు పెరిగినట్టు విన్న ఇక్కడ అధికారవర్గాలు తెలియజేశాయి.

వీరిలో ఒక్కరు మినహాగా తక్కిన వారందరు స్త్రీలేనని కూడా వారు చెప్పారు.

ఈ దుర్ఘటనలో ఎంతమంది చనిపోయి వుంటారో తాము ఇప్పుడే చెప్పజాలమని, ఇట్టి విపత్తు ఇటీవలికాలంలో ఎన్నడూ జరగలేదని పాల్ఘాట్ కలెక్టర్ తెలియజేశారు. తీవ్రమైన గాయాలతో అనుమతితో చేర్చిన అయిదుగురు క్రమంగా కోలుకుంటున్నారని ఆయన తెలిపారు.

కేరళ విద్యుత్ బోర్డు ఉద్యోగుల సమ్మె

కేరళ విద్యుత్ బోర్డు ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు సమ్మెకు దిగారు. ఈ సమ్మెవల్ల రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ సమ్మెలో 12 వేల మంది పాల్గొంటారని అంచనా.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రిక్రూట్‌మెంట్

టెక్నికల్/నాన్ టెక్నికల్ ఎయిర్‌మన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్‌మెంటు ప్రోగ్రాం దిగువ పేర్కొనబడ్డ ప్రకారము జరుగును.

తేదీ	కాలము	పెట్టు మరియు ఇంటర్వ్యూ జరుగుచోటు
16-4-73 (సోమవారం)	08.00గం.	ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు, ఎయిర్‌ఫోర్సు స్టేషన్, బేగంపేట. (బోనేపల్లి వద్ద), హైదరాబాద్-500010.

అర్హతలు: (ఎ) ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందివుండాలి.

(బి) 1-10-53 తేదీకి ముందుగాను మరియు 16-4-57 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు. (సి) విద్యార్హతలు: (i) ఎలక్ట్రీషియన్ 1: కేంద్ర ప్రభుత్వము క్రింద సర్టిఫికేట్ సర్వీసునకు రిక్రూట్‌మెంటు కొరకు భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన స్టేట్ పాలిటెక్నిక్ నుండి కనీసం సెకండుక్లాసు డిప్లొమా లేక ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ నుండి (ఐ. టి. ఐ. లో రెండు సంవత్సరముల కోర్సు పూర్తి అయిన తర్వాత) సెకండ్ క్లాస్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ కోర్సు సర్టిఫికెటు (డిప్లొమా / సర్టిఫికెట్ – ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ అయివుండాలి ఎల్. ఇ. ఇ. లో మాత్రమే)

(ii) రాడార్ మెకానిక్స్: కేంద్ర ప్రభుత్వము క్రింద సర్టిఫికేట్ సర్వీసునకు రిక్రూట్‌మెంట్ కొరకు భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన–స్టేట్ పాలిటెక్నిక్ నుండి ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జక్టుగా కలిగి టెలికమ్యూనికేషన్/రేడియో/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో కనీసం సెకండ్ క్లాస్ డిప్లొమా, లేదా ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ నుండి (ఐ. టి. ఐ. లో రెండు సంవత్సరముల కోర్సు పూర్తి అయిన పిమ్మట) సెకండ్ క్లాస్ నేషనల్ అప్రెంటిస్‌షిప్. డిప్లొమా/సర్టిఫికెట్‌లు ఎలక్ట్రానిక్స్ ఒక సబ్జక్టుగా కలిగి టెలికమ్యూనికేషన్ (ఎల్. ఇ. సి. ఇ.)/రేడియో/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో లైసెన్సియేట్ అయివుండాలి.

కనీస శారీరక స్థితి:

(ఎ) ఎత్తు 152.40 సెం.మీ. (5') యుండి (చేర్చ 165 సెం.మీ. (5'-5") మరియు జి. టి. ఐ. మరియు ఐ. ఎ. ఎఫ్. / పోలీసు 167.64 సెం. మీ. (5'-6") (బి) బరువు: 47.67 కి.గ్రా (105పౌ.) (సి) ఛాతీ: 76.20 సెం. మీ. (30") గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ. (32") చూపు, మిరిడి మరియు మూములు అర్హోగ్యము సరియైనస్థితిలో వుండాలి. చెవులు పరిపూర్ణంగా వుండాలి.

జీతము అండ్ అలవెన్స్:

క్షణ కాలములో	క్షణ తర్వాత
గ్రూపులో ఆహారపడి ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో స్టైపెండ్ మరియు అలవెన్సులు నెలకు రు. 150/- మరియు రు. 168/-ల మధ్య	ట్రేడ్‌లు మరియు గ్రూపులు ఆహారపడి ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో జీతము మరియు అలవెన్సులు నెలకు రు. 175/- మరియు రు. 215/-ల మధ్య

సర్వీసు షరతులు, నిబంధనలు: 35 సంవత్సరముల వయస్సువరకు పొడిగించబడునట్లు 8 సంవత్సరముల రిజర్వు సర్వీసుతో 15 సంవత్సరాల రెగ్యులర్ సర్వీసు. సెలవు సౌకర్యాలు: ఉచిత రేషన్, హాలిడే మరియు ఇతర ప్రయాణ కన్సెషన్‌లతో సర్వీసు సమీక్షించి 60 రోజులు సాంవత్సరిక మరియు 30 రోజులు కాజువల్ సెలవులు.

కావలసిన సర్టిఫికెట్లు: (ఎ) బర్త్ సర్టిఫికెట్ మ్యాట్రికులేషన్ (మెట్రిక్/ఎస్.ఎస్.ఎల్.సి./ఎస్.ఎస్.సి./హైస్కూల్.ఎస్.సి.) సర్టిఫికెటు మరియు మార్కుల షీటు/మెమొరాండం అఫ్ మార్క్సు. (ట్రాన్సఫర్ సర్టిఫికేట్ దాఖలుచేయాలి/సర్టిఫికెట్ యొక్క సర్టిఫైడ్ ట్రాన్సఫర్ అంగీకరించబడును). (బి) గత ఆరు మాసములలో గెజిటెడ్ ఆఫీసరు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాల్‌చే సంతకము చేయబడిన నడవడిక సర్టిఫికెటు.

(సి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలు చేయాలి. (I) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే వారు పనిచేసే ఆఫీసు/యూనిట్ అధికారినుంచి తత్సంబంధమైన సర్టిఫికెటు. (II) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసించినట్లు ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నుంచి తత్సంబంధమైన సర్టిఫికెటు.

నోట్సు: పై తెల్పిన సర్టిఫికేట్లు ఒరిజినల్‌లో దాఖలు చేయకున్నట్లయితే అభ్యర్థులు పోస్టులకు హాజరుగుటకు అనుమతించబడరు. (2) ఒకసారి హాజరై సెలక్టుకాని అభ్యర్థులు వివరి పెట్టు తేదీనుంచి మూడు నెలలు పూర్తి అయిన తర్వాతనే తిరిగి హాజరుకావచ్చును

సెలక్షను: అభ్యర్థి సామర్థ్యత, అధ్యయనపై ఆధారపడి టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ ట్రేడ్‌ల సెలక్షను జరుగును. రిక్రూటింగ్ ఆఫీసులో నిర్వహించబడు వివిధ టెస్టులలో అతను చూపిన ప్రావీణ్యతపైనే ఇది క్రోడీకరించబడును. రిక్రూటింగ్ ప్రదేశములో అప్రోక్సిమేట్ టెస్టులు మరియు మెడికల్‌పరీక్షలు 5 రోజుల నుంచి 10 రోజులపాటు కొనసాగించబడును పరీక్షలు వ్రాయుటానికి పెన్సులు, పెన్సిల్ (తెచ్చుకొనుట/తెచ్చుకోవాలి లంచ్/డిన్నర్ కూడా తెచ్చుకోవాలి. భోజన వసతి ఏర్పాట్లు స్వయంగా చూచుకోవాలి. మొదటిరోజున అంగీకరించబడిన అభ్యర్థి మాత్రమే ఆ తర్వాత రోజులలో పెట్టు చేయబడును.

davp 682(600)/72.

davp 676/3

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

ఆసియా రాజ్యాలలో భారతీయ సంస్కృతి ప్రభావం

ప్రాచీన కాలంనుంచి భారతదేశానికి విదేశాలతో వర్తక సంబంధాలున్నాయి. ఏడు నాగరికత నెలకొన్న ప్రజలు అస్సీరియా, ఈజిప్టు దేశాలతో వాణిజ్య సంబంధాలు ఏర్పరిచుకున్నారు. ఆర్యులకాలంలో పణి అనే తెగవారు విదేశ వ్యాపారాన్ని నిర్వహించారు.

వైదిక ఆర్యుల తరువాత మన దేశానికి వచ్చిన పౌరాణికులు. గ్రీకులు ఈ సంబంధాలు గట్టిపడడానికి సహకరించారు. అశోక మౌర్యుల కాలంలో బౌద్ధమత ప్రచారకులు అనేక దేశాలకు వెళ్ళి తమ మతాన్ని దాగా వ్యాపింపజేశారు. మధ్యఆసియా, చైనా, టిబెట్, బర్మా, సింహళ దేశాలలో నేటికీ బౌద్ధమతం వాడుకలోవున్నది. కనిష్కుడు మధ్య ఆసియాలో కొన్ని ప్రాంతాలను జయించాడు. చైనా యాత్రికులు మన దేశానికి రావడంతో రెండు దేశాలమధ్య సంబంధాలు దృఢతరమైనాయి.

చైనాదేశం నుంచి మన దేశానికి దిగుమతైన పట్టుబట్టలను చీనాంబరాలని పిలిచేవారు. క్రీస్తు శకం మొదటి శతాబ్దంనుంచి చైనా, టిబెట్ దేశాలు బౌద్ధమతాన్ని అవలంబించాయి. చైనాలోని బౌద్ధ చిత్రకళ మన అజంతా అమరావతి ఎద్దతులలో తయారైనాయి. భారత సంస్కృతి చైనాద్వారా జపాన్, కొరియా దేశాలలో వ్యాపించింది. కాని, మన సంస్కృతికి ఎక్కువగా ప్రభావితమైన దేశాలు సింహళ అగ్నేయాసియా ప్రాంతాలే!

సింహళ ద్వీపానికి, మన దేశానికి ప్రాచీనకాలంనుంచి సన్నిహిత సంబంధం వుండేది. ఈ ద్వీపాన్నే పురాణాలలో లంక అని వ్యవహరించారు. క్రీస్తుపూర్వం అయిదవ శతాబ్దంలో విజయుడు సింహళ దేశమలో రాజ్యాన్ని స్థాపించినట్టుకథలున్నాయి. అశోకుని కుమారై సంఘమిత్ర, కుమారుడు మహేంద్రుడు సింహళదేశంలో బౌద్ధమతాన్ని ప్రవేశపెట్టారు. తమిళ రాజ్యాలకు, సింహళ దేశానికి రాజకీయ సంబంధాలు ఏర్పడ్డాయి. కరికాలచోళుడు సింహళంమీదికి దండెత్తినట్టు శాసనాలున్నాయి. సింహళరాజైన గజబాహుని చేరరాజైన నెడుంజెళియన్ మన దేశానికి ఆహ్వానించాడు. పల్లవ, పాండ్య రాజులు అనేక పర్యాయాలు సింహళం మీదికి దండెత్తినట్టు చరిత్ర చెబుతున్నది. వాగర్జునాదాద్యుడు, ఆళ్వాఘోషుడు మొదలయిన బౌద్ధపండితులు సింహళ దేశాన్ని సందర్శించారు.

సువర్ణ ద్వీపమనే పేరు పొందిన ఇండోనీసియాలో కూడా భారతీయ సంస్కృతి విస్తరించింది. సుమత్ర, జావా, బాలీ ద్వీపాలను కలిపి ఇండోనీసియాగా వ్యవహరింపవచ్చు.

మలయా భాషలో విదేశీయులను కింగ్ అని అంటారు. దీన్ని బట్టి మలయాకు వెళ్ళిన మొదటి విదేశీయులు కళింగ దేశం నుంచి వెళ్ళారని ఊహించవచ్చు. మలయాలో పెద్ద రేవు పట్టణమైన తకువాను మనవారు "తక్కోలం" అని వ్యవహరించారు. మలయాలో మన దైవ విగ్రహాలు, తమిళ శాసనాలు అనేకం దొరికాయి.

క్రీస్తుశకం 7 వ శతాబ్దం నాటికి సుమత్రాద్వీపం శ్రీ విజయసామ్రాజ్యానికి కేంద్రం అయింది. జయసేనుడనే రాజు మలయాను జయించి శ్రీ విజయ రాజ్యంలో కలుపుకున్నాడు. ఈ సామ్రాజ్య నిర్మాత శైలేంద్రుడు కళింగదేశానికి చెందినవాడని చరిత్రకారుల అభిప్రాయం శైలేంద్రుడు మలయా, జావా, సుమత్ర, బలి, బోర్నియోద్వీపాలను ఆక్రమించి సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడు. ఇతడు బౌద్ధమతస్థుడు.

క్రీస్తుశకం 2 వ శతాబ్దంలో జావాను దేవవర్మ అనేరాజు పాలించినట్టు చరిత్ర చెబుతున్నది. గుణవర్మ అనే బౌద్ధాచార్యుడు కాశ్మీరునుంచి జావాకువెళ్ళి బౌద్ధమతాన్ని ప్రచారం చేశాడు. తరువాత జావాను శైలేంద్రుడు ఆక్రమించాడు. శైలేంద్రుని కాలంలోనే బోరోబుదూర్ స్తూప నిర్మాణం జరిగింది. జావాను ముస్లింలు ఆక్రమించడంలో హిందువులు బలిద్వీపానికి వలస వెళ్లారు.

ఇండో చైనాను చంపాసామ్రాజ్యమని మన వారు వ్యవహరించారు. చంపారాజ్యాన్ని స్థాపించినవారు శ్రీ కుమారుడు. చంపా రాజ్యంలోవున్న విజయ అమరావతి మొదలైన పట్టణాల పేర్లనుబట్టి ఆంధ్రులు ఇండో చైనాకు వెళ్ళినట్టు ఊహించవచ్చు. నేటి కంబోడియా దేశాన్ని ప్రాచీనకాలంలో కాంబోజ రాజ్యమని పిలిచేవారు. దక్షిణ దేశం నుంచి వెళ్ళిన కౌండిన్యుడు పూనాన్‌లో నాగరాణి వివాహం చేసుకుని రాజ్యాన్ని స్థాపించాడు. కాంబోజ రాజ్య స్థాపకుడు కంబు స్వయంభువుడనే భారతీయుడు. కాంబోజ రాజ్యంలో 798 దేవాలయాలు వున్నాయని చరిత్రకారుల అంచనా

మనదేశానికి తూర్పు సరిహద్దులలోవున్న బర్మా భారత సంస్కృతీ ప్రభావానికి బాగా లోనయింది. బర్మాలోని ఒక తెగవారిని తైలంగులని పిలుస్తారు. పీఠ త్రిలింగదేశం అంటే ఆంధ్రదేశంనుంచి వలస వెళ్ళారని ఊహించవచ్చు. అశోకుని కాలంలో బౌద్ధమతం బర్మాదేశంలోప్రవేశించింది. శ్రీ క్షేత్ర రాజ్యాన్ని స్థాపించినవారు హిందూమతాచారులు.

అగ్నేయాసియా రాజ్యాలు సాంస్కృతికంగా మనదేశానికి ఎంతో సన్నిహితమై వున్నాయి. ఆహార విహారాలలోకూడా వీరు భారతీయులను అనుకరించారు. జావాలో ప్రముఖమైన "వాయాంగ్" అనే తోలుబొమ్మలాట మన దేశంనుంచి వెళ్ళింది. రామాయణ, భారత కథలే ఈ ఆటలోని కథలు. బౌద్ధ, హిందూ మతాలు రెండు ఆసియా దేశాలలో చోటు చేసుకున్నాయి. అమరావతీ శిల్ప ప్రతిరూపాలు ఈ దేశాలలో విరివిగా లభిస్తాయి. ప్రాచీన నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలకు సుమత్రా ప్రభువులు దానాలు చేశారు. ఆసియా ప్రజలు త్రిమూర్తులను, ముఖ్యంగా పరమేశ్వుణ్ణి ఆరాధించారు. గణపతి, సరస్వతి, దుర్గ మొదలైన దేవతలను నేటికీ వారు పూజిస్తున్నారు. ఆసియా రాజ్యాలన్నింటిలోను సంస్కృత భాషకు ఎక్కువ ఆదరణ లభించింది. కాంబోజ దేశంలో ఒక శాసనం సంస్కృత శ్లోకరూపంలో వున్నది.

ప్రొఫెసర్
ఎస్. శ్రీపతినాయుడు



"బందర్ బీచి" — శ్రీ బుచ్చిబాబు

శ్రీ బుచ్చిబాబు చిత్రకళా వైశిష్ట్యం

శ్రీ బుచ్చిబాబు రచనలలో చుట్టూ వుండే వాతావరణాన్ని, ఆ పరిసరాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించాలన్న ప్రయత్నం ఎక్కువ. అయితే, ఆ ప్రయత్నాన్ని చేసింది ఆయనకలం మాత్రమేకాదు; ఆయన దుంచెకూడా.

విశాఖకి, రచయితగా వచ్చినంత ప్రఖ్యాతి చిత్రకారుడుగా ఆయనకు రాలేదు. అయితేనేమి, వీరి ప్రతి కదలికలను అలోచనలు మెరిశాయి. ఆ చక్కని భావాలే పొదిగిన చిత్రాలు నైతం వెలిగాయి. ఆ చిత్రాల తీరుతెన్నులు చూస్తే, ఆ రంగుల విశుద్ధ సంగీతం అనుభవిస్తే ప్రతికళా హృదయం పులకిస్తుంది.

వాస్తవానికి బుచ్చిబాబు చేయి తిరిగిన ప్రఖ్యాత చిత్రకారుడు. ఆయన కేవలం కాగితంలచిన భావాలనేకాక, ఎదుటగా వున్న దృశ్యాలను నైతం కాగితంపై చూస్తూ చూస్తూనే, చూస్తుండగా లాగివేసేవాడు. ఇది ఆయన కళావిపంచికు కార్యాణ.

వీరి చిత్రాలలో ఎక్కువగా ఏకాంతం కన్పిస్తుంది. దాదాపు ప్రతి చిత్రంలోను నీలాల నింగి, వివిధవర్ణ జలాలు, నాట్యం చేసే చెట్టూ చేమలు తారసపడతాయి. వీరు సాధారణంగా నీలం, పసుపుపచ్చ, ఆకుపచ్చ వర్ణాలనే వాడారు. అందులోను ముదురు వర్ణాలకంటె లేత వర్ణాలపై ఎక్కువ మక్కువ చూపారు.

ముఖ్యంగా ఆయన చిత్రాలలోని చెట్ల సౌందర్యం వీక్షిస్తూ గంటలు గంటలు గడచవచ్చు. ఆయన దాదాపు ప్రతి చిత్రంలోను చెట్లను వేయడంలోని కళా చమత్కృతి మహోన్నతమైనది.

వీరిలో ఫ్రెంచి చిత్రకళా సంప్రదాయం బాగా కన్పిస్తుంది. ముఖ్యంగా "వాగోగో" వాడిన పసుపువర్ణ ప్రభావం, మరో ఇద్దరు చిత్రకారులు బర్నార్, సిజాన్‌ల ప్రభావం ఎక్కువగా కనబడుతుంది. అయినా, ఈయన రంగుల రమ్యతికూడా చెప్పుకోదగినది.

శ్రీ
టి. ఉదయవర్లు

చిత్రాలలో లోంగి చూచేది ముఖ్యంగా ఆయన సౌందర్య భావనే. ప్రతిరేఖలోను ఆయన మానసిక భావోద్వేగాలు ఇమిడిపోయి ప్రతి చిత్రానికి ఒకానొక తూగును ప్రసాదించాయి.

బుచ్చిబాబు ఎక్కడో బ్రావినట్టు గుర్తు. తూర్పుకొండల వెనుక చందమామ గురించి అలాంటి భావనకే "ప్రకృతి ఒడిలో"... "పల్లెకుదారి", "పొలాల్లో", "సముద్ర తీరం" లాంటి చిత్రాలు రూపకల్పన అన్నటుగా తోస్తాయి. ఇందులో కొండంచరళి, ఆ కొండంచు నీలంగా సాగారి. వెన్నెల మత్తులో పెరిగా ఎదురున్నతీరు, కారిబాటలు దూరంగా కలిసిపోయిన వైఖరి చూస్తుంటే.

"బందర్ బీచ్", "పేరల గుడిసెలు" "కేవలం ప్రకృతి" లాంటి కొన్నిచిత్రాలలో వీరి ప్రతిభ తొలిదశలలుగుతుంది. ఏదు కొన్ని చిత్రాల్లో వాడ్ టెక్నిక్ కూడా వాడారు.

అపురూపమైన శ్రీ సౌందర్యాన్ని నైతం వివిధ రంగిమల్లో ఏవర్ణంగా చిత్రికరించారాయన. మెడిగ్లియానీ చిత్రాల్లోని శరీర సౌష్టవం మనం వీరి చిత్రాల్లో చూస్తాం. ఈ చిత్రాలు మనపై చెరగని ముద్రలు వేస్తాయి.

శైదూన్య పద్ధతిలో "దర్శ" లాంటి తెతి వర్ణ చిత్రాలేకాక, మరికొన్ని ప్రకృతి చిత్రాలనుకూడా వీరు వేశారు.

వీరువేసిన "పతి." అలంకరణ" వంటి కొన్ని చిత్రాలు "క్యూబిజానికి" సంబంధించినవి. ఈ చిత్రాలలో రేఖలావర్ణాలే కాక మూర్తుల కల్పనలోను ఇవి గిటించ దగినవే.

శ్రీ బుచ్చిబాబు

స్థితియైలి విన్యాసంతో కళా హృదయంలో మహోన్నతమైన చైతన్యం తీసుకువచ్చి, ముందు తరాలకుకూడా మార్గదర్శకులైన ఫ్రెడరిక్ హాడ్లర్, అంగ్రి దెరెన్, ఆల్‌ఫ్రెడ్ సిసిలీ కాన్‌పర్ డేవిడ్ ఫ్రెడిక్, డన్ ఫ్రాంకోయిస్‌మిరెడ్, క్లాడీ మెనెట్ ప్రభృతుల ప్రభావంకూడా వీరి ప్రతి చిత్రాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కొద్దో గొప్పో కనిపిస్తుంది. అయితే, వీరి మౌలిక సత్తంలోని వాడుగా శ్రీ బుచ్చిబాబు కవి పిందడానికి చిత్రకళలో ఆయనకుగల విస్తృత పరిజ్ఞానమే కారణం.

అయితే, వీరు మొదట ఎక్కువగా నీటి రంగుల చిత్రాలను వేశారు. తీరా ఎక్కువ చిత్రాలన్ని పరిశీలిస్తే అందులో తైలవర్ణ చిత్రాలే ఎక్కువగా కనబడతాయి. నీటి రంగులచిత్రాలనువేయడంలోని "టెక్నిక్"ను వీరు తైలవర్ణ చిత్రాలకు కూడా ఉపయోగించారు. రంగులను ఒత్తుగా పూయకుండా, ఎలుచగావేస్తూ సూక్ష్మమూర్తులను కూడా స్పష్టంగా అందులో ఆయన ప్రతిబింబించేవారు.

తన జీవిత కాలంలో ఆయనవేసిన చిత్రాలను మిత్రులకు బహూకరిస్తూ వుండేవారు. ఇలా చాలా చిత్రాలను బుచ్చిబాబు స్నేహితులకు అందజేసినా, ప్రస్తుతం నూటయాభై చిత్రాల వరకు ఆయన సతీమణి శ్రీమతి సుబ్బలక్ష్మి భద్రపరిచారు. వీటిలో సగం వరకు వీటి రంగుల చిత్రాలున్నాయి. ఈ చిత్రాలలో వివిధ భోరుజుడు చెందిన చిత్రాలున్నప్పటికీ వీరి చేతిలో ప్రకృతి మైనపు బొమ్మగా బయిగింది. ఆ ప్రకృతికే ఆయన సృష్టంకర్తుడు.

ఆయన జీవించివుండగా పూనాలోను, బజబుబాదులోను ఆయన చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆయన మరణం తర్వాత ఇటీవలే రెండు ఏర్పాటులు హైదరాబాద్‌లో వారి చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేయబడినది కూడా.

వీరి ప్రకృతి చిత్రాలు అటి ముఖ్యాలు. వీటిలో కొన్నింటిని ఎదురుగా మన కలిత కళా అకాడమీలాంటి సంస్థలు కొన్నాయి. ఇలాంటి సంస్థలు ఇవన్నీ అందజేయడానికి ముందుకు రావాలి కూడా.

ఓం ప్రథమంగా తమ ఇంట్లో వున్న సరిందాకా—వ్యాపులు గీసేందుకు వాడే రంగులు కడిశలు. ఏస్ ఇంక్, ఉక్కుకలం బుచ్చిబాబును చిత్ర రచనకు పురికొల్పింది.

తర్వాతి—రవివర్మ వేసిన "క్యాపు ముంచు" చిత్రాన్ని చూసి పెన్సిల్ చిత్రం గీయడం, కలుపుబట్టం ముందు కూర్చుని పెన్సిల్‌తోనే తన మొహాన్ని చిత్రిస్తూ గడపడం సరిదాగా చూచే ఆరోజులలో.

చదువుకునే రోజులలోనే తన్ని దాగా ఆకర్షించిన లాలో హిడు అనే సినిమాలోని ఒక దృశ్యం బుచ్చిబాబు చేతిలో ప్రాణం పోసుకుంది. ఆ చిత్రాన్ని ఎన్నోసార్లు ఆయన చిత్రించాడు కూడా. ఇదే కాక, ఎవు వేసిన చిత్రాన్నే తిరిగి వేసిన సందర్భాలు అనేకం వున్నాయి. అయితే, ఇవి తాకేవలం రేఖా లావణ్యాన్ని సంపాదించాడా ఏకే ఆయనకు తొట్టుడం దినారి మరి.

ఇకపోతే, ఆయన మనస్సుకు ఆహ్లాదం కలిగించే ప్రకృతి దృశ్యాలు చూచినప్పుడు తాను పొందిన కళానుగుణమైన ఆనందమే పీఠంగా బుచ్చిబాబును చిత్ర రచన వైపుకు మొగ్గించింది. ఇలా ఆయన తన్ని వదుకున్నలోనే మొగ్గ తొడిగిన చిత్ర రచనకు మూల పిరాట్టు పిటర్‌స్కాట్ అని ఆంగ్లేయ చిత్రకారుడు. స్కాట్ తైలవర్ణ చిత్రాలనుచూసి బుచ్చిబాబు అహరహం ఆనందించేవాడు. ఆయన వేసిన ఎన్నో చిత్రాల నమూనాలను ఇంగ్లండునుంచి తెప్పించుకున్నారాయన. ముఖ్యంగా పీటర్‌స్కాట్ పి-ఉదయం. సంధ్య చిత్రాలంటే బుచ్చిబాబుకు అభిమానం మెండుగా వుండేది. ఈ చిత్రాల ఆధారంగానే బుచ్చిబాబు ఉదయం, సంధ్య అనే చిత్రాలను వేశారు కూడా.

తర్వాత రాయచౌదరి చిత్రం ఆధారంగా వేసిన జలకాలాడిన పసుపులేకాక, కాన్‌స్టేబిల్ చిత్రాల ఆధారంగా వేసిన చిత్రాలను బుచ్చిబాబు తనదైన ఏసంధైన శైలిలో పొందుపరచారు.

వీరికి తట్టిన చక్కని భావాలనే కాక, వీరు చూచిన మనోజ్ఞమైన ప్రదేశాలను తెలుసుకోవాలన్న ఏరి "స్కెచ్‌బుక్స్" రాలు ఉపకరిస్తాయి. ఈ కళాహృదయుని ప్రతి పుంజనకు "స్కెచ్‌బుక్స్" అద్దం పట్టాయి.

కాశ్మీర్‌లోని ప్రకృతి వీరు సుమారు ఇరవై చిత్రాలలో పొందుపరచిన. వారి స్కెచ్ బుక్స్‌లో అవి ఇంకా ఎక్కువ కనిపిస్తాయి. ఆ పర్వత సందర్శనం, లోయలు సంధ్యకు ఎర్రగా పండిన పచ్చని చెట్లు, గరిలో తేలిపోయే చేపమరికలు మనలను కదిలించివేస్తాయి. స్కెచ్‌బుక్స్‌లోవన్నీ వచ్చిచిత్రాలుగా చూచే భాగ్యానికి మనం నోచుకోలేదు ఈ చిత్రాలు కొన్ని అసంపూర్తిగానే వుండిపోయాయి. అలాగే మహాబలేశ్వర్ చిత్రాలు ఇరవై వరకు వీరు చిత్రించారిగాడు.

మానసికంగా చాలా ఉన్నత స్థాయికి చేరి, పరిపక్వమైన కాలం ఆసన్నమయ్యే సరికి ఆయన కన్నుమూశారు. ఆ పరిపక్వమైన మనస్సు వేసే చిత్రాలు ఇంతెంత కళాత్మకంగా వుంటాయో అనిపిస్తుంది ఆయన చిత్రరచనలోని మజిలీలు చూస్తుంటే.

ప్రతిరోజు రచనలాగే, కనీసం ఒక గంటసేపైనా చిత్రాలు గీస్తూ గడిపేవారాయన. ఇక అదివారం వచ్చిందంటే పండుగే. ఆ రోజులో ఎక్కువ భాగం చిత్ర రచనకే సరిపోయేది. పాత స్కెచ్‌లు తీసి, వాటికి మనోహర రూపాలను కల్పించే వారాయన

ఇలా తన జీవిత కాలమంతా కళాసృష్టి చేస్తూ గడిపిన శ్రీ బుచ్చిబాబు తన రచనల దృష్టినుంచి పీఠంగా చరంజీవే మరి.

"తథ్యము సుమతీ!"

పండగ దుఃఖం

వీధెమ్మలూ ఇంతే, ఎట్టెదుంటే తెట్టెదునే గదరా! అందరూ ఎంతగ సంతరం అంటుంటే వీడు దుఃఖం అంటాడేమిటిక్కడ అని మీదుతిట్టొద్దు. నన్ను గిచ్చిలంతోటి. ఆర్చి మళ్ళీముట్టించిన సిగరెట్టుతోటి. అనవసరంగా దుఃఖ తమయ్యే సవలరతోటి ఆరూపుతిరాని బోటి కథలతోటి పోల్చవచ్చు. ఎదు నన్ను చేతో ఉసిమించిన అధ్యంతరంలేదు రాని ఎదు నా యీ ఏషాదగాథ వదివి చిదునవ్వు నవ్వలేనహింతలేసు. తలకో కన్నీటిచుక్క రాలినే"ద్వ! పాపం!"అనేసే అదేదాలు, ఏది ఇన్నలకి దుణవడి పుంటాను.

పండగొస్తోందంటే నాకు చెడ్డభయం. అప్పుల వాడెదురొచ్చినా, లేక కిర్యాలో సి. ఆర్. పి. లారీ ఎదురొచ్చినా జనవసు బట్టలు ఇప్పించింది. వాడు రెండురోజుల్లో కుట్టి ఇస్తానన్నాడు.

నన్ను అన్నం తిన విచ్చిందా! నీకు జ్ఞానిచ్చిందా! వాడు పగం కుట్టడేమో చూసిరండి. అసలు బట్టలు తడివాడేమో చూడండి! అని ఇట్టా పేచీపెట్టింది. దానికి తగ్గట్టుగానే ఆ టైలర్ నన్ను ఇంటి దుక్కసు తిట్టుకున్నట్టు తన పెంట తిట్టుకున్నాడు. అన్ని పేషయాలు పొరిలేపి పండుగ ఉదయం దాకా వాడి పేరే జపించాను, వాడి బన్నిరినే తలచు చేశాను. వాడు అనుగ్రహించి పండుగ రోజున కాంసిల్ లాగా తలకో జత కుట్టి ఇచ్చి "బా" అన్నాడు. అప్పటికి ఏది పాడ్లు బయపు తగ్గిపోయాను.

సిరసంగా కుర్చీలో కూలబడ్డానా ముఖాన కుంచు పిరి "స్నానానికి లేవండి" అని హుకుం జారీచేసింది మా ఆవిడ. ఏరి చెప్పుదు నా కష్టం! తలమీద నూనె పెట్టి నట్టు పెట్టి ఒక దాదుకు జారింది...ఇది జన్మజన్మల ప్రేమకాదురా అండీ! అన్ని జన్మల వైరం పెద్దంగా పుట్టి తీర్చేసుకుంటోందిరా! అని పించింది.

స్నానం ముగిశాక వీరవంగా కాఫీ అన్నాను. ప్రసాదం తిన్నతర్వాతే అందుపేది. అదేఇప్పు అన్నా. "పూజ అయ్యాక అంది. అదెప్పుడు? అన్నా. వంటలయ్యాక అంది. ఆకలికొన్న పశ్యవంతుడిలా అయ్యోఅని అందూపేదు మహాపాతకమేస్తుకున్నాను. నాకు పదిగంటలకి భోజనం అంటాడు. కాఫీలేక కణతలుపగిలిపోతున్నాయి. పన్నెండు దాటింది. పిలుపురాలేదు. బజబజికోయి ఓ అరకప్పు కాఫీ తాగివద్దామంటే వద్దు ఒకటో తారీఖున లాగేదుబుంది. కన్ను తెలిపోతున్నాయి. బలే చక్కగుడు కన్పిస్తున్నాయి. ఒంటి గంటకి ఆకలేస్తే 'ఏ వండి' అన్నాడి. అమ్మయ్య! అనుకుంటూ కన్ను తెరిచాను. చేతులు లాగుతున్నాయి. ఆ మడిబట్ట కట్టుకొని ఓ వాయి మినప్పట్టు దుబ్బి పెట్టడూ అంది. అయ్యోదేవుడా! నన్ను రాయాగానో, రప్పుగానో పుట్టుగానో గుట్టుగానో పుట్టించక పుట్టించి పుట్టించావు తండ్రీ! పుట్టించినట్టేగా ఈ భార్య అనే గాడదాకా రిపుదీకట్టిపొట్టలో ఎందుకు బంపించావు... అని పరివరిపోలా వాపోయాను.

అపైన నేను మడిబట్ట కట్టుకుని మినప్పట్టు దుబ్బానో, లేదో, ఎన్ని గంటలకు భోజనం అనే విదార్థాన్ని మాట్లాడి చెప్పి మిమ్మల్ని దుఃఖ పెట్టలేను. మర్నాడు సుప్రీ అని ఆఫీసుకి వెళ్ళు చేటీ పంపేసే స్నేహితులు వాయంత్రం నన్ను చూడాలని కొచ్చి ఎదు సుప్రీ? అనడిగాడు.

ఆకాశం వైపు చూపించి దుఃఖం పెట్టి దార్లడుకే తెలియలేదు. ఏం సుప్రీయో? నాకేం తెలుసు? అన్నాను!

మారిషస్‌లో కూచిపూడి నాట్యకళా ప్రదర్శన

శ్రీ
వై. కె. బ్రహ్మానందం
(ఎక్స్‌కేవిలర్ ఆఫీసర్, మారిషస్)

అది 1973 మార్చి 14 సోమవారం. సమయం రాత్రి ఎనిమిది గంటలు. మారిషస్‌లోని ఫ్రాంక్ ఫిలిప్ థియేటర్ దీపాలంకరణతో మెరుస్తున్నది. లోపల ప్రముఖులతో కిటకిటలాడుతున్నది. గవర్నర్ జనరల్, ప్రధాని, ఇతర మంత్రులు, భారత ప్రభుత్వోద్యోగులు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. వేదికపై పరదాలెత్తి డాన్స్ ప్రదర్శన్నది. మరొక అంగంలో భారతీయ సాంస్కృతిక బృందంవారి కూచిపూడి నాట్యప్రదర్శన జరుగుతున్నది.

తెర తీయగానే అనంతలాల్ బృందం మొహనాచి వాద్యంలో స్వాగతం ప్రారంభించారు. మారిషస్ దేశస్వాతంత్ర్యదినోత్సవ సమయానికి ప్రత్యేకంగా కూర్చిన రెండు పాటలు వారివి. ఒకవైపు కిన్నెరి, మరొక వైపు మృదంగం సహకార నోచుకోలేదు ఈ చిత్రాలు కొన్ని అసంపూర్తిగానే వుండిపోయాయి. అలాగే మహాబలేశ్వర్ చిత్రాలు ఇరవై వరకు వీరు చిత్రించారిగాడు.

మానసికంగా చాలా ఉన్నత స్థాయికి చేరి, పరిపక్వమైన కాలం ఆసన్నమయ్యే సరికి ఆయన కన్నుమూశారు. ఆ పరిపక్వమైన మనస్సు వేసే చిత్రాలు ఇంతెంత కళాత్మకంగా వుంటాయో అనిపిస్తుంది ఆయన చిత్రరచనలోని మజిలీలు చూస్తుంటే.

ప్రతిరోజు రచనలాగే, కనీసం ఒక గంటసేపైనా చిత్రాలు గీస్తూ గడిపేవారాయన. ఇక అదివారం వచ్చిందంటే పండుగే. ఆ రోజులో ఎక్కువ భాగం చిత్ర రచనకే సరిపోయేది. పాత స్కెచ్‌లు తీసి, వాటికి మనోహర రూపాలను కల్పించే వారాయన

ఇలా తన జీవిత కాలమంతా కళాసృష్టి చేస్తూ గడిపిన శ్రీ బుచ్చిబాబు తన రచనల దృష్టినుంచి పీఠంగా చరంజీవే మరి.

వాద్యంలో తొట్టుడాడు. సుమారు నలభై నిముషాలు మంత్రస్వరంలో మోహనాచి వాద్య స్వరాలలో సాంప్రదాయిక హృదయాలు గారిలో అలరవలె రేగిపోయినవి. పదిహేను నిముషాల తర్వాత కూచిపూడి నాట్యం ప్రారంభమవుతుందని నేపథ్యంలో ప్రకటించారు.

భారతీయ సాంస్కృతిక నివేదనం కార్యక్రమాల కింద ఈ సాంస్కృతిక బృందం మారిషస్ అయిదవ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో అతిథులుగా వచ్చారు. మార్చి 12న ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినరోజు ఎయిర్ ఇండియా విమానమూలాన వీరిక్కడికి రావడం కొంచెం ఆలస్యమైనది. మార్చి 14 నుంచి 20 వరకు ఈ దేశంలో మొత్తం అయిదు ప్రదర్శనలిచ్చారు. వాటిలో హాళ్లలోలో ఇచ్చిన ప్రదర్శన ఉత్తమ శ్రేణికి చెందినది. ఈ బృందం రెండు భాగాలుగా వచ్చారు. ఆనంద లాలీ మోహనాచి పార్టీ, రాజారెడ్డి కూచిపూడి నాట్యం. మొత్తం బృందానికి నాయకుడు రాజారెడ్డి. హైదరాబాద్ వాస్తవ్యులు. కూచిపూడిలో శ్రీ వేదాంతం ప్రయోగకర్త కిన్నెరి. ఆయన, ఆయనధర్మపత్నిగారు ఇద్దరు ఈ నాట్యంలో ప్రధానపాత్రధారులు. ఈ దంపతులు ఈ వారం రోజులలో తమ నాట్య విన్యాసాలద్వారా ఈ దేశ ప్రజలలో భారతీయ సాంస్కృతిక సంప్రదాయం సుప్రతిష్ఠితం చేశారు.

ఇంతలో విమాన కాలం అయిపోయింది. హాలులో లైట్లు ఆరిపోయాయి. తెరతీయబడింది. వేదికపై రాత్రప్రకాశం ఒక్కసారి అదిగి, తెరమీద కిన్నెరి వాయిస్తూ ఆనంద నిలబడి వున్నారు. ఆ తర్వాత ఆనంద లాలీ మోహనాచి పార్టీ, రాజారెడ్డి కూచిపూడి నాట్యం. మొత్తం బృందానికి నాయకుడు రాజారెడ్డి. హైదరాబాద్ వాస్తవ్యులు. కూచిపూడిలో శ్రీ వేదాంతం ప్రయోగకర్త కిన్నెరి. ఆయన, ఆయనధర్మపత్నిగారు ఇద్దరు ఈ నాట్యంలో ప్రధానపాత్రధారులు. ఈ దంపతులు ఈ వారం రోజులలో తమ నాట్య విన్యాసాలద్వారా ఈ దేశ ప్రజలలో భారతీయ సాంస్కృతిక సంప్రదాయం సుప్రతిష్ఠితం చేశారు.

ఇంతలో విమాన కాలం అయిపోయింది. హాలులో లైట్లు ఆరిపోయాయి. తెరతీయబడింది. వేదికపై రాత్రప్రకాశం ఒక్కసారి అదిగి,

(మిగతా 7 వ పేజీలో)

"చవకబారు ప్రేమికుడు"



పుస్తకాలు

"పుణ్యభూమీ! కళ్లు తెరు"

"క్రాలం మారిందని, సాంఘిక సమస్యల దర్పణంగా రచన వుండాలని, నవల సాగాలని, కవితరావాలని జనం కోరుకుంటున్నారు. కాని మనం వాళ్ళకి ఇవ్వలేవిది కూడా పరిగ్గా ఇదే: నిజానికి, ప్రజలకూ, మనకూ (రచయితలకూ) మధ్య తీవ్రమైన అంతరం. ఇప్పుడ్లో వూడ్చలేని అగాధం నేను వుంది. ఇది దా స్తవం. మనం అంగీకరించి తీరాలి."

ఈ మాటలు, పదని వాడెవడో ప్రవర్గదనం కొండీ వలికిన ప్రగల్భాలు కావు. వేలంవిడిచి సాముచేసి చేతులుకాలిన తదువాత అకురకి పడిన తావత్రయంలో జారిపడిన ముత్యాలసరాలు. 19వ శతాబ్దంలో రష్యన్ సామాజిక పరిస్థితులలో సొంత కోపాలతో కొన్ని, సొంత వంతాలతో కొన్ని అకుకు అందని పోకకు పొందని ఏవో రచనలు వ్రాసుకుంటూ ఒక మజిలీ చేరుకొనే నరికి-మహా రచయితలైనతుర్జెనీవ్‌కి, చెక్రోసోవ్‌కి జరిగిన సంభాషణ ఇది.

వీనాదేవిగారి నవల "పుణ్యభూమీ—కళ్లు తెరు" ఒట్టి నవలకాదు నేటి సంఘ జీవనానికది ఒక దర్పణం.

అవాస్తవం కోసం రాసింది కాదు కాబట్టి, అవా స్తవాలకు చోటు యివ్వలేదు.

ధాయలేమైనా. ఒక సిద్ధాంతం కోసమని పనిగట్టుకుని వ్రాసింది కాదుకాబట్టి. అవహజమైన రాద్ధాంతాలకిందులో చోటులేదు.

శిల్పం కొనం వస్తువును తిరస్కరించలేదు. కేవలం వస్తువుకోసం శిల్పాన్ని కాలదన్నలేదు. సమర్థులైన రచయితలు రెండింటినీ సమపాళ్ళలో నడపాలో అలా నడిపారు నవలా రచయిత్రి.

తాను సంఘజీవిగా, తాను ఉన్నవస్థితిలో వున్నా, సహజీవిగా, సామాన్యుల బ్రతుకులను, నికృష్టపు బ్రతుకులను కళ్ళకుకట్టినట్టు చూపించారు రచయిత్రి.

నేటి సమాజంలో దోపిడి ఎన్ని రంగాలలో, ఎన్నిరంగులలో, ఎన్నిరకాలుగా, ఎన్ని హంగులతో సాగుతోందో ఈ నవలలో చూపించారు. పెట్టుబడి విలువకు, శ్రమవిలువకు సంఘర్షణ—ఏ ఆర్థిక శాస్త్రవేత్త కన్నా బాగా పాత్రల వాస్తవిక జీవిత చిత్రణ ద్వారా చూపించారు.

డబ్బు, ఎన్నికలు, పోలీసులు, కోర్టులు జైళ్ళు—వీటి మధ్య సామాన్యుని బ్రతుకు ఎలా నట్టుబండలవుతున్నదీ వివరించారు. ఈ సమాజంలో పీడిత వృత్తి దర్మాన్నీ, మధ్య తరగతి జీవినైతిక ప్రవృత్తినీ కలవారి స్థితినీ, లేనివాడి దుస్థితినీ—ఈ నవల అద్దం పట్టి చూపిస్తోంది. చెప్పుల జతల్లా సామాన్యజీవుల్ని స్వప్రయోజనాలకు వినియోగించుకుని అక్కరతీరిన తదువాత ఎలా విరాలాంగుల్ని చేసి మరి రోడ్ల పాలేస్తున్నదీ ఇందులో చూడగలుగుతాం.

సింహావలం. రాజమ్మ పోయింపిపోగా, సాధారణ కష్టజీవులుగా, కొలుదార్లుగా జీవితం ప్రారంభించి, ఈ ధన స్వామ్య వ్యవస్థలో రాక్షసనీతికి గురై దగాపడిన జీవులు. "న్యూరిన్"కి ప్రతినిధులుగా కోటికి పడగలెత్తినవిన, ఒకనాటి "గవర్రాజు గారు" అర్థంతరంగా గవర్రాజు "గాడు" ఎలా అయ్యాడో "పీరిగాడు" వీరాస్వామి నాయుడుగారెలా అయ్యాడో—మనం నిత్య జీవితంలో చూస్తాము.

నికృష్ట జీవితానికి తోడు, దానికి కారణాలు చూడనివ్వకుండా కళ్ళకు పొరలు కప్పే మూఢవిశ్వాసాలు "అవలు దొంగ"ను కవిపెట్టకుండా ఎలా చేయగలవో, హిపోక్రసీ సామాన్యులకన్నా, మేధావులనుకునే వాళ్ళలోనే ఎంత పేరుకునివుందో మరొకసారి ఇది మనకు స్ఫురింపజేస్తుంది.

ఒక దర్గంకాదు, అన్నివర్గాల మన సత్వ చిత్రణ ఇందులో వుంది. "పరి పీకలు కొనైనానరే పెద్దవాడు కావా"లనుకున్న గవర్రాజులాంటి వాళ్ళకీ, "ఎది పూప్పు కొట్టి అయినా, పడిపీకలు కొనైనా పెళ్ళాం పిల్లల్ని పోషించు కొవా"లనుకున్న మధ్యతరగతి పీడితవెంకట్రావులాంటివాళ్లకునికకాలంలో చోటుకల్పిస్తున్న ఈ సమాజంలో, ఒక మోతుబరి తన ఎంటా, పొలం కాజేసి, ఇల్లు కూడా స్వాహాచేసి కోర్టుకిడ్చి తమను ఎముకలగూడుతో మార్చాం వదలి పెట్టిన రాజమ్మ-సింహావలంలాటి వాళ్ల గుండెల్లో, మనసుల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలైనప్పుడు రెండే మార్గాలు కనపడ్డాయి వాళ్ళ కళ్ళకు: హత్యా! ఆత్మహత్యా! అంత మాత్రాన బ్రతుకు తేట పడుతుందా? వాళ్ళ జీవితమే సమాధానం ఇవ్వాలి.

"స్వామి" పాత్రద్వారా రచయిత్రి ఈనవలలో ప్రత్యేకించిసాధించినదేమీలేదు. పెద్దపెద్ద అతడి మోసాలను బహిర్గతం చేయడంకంటే, జీవితంలో దెబ్బతిన్న వాళ్ళకు, దెబ్బతినిన వాళ్ళకు అండొక "రాలీయింగ్ పాయింట్"గా మాత్రమే చిత్రించడం జరిగింది ఈ ఉదాసీనతకు కారణం? ఏ కిభావం రచయితగా ఏమూలనైనా చోటుచేసుకోలేదుకదా? గూడుకట్టుకోలేదుకదా?

పోతే నవల ముగింపు—ఎన్నో ఇబ్బందులకు, అగవాట్లకు, నైతికమైన అత్యాచారాలకు గురై, మానాన్నీ, ప్రాణాన్నీ కాపాడుకోలేని దుస్థితిలో రాజమ్మను చివరికి నిరాశావహమైన వాతావరణంలో విడిచి పెడ్డం సబబుకాదనిపిస్తుంది. ఒకప్పుడు "రెడ్‌సోల్స్" నవలలో నేరస్థుడిని తగిన శిక్ష చేయకుండా వదలినందుకు కుపితులైన వేలాది పాఠకులు గోగోలీకు ఉత్తరాలు రుప్పించారట. కనీసం మరి ముద్రణలోనో లేదా నవల రెండో భాగంలో నైనా నేరస్థుడిని (చిసికోవ్) శిక్షించమని కోరారట. వీరేవీ కూడా బహుశా ఇది గ్రహించకపోతే మెలకువతో ఫలశ్రుతిగా ఆశావహమైన సందేశం "ఆఖరిమాట"గా అందించివుంటారు:

"ఉన్నది అంతమందికీ చెందాలంటే ప్రస్తుత వ్యవస్థ మారాలి. పూర్తిగా మారిపోవాలి. ఈ నాటి పరిస్థితులలో బీదవాడు దౌర్భాగ్యుడు అయిపోతున్నాడు. దౌర్భాగ్యుడు దరిద్రుడు అయిపోతున్నాడు. దరిద్రుడు ఆకలితో చస్తున్నాడు.

"కాబట్టి వ్యవస్థ మారాలి. ఇప్పుడున్న పరిస్థితులు పోవాలి. మన మనసుల్ని చుట్టుకున్న నమ్మకాల బూజులు తెగిపోవాలి.

"ఆకరి కవులు పాడే మరోప్రపంచం వస్తుందా? మనుషులు తమకుతామే తగిలించుకున్న ఇనుప నమ్మకాల గొలుసుల్ని వదులుకోగలరా... ఇలాంటి నిరాశ నాకు ఎప్పుడూనూది. తూర్పు ఎర్రబారింది. యువతరం మనస్సులో మంచినెత్తుడు ప్రవేశించింది.

"మనది "పుణ్యభూమి", సీతలూ, సావిత్రులూ పుట్టారని "పుణ్యభూమి" అని అనడంలేదు. ఈ దేశం ఏ కొత్త "దేవుడు" వచ్చినా గుండెలువిప్పి అందులో ప్రతిష్ఠ చేసింది. ఏ కొత్తతరం వచ్చినా చేతులుచాచి ఆహ్వానించింది. కాబట్టి కొత్త సిద్ధాంతాన్ని ఆమోదిస్తుంది. కొత్త కలలు కంటుంది. కొత్త మలుపులు తిరుగుతుంది. కళ్లు తెరుస్తుంది."

కాని అంతకుముందు రచయితలు, కళాకారులు కళ్ళు తెరవాలి గదా.

తెలుగు నవల క్రమంగా విశ్వసాహిత్యం స్థాయిసందుకోగల్గిన విశ్వాసం కలగడానికి రా. వి. శాస్త్రి "రాజు మహిషి" తదువాత, నిస్సందేహంగా వీనాదేవి నవలను పేర్కొనవచ్చు.

చాకదాను సాహిత్యం చారిత్రాలు ఏలుతున్న ఈ రోజులలో ఇటువంటి వాస్తవిక జీవిత చిత్రణగల నవలను అచ్చువేయడానికి సాహసించిన "నవభారత్" ప్రచురణకర్తలను (విజయవాడ-పి. వెం. డి. 7—50) ప్రశంసించక తప్పదు.

—ఎ. బి. కె.

"జీవనతరంగాలు"లో శోభన్‌బాబు, జయశ్రీ

దిగ్విజయంగా నడుస్తున్న "రామరాజ్యం"

రామ విజేతా ఫిలిమ్స్ వారి "రామ రాజ్యం" మొన్న ఉగాదినాడు విడుదల అయింది. ఆంగ్లేటి కారణం జగ్గయ్య, సావిత్రి, రంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, జి. వరలక్ష్మి మొదలైనవారు. హాస్యనటులు రాజబాబు, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, బాలకృష్ణ వగైరాలు. చంద్రమోహన్—రోజారమణి, శరత్‌బాబు—చంద్రకళ జంట నటించిన ఈ చిత్రం ఆంధ్రదేశంలో దిగ్విజయంగా నడుస్తున్నట్టు వార్తలు వచ్చినవని నిర్మాత శ్రీ కె. ఎ. ప్రభాకర్ తెలియజేశారు.

బాపూజీ అంచిన పద్ధతిలో రామరాజ్యంగా వర్ధిల్లుతున్న రామాపురం గ్రామంలో కొన్ని చీకుపుడుగులు బయలుదేరి, రామరాజ్యాన్ని రాక్షస రాజ్యంగా మార్చినప్పుడు, చివరికి మంచి మనసులో మానవత పునర్వికసించి, ఆ రాక్షస రాజ్యమే తిరిగి రామరాజ్యంగా దాసిల్లి, విడుదల చేశారు.



పుష్పాంజలి ప్రొడక్షన్స్‌వారి "చక్రవ్యూహం" ప్రారంభోత్సవంలో దర్శకుడు పి. చిన్నప్పరెడ్డి, కెమెరా స్విచాన్ చేసిన శోభన్‌బాబు

చిత్రసమీక్ష: విక్టోరియా 203

డెనమో ఇంటర్నేషనల్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ కామెడీ హిందీ చిత్రమే "విక్టోరియా 203"

కె. నారాయణ ఈ చిత్రానికి సమర్పకులైన తరువాతనే ప్రేక్షకులను ఆకర్షిస్తున్నది. అతి సహజమైన వాతావరణంలో గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ కథ చిత్రమైన మలుపులు తిరుగుతూ సాగింది. మనుషుల ప్రతిబింబిస్తూ ముగిసినతీరు. కొన్ని సన్నివేశాలను దర్శకుడు శ్రీ దాదూరావు చిత్రీకరించిన విధానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి.

సంగీత పాటలు శ్రీ ఘంటసాల బాణీలు కూర్చిన పాటలలో "రావయ్యా నల్లనయ్యా" "ఎవండి లేతబ్బగ్గల లాయర్‌గారూ!" అన్న పాటలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. మొత్తంమీద రామరాజేశ్ ఫిలిమ్స్ తీస్తున్న చిత్రాలు ఒకవిధాని కంటే మరొకటి మించుగు చేస్తున్నదన్న పేరు సంపాదించాయి. "రామరాజ్యం" చిత్రాన్ని జడ్డీఫిలిమ్స్‌వారు విడుదల చేశారు.

"తాత-మనవడు" యూనిట్‌తో గోష్ఠి

ప్రతాప్‌తార్ ప్రొడక్షన్స్ వారి 'తాత మనవడు' చిత్రం విడుదల సందర్భంలో విజయవాడ హోటల్ నటరాజ్‌లో డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ తారకరామా ఫిలిమ్స్‌వారు ఏర్పాటు చేసిన ప్రతినిధులతో ఒక గోష్ఠి ఏర్పాటు చేశారు.

ఈ గోష్ఠికి నిర్మాత శ్రీ కె. రాఘవ, దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు, సంగీత దర్శకుడు శ్రీ కె. రాఘవేంద్రరావు హాజరైనారు. డిస్ట్రిబ్యూటర్స్ తరఫున శ్రీ ఎమ్. సీతారామారావు ముఖ్యఅతిథులను పరిచయం చేశారు. తారకరామా అడ్వర్టైజర్స్ తరఫున శ్రీ కె. రామకృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథులను పూలమాలాలంకృతులను చేశారు.

తొలిచిత్రంతోనే ఉత్తమ దర్శకుల కోవలో స్థానం సంపాదించిన శ్రీ దాసరి నారాయణరావును అభినందిస్తూ శ్రీయుతులు కుర్ల పాటి సుబ్బారావు, రెంటాల గోపాలకృష్ణ, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, వీరాజీ ప్రసంగించారు.

ఏ కాండి డేట్ ఫర్ ఏ కిల్లింగ్

జాన్ రిచర్డ్ పన్, అనితా ఎక్‌బర్గ్, మ్యూరెల్ మెన్నగు వారితో స్టాన్లీ అడామ్స్ క్రెడ్ స్క్రీన్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఇంగ్లీషు చిత్రం "ఏకాండిడేట్ ఫర్ ఏ కిల్లింగ్"

చిత్రంలో కథ—కథనం బాగున్నాయి. ఇటాలియన్ ఛాయాగ్రహణ నటీనటులు నటించిన ఈ చిత్రంలో సెస్సు విన్నివేళలు చాలా వున్నాయి.

జాన్ రిచర్డ్ పన్ హీరోగా నటించారు. చాలా కాలానికి కనిపించిన అనితా ఎక్‌బర్గ్ నటన బాగుంది.

చిత్రజ్యోతి

"ఒక నారి—వంద తుపాకులు"

వై. వి. రావుతో ఇంటర్వ్యూ

ప్రశ్న: "ఒకనారి-వంద తుపాకులు"—ఈ సినిమా ఎవరు తీస్తున్నారు?

జవాబు: వై. వి. రావు...

ప్రశ్న: క్రయిం చిత్రమా? స్టంట్ చిత్రమా?

జ: మాటికి తొంబయి తొమ్మిది మందికి వై. వి. రావ్ పేరు ఇలాగే తెలుసు. కాని, ఇప్పుడు విడుదలకాబోతున్న "ఒక నారి-వంద తుపాకులు" మాత్రం క్రయిం చిత్రం కాదు. స్టంట్ కొమ్మ అసలే కాదు. ఒకనారి-వందతుపాకులు ఒక వీరవనిత అమరగాథ:...ఆనాడు స్వాతంత్ర్యంకోసం ప్రాణాలు ధారపోసిన ఒక సామాన్య యువతి అసాధారణ గాథే...ఇది..." అన్నారు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ వై. వి. రావ్.

ప్ర: మరి సినిమాస్కోపులో, రంగులలో తీశారు దేనికి?

జ: వైరైటీ కోసం.

ప్రశ్న: అలాంటప్పుడు కొంత స్కోప్‌లోను, మిగతా మామూలుగాను ఎందుకు తీశారు? పూర్తిగా సినిమాస్కోపులోనే తీస్తే బాగుండేదా?

జవాబు: ముందు అలాగే అనుకొన్నాను. కాని, మన ఆంధ్రాలో సినిమాస్కోప్ తియేటరు ఇలా తక్కువ అని తెలిసింది. పోనీ, సినిమాస్కోపులో తీసి, కొన్ని ప్రింట్లు 35 ఎం. ఎం లో ప్రింట్ చేయించవచ్చునని అనుకొన్నాను. కాని, ఇండియా మొత్తంమీద ఎక్కడా అలాంటి ప్రాసెసింగ్ లేదట. టెక్నికలర్‌గా అయితే—అలాంటి ప్రాసెసింగ్ అయ్యేదని తెలిసింది. అందుకే స్టాండర్డ్ మాత్రమే స్కోప్‌కలర్‌లో తీశాను.

ప్రశ్న: మరి ఈ చిత్రం సినిమాస్కోప్ లేని థియేటర్లలో ఎలా ప్రదర్శిస్తారు?

జవాబు: క్లియర్‌గా ఇటు సినిమాస్కోప్‌లోను, అటు 35 ఎం. ఎం. లోను రెండు కెమెరాలతో రెండు సినిమాలు తీసి నట్టే తీశాను.

ప్ర: సినిమాస్కోప్ సినిమాలు ఇది వరకు ఎవరైనా తీశారా?

జ: తెలుగులో ప్రత్యేకంగా తీసిన క్రెడిట్ నాదే అనుకుంటాను. తమిళంలో 'రాజారాణిపోలీ' అనే సినిమా వచ్చింది. హిందీలో 'లీడర్', 'కాశ్మీర్ కా ఫూల్' 'పాకీజా' వచ్చాయి.

ప్ర: సినిమాస్కోప్ చిత్రం మంచి థియేటర్‌లో కెళ్లి తీస్తే బాగుంటుందనుకుంటాను. నిజమేనా?

జ: సినిమాస్కోపేకాదు...ఏ సినిమా అయినా నాబెస్ట్ థియేటర్‌లో తీస్తే బాగుంటుంది. అందుకే స్టాండర్డ్ మాత్రమే స్కోప్‌కలర్‌లో తీశాను.

ప్రశ్న: మరి ఈ చిత్రం సినిమాస్కోప్ లేని థియేటర్లలో ఎలా ప్రదర్శిస్తారు?

జవాబు: క్లియర్‌గా ఇటు సినిమాస్కోప్‌లోను, అటు 35 ఎం. ఎం. లోను రెండు కెమెరాలతో రెండు సినిమాలు తీసినట్టే తీశాను.

ప్ర: సినిమాస్కోప్ సినిమాలు ఇది వరకు ఎవరైనా తీశారా?

జ: తెలుగులో ప్రత్యేకంగా తీసిన క్రెడిట్ నాదే అనుకుంటాను. తమిళంలో 'రాజారాణిపోలీ' అనే సినిమా వచ్చింది. హిందీలో 'లీడర్', 'కాశ్మీర్ కా ఫూల్' 'పాకీజా' వచ్చాయి.

ప్ర: సినిమాస్కోప్ చిత్రం మంచి థియేటర్‌లో కెళ్లి తీస్తే బాగుంటుందనుకుంటాను. నిజమేనా?

జ: సినిమాస్కోపేకాదు...ఏ సినిమా అయినా నాబెస్ట్ థియేటర్‌లో తీస్తే బాగుంటుంది. అందుకే స్టాండర్డ్ మాత్రమే స్కోప్‌కలర్‌లో తీశాను.

"దాస్తాన్"లో షర్మిలా టాగోర్

దాస్తాన్

దిలీప్‌కుమార్ ఏంప్రధానంగా షర్మిలా టాగోర్‌తో నటిస్తూ, జడ్జి గాను, చిత్రకారుడుగాను అస్పష్టమైన పాత్రలను నిర్వహించిన చిత్రం "దాస్తాన్". దర్శక నిర్మాత బి. ఆర్. చోప్రా ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రంలో ప్రేమ్ చోప్రా, మనీ మోహన్‌కృష్ణ, నానాపల్సికర్, జానకీదాసు, బిందు ఇత్యాదులు, జయశ్రీలు కూడా నటించారు.

బి. ఆర్. చోప్రా రచన, అర్జున్ ఉర్ ఇందీవర్ పాటలు, సమీర్ లాహిరీయా పాటలు వ్రాయగా లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు. శ్రీ దుర్గా ఫిలిం ఆర్టిజన్స్‌వారి ద్వారా విజయవాడలో సినిమా రిలీజ్ అవుతోంది. ఇంకా చదవాలంటే ఏప్రిల్ 13 న విడుదల కాబోతున్న చిత్రమిది.

"స్త్రీ" చిత్రం యూనిట్‌తో గోష్ఠి

శ్రీ పురాణపండ వారి "స్త్రీ" చిత్రం విడుదల సందర్భంగా విజయవాడ హోటల్ మహారాణిలో డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ పిలింస్ వారు ఒక గోష్ఠి ఏర్పాటు చేశారు ఈ గోష్ఠికి శ్రీ కోమ్మూరి వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కాట్రుప్రగడ నరసయ్య విజయవాడలో సాంస్కృతిక 'రాష్ట్రకళాకారుల గురించి ఒక నివేదికను సమర్పించారు.

"స్త్రీ" చిత్రంలో పి. పద్మనాభం పి. పద్మిని త్రియుతులు తుర్పాటి సుబ్బారావు, రంగాల గోపాలకృష్ణ చిత్రసమక్షి రావలసిన పాటలను గురించి శ్రీ వి. వి. నరసింహారావు ప్రసంగించారు.

"స్త్రీ" చిత్రం నిర్మాత, దర్శకులు శ్రీ అచ్చాల సూర్యచంద్రరావు, శ్రీ కె. ప్రత్యగాత్మ ఈ గోష్ఠికి హాజరైనారు.

"ప్రేమ పిపాసులు"లో కొత్తనటులు ప్రకాష్, చంద్రకళ

సీతా దొర్ గీతా

దేశంలో ఎలాంటి కళాసేవోత్సవాలు చేయబడుతున్నవి నిర్వహించేవారు హేమమాలిని, దర్శకేంద్ర రూపొందించబడుతూ మున్నగువారితో నిర్మించిన రంగుల చిత్రం విజయవాడ నవరంగ్‌లో సు. కళాశాలలో కళాసేవోత్సవాలు చేసుకొంది.

హిందీచిత్రం తెలుగువారు కళాసేవోత్సవం చేయకోవడం అరుదు. రాజశ్రీ పిక్చర్స్ ఎస్. ఎల్. పి. నెనెస్ శ్రీ మహావీర్ ప్రసాద్ ఈ సంస్థలలో సభికులవారికి తేనీటి విందు (31-3-73) చేశారు.

సమర్పణ అశోక్ శ్రీ భూపాలప్రసాద్ ముఖ్య ఎక్జిక్యూటివ్ రాజా. ఎ. మోహన్‌లు ఎత్రిగా రచయితలను స్వాగతం చెప్పి, అతిథి సంభాషణలు ప్రసంగించారు.

ప్యార్ కా రిస్తా

ముంబాయి. నూతన నటులు సమీర్, పద్మిని, కృష్ణ, విరూప్ రాయ్, బలరాంపాలి, సినిమా మల్కా, జయశ్రీ టి. మాస్టర్ సత్యజిత్, టెలీ దీపాలు, మాస్టర్ కిషోర్, రణధీర్, జానీవాకర్ మున్నగునటీనటులతో గోల్డ్ ఫిలింస్ వారు నిర్మించిన మానవ సంబంధాల మీద ఆధారపడిన చిత్రం "ప్యార్ కా రిస్తా".

ఈ చిత్రానికి కథ సిద్ధార్థ్ మాటలు ముస్తాక్ జమిరీ, పాటలు జావేద్ అదాయాని, ఇంకివారి వ్రాయగా శంకర్ జైకిషన్‌లు సంగీతం సమకూర్చారు. బప్పీలహరి సుల్తాన్ అహమ్మద్.

ఆంధ్రలో చాలమంది ఫిలిం పంపిణీదారులు, ప్రదర్శకులు ఈ చిత్రం కొనుగోలుకు ఆసక్తి చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ఆంధ్రలో ఎక్కడ ప్రదర్శనకు వచ్చినా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నారు.

"బంగారు మనసులు"లో జమున, సత్యనారాయణ

రాశిచక్రం

శుక్ర సూర్య.		శని	కేతు
బుధ	రాశిచక్రం		
కుజ. గురు			
రాహు			

8-4-73 మొదలు 14-4-73 వరకు

గ్రహస్థితి వృషభంలో శని; మిథునంలో కేతువు. ధనుస్సులో రాహువు. మకరంలో కుజ. గురువులు బుధుడు 11వ తేదీ ఉదయం 10 గంటలవరకు కుంభంలో తదువాత మీనం. శుక్రుడు 12వ తేదీ రాత్రి 12 గంటలవరకు మీనంలో తదువాత మేషంలో, సూర్యుడు 13వ తేదీ రాత్రి 7 గంటలవరకు మీనంలో తదువాత మేషంలో, చంద్రుడు వృషభ, మిథున కర్కాటక సింహాలలో,

* * *

పేడుకకగపప్పు సూనెదరలు 10 11 12 తేదీలలో తేజోగా వుంటవి.

మేషం : అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం.

గత నాలుగైదు వారాలకన్నా ఈవారం సంతృప్తికరంగా ఉంటుంది. వరవగా చిక్కులు తగ్గి, జీవితంలో సంతోషానికి దారి ఏర్పడుతుంది. జీవనానికి ప్రధానాధారమైన వృత్తిలో లాభం ఉంటుందనిపించిన చిక్కులు ఎగ్గుతవి. కొత్త వారు సహాయంచేస్తారు. ప్రతిష్ఠ పెరుగుతుంది. ధైర్యంతో వ్యవహారాలు నిర్వహిస్తారు. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. అరిదయిన వస్తువులు ఆసి కొంటారు. శత్రువర్గం తగ్గుతుంది. 11, 12 తేదీలలో విద్యాపరిశ్రమలో విజయం; శుభకార్యాలు.

వృషభం : కృత్తిక, 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1,2పా

ఈ వారం మీకు అంత ప్రోత్సాహకరంగా ఉండదు. శ్రమ మెక్కువ వ్యవహారంగంలో ముఖ్యంగా సహాయంచేయవలసిన వారు సహాయం చేయకుండా యిబ్బందులు కలిగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులను ఎదుర్కోవలసివచ్చినా, యుక్తితో ఓటమిని నిర్వహిస్తారు. మీదు యితరులను సహాయంచేసే సందర్భాలలో చాలా జాగ్రత్తగా ఉండండి. శుభ కార్యాల ప్రయత్నాలు కొంచెం మందముగా కనబడుతవి. కొందరవద్ద 13 14 తేదీలలో ఖర్చు లెక్కువ; అధికారుల వల్ల యిబ్బందులు.

మిథునం : (మృగశిర పా. 4, 5 పున ర్వసు ఆర్ద్ర 1, 2, 3పా

అసమర్థులు మీకు ఎంతమంది అండగా నిలిచినా ఉపయోగంలేదు. ఈ వారం వ్యవహారంగంలో గొప్ప ప్రతికూలతను ఎదుర్కొనవలసివస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో ఇబ్బందులు కనబడవు. రావలసిన డబ్బును క్రమతో రాబట్టుకొనగలుగుతారుగాని, తరిగి వృత్తిలో కొందరగా గౌరవం సంపాదించుకోలేరు. మీకు సహాయం చేసేవారు సహాయం చేయరు కుటుంబంలో చికాకులు తలత్తుతవి 9, 10 తేదీలలో ఉత్సాహవాంతులు: డబ్బు చిక్కులు; అనారోగ్యం.

కర్కాటకం : పునర్వసు పా. మిత్యమి, ఆశ్లేష).

గత అయిదారువారాల కన్నా ఈ వారం కొంతవరకు బాగుంటుంది. సంఘంలో మంచిపేరు సంపాదించుకొంటారు. సమర్థులయినవాడు, మీకు సహాయంగా నిలుస్తారు. లౌకిక వ్యవహారాలలో యీవారం విజయవంతంగా ఉంటుంది. రాజకీయాలలో మీదు గెలుపొందుతారు భూములు, నగలు, వాహనాలు సంపాదించుకొంటారు. ధనాదాయం బాగా సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగస్థులకు విజయం పొందుతారు. 11, 12 తేదీలలో మాటగౌరవం; విందులు వినోదాలు.

సింహం : మఘ, పుబ్బ, ఉత్తర 1 పా

గౌరవ మర్యాదలు పెరుగుతవి కాని, అవసరమయిన యితర సహాయం అందదు. ఈవారం డబ్బు యిబ్బందులెక్కువ. పెద్ద ఆలోచనలు చేస్తారు. ఆ ఆలోచనలు అమలు జరగడానికి అడ్డంకులెక్కువ. రాజకీయాలలో మీకు యీవారం విజయం కనబడదు. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. చిన్నవికాని, పెద్దవికాని వస్తువులు కొనడంలో నష్టాలు వస్తవి. కుటుంబంలో అనారోగ్యం. కలతలు మొదలైన చికాకు లుంటవి. 13, 14తేదీలలో అతిథులతాకిడి; వ్యవహారంలో ఉత్సాహం.

కన్య : ఉత్తర 2, 3, 4 పా. హస్త చిత్త 1, 2 పా.

చాలా ప్రతికూలంగా కనబడుతవి. అన్ని రంగాలలో ఇబ్బందులు తలఎత్తవి. ఆలోచనా మనస్సుకు సంతృప్తి నివ్వదు. ఈ వారం డబ్బుచిక్కులు ఏర్పరించుకోడానికి వీలులేకుండా వుంటవి. కుటుంబంలో మీమీద సానుభూతి తగ్గుతుంది. వృత్తి, వ్యాపారాలలో మీ నుంచి ఏదో ఒకవిధంగా పని సాధించుకొని, లాభం పొందుదామనుకొనేవారే వుంటారేగాని, కొంచెమయినా దయాదాక్షిణ్యం చూపించేవాడుండడు. 12, 13 తేదీలలో అనవసరమయిన తగాదాలు, ఆటంకాలు, వ్యవహారాలలో వ్యతిరేకత.

తుల : చిత్త 3, 4, సా. విశాఖ. 1, 2, 3 పా.

ఈ వారం మీలో కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుంది. అన్ని రంగాలలో పోటీదారులు తలఎత్తుతారు. దానితో మీలో పట్టుదల, ఉత్సాహం వస్తవి. శుభకార్యాలు ఆలోచనలు చాలా వరకు అనుకూలమవుతవి. కోర్టు వ్యవహారాలలో ఈ వారం మొదట ప్రతికూలత కనబడినా, వారం రెండవ సగంలో చిక్కులు తొలగుతవి. ఆరోగ్యం విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపడం అవసరం. విద్యాపరిశ్రమలో విమ్నాలుంటున్నా, మొత్తంమీద ఫలితం బాగుంటుంది. 9, 10 తేదీలలో వృత్తి, వ్యాపారాలలో లాభం, ఉద్యోగంలో స్థానం మార్పు.

వృశ్చికం : విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ

మాట్లాడడంలో చాలాజాగ్రత్త అవసరం. పనులు సాధించుకోవలసివున్నా మీ మాటలో ఇతరులు తప్పుపడకూడదు. ఈ వారం మీతో లేనాదేనాలు పెట్టుకొని ఉన్నవారు, మీనుంచి బాకాలు కనబడితే, వేదీలు పెట్టుకోడానికి సిద్ధంగా ఉంటారు. కుటుంబంలో సరళ, డబ్బు, ఆస్తిగురించి తగాదాలు తలఎత్తుతవి. ఆరోగ్యంలో చిక్కులు తలఎత్తుతవి. ఉద్యోగంలో శ్రమపడి మార్చులు వస్తవి. 8, 9 తేదీలలో దొంగలతో తగాదాలు; ఆస్తి వస్తువులు, ఎరువులు కొనడం.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.

మీదు నేర్పుతోను, పట్టుదలతోను మాట్లాడి, స్వజనాన్ని ఒప్పించి, ముఖ్యమయిన కార్యకలాపాలను మంచిదారికి మళ్ళిస్తారు శుభకార్యాల ఆలోచనలలో జాగ్రత్త అవసరం. వ్యవహార విషయాలలో ఈ వారం అనుకూలత కనబడదు. ఈ సంబంధమయిన పనులు మొందిపోయినవి. వృత్తి వ్యాపారాలలో మీదు ఎదురుచూచినంత అనుకూలత కనబడదు. ఆత్మగౌరవాన్ని కాపాడుకొనడం ముఖ్యం. బుద్ధిబలంలో వున్న కాంతిని మాటలలో కూడా చూపించాలి. 9, 10 తేదీలలో అసంతృప్తి; ధనవస్త్రం, బంధువిరోధం.

మకరం : ఉత్తరాషాఢ 2, 3, 4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

ఆస్తి సంపాదించగలుగుతారు. కుటుంబంలో గతవారంకన్నా సంతోషవాతావరణం కనబడుతుంది. బంధుమిత్రులు తగినంత సహాయం చేస్తారు. ఈ వారం డబ్బు ఇబ్బంది లేకపోతవి. అయినా, జాగ్రత్తతో ఆ ఇబ్బందులను తప్పించుకొనగలుగుతారు. ఈవారం మధ్యలో నలుబాధనాలు మొదలైనవి సంపాదించుకొంటారు. వ్యవహారాలలో అప్రయత్నంగా విజయం కలుగుతుంది. ఉద్యోగంలో ప్రతిబంధకాలుంటున్నా, ప్రశ్నకి వస్తారు. 13, 14 తేదీలలో నిరుత్సాహకరమయిన సంఘటనలు, అధికారులతో సమావేశం.

మకరం : ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.

పరిశ్రమతో, సహనంతో, అభిమానంతో పాటుపడి, వృత్తి, ఉద్యోగాలలో మంచి స్థితి సంపాదించుకొంటారు. వ్యవహారపు ఆలోచనలలో చాలా రహస్యంగా వుండడం అవసరం. దైవార్చన, ఇతరుల చేతులలో చిక్కివున్న ఆస్తి, డబ్బు మొదలైనవానిని వ్యవహారపు రంగంతో రాబట్టుకొంటారు. సంఘంలోని గౌరవాలకోసం తాపత్రయపడవద్దు; చిక్కులు వస్తవ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ఆర్ & బి) డిపార్టుమెంటు
ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆర్ & బి. ఎన్. హెచ్. సర్కిలు, గుంటూరు-4

ఆర్సీ. నెం. 306/70-4/D1 Dt. 23-3-1973

చిట్ టెండరు నోటీసు నెం. 13/72-73

తేదీ 9-12-1972 కు సవరణ నెం. 2

1. పైన తెల్పిన చిట్ టెండరు నోటీసుకు దిగువ తెలియపర్చబడిన మార్పులు చేయబడినవి.
2. దిగువ తెలియపర్చబడిన పనికి టెండర్లు 15-2-1973 తేదీనాడు లేక 27-4-1973 తేదీ గం. 3-00 ల వరకు తీసుకోబడును.

పనియొక్క పేరు : మద్రాస్-కలకత్తారోడ్ కి.మీ.35.70నుండి.46.10(మైల్.290/0 నుండి 296/4 వరకు) వరకు గల ప్రస్తుతం వున్న డబుల్ లేన్ కారేజి వే గట్టిపరచడం-మిగతా పనికొరకు మెటీరియల్స్ కలపన్.

3. టెండర్లు అదేరోజు 27-4-1973 తేదీ మధ్యాహ్నం గం. 3-30లకు తెరవబడును.
4. టెండరు షెడ్యూళ్ళు సప్లయికొరకు దరఖాస్తులు 17-4-1973 తేదీ సాయంత్రం గం. 5-00ల వరకు తీసుకోబడును.
5. టెండరు షెడ్యూళ్లు 19-4-1973 నుండి 23-4-73 వరకు ఇవ్వబడును.
6. ఇతర షరతులలో మార్పులేదు.

(సం) జి.సి. వెంకటేశ్వరరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.)

తెనాలి మునిసిపాలిటీ
టెండరు నోటీసు

తెనాలి మునిసిపాలిటీలో ఈ దిగువ పనిచేయుటకు అనుభవము గల రిజిస్టర్డు కాంట్రాక్టర్లు, పి. డబ్ల్యు. ఆర్. అండ్ బి., మరియు జిల్లా పరిషత్ వగైరాలవద్దనుండి సీల్డు టెండర్లు విస్తృత పారములలో మునిసిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని ది. 23-4-73 సోమవారం సాయంత్రము 4.00ల వరకు స్వీకరింపబడును. టెండర్లు అదేరోజు సాయంత్రం 4.30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు ఆఫీసు మునిసిపల్ ట్రెజరీలోగాని, మునిస్యూడ్యుద్వారాగాని చెల్లించి ది. 10-4-73 నుండి ది. 21-4-73 వరకు పొందవచ్చును. సరుకు సొమ్ము వాపసు ఇవ్వబడదు.

దరావతు సొమ్ము 23-4-73 తేదీ సాయంత్రం 3.00 లోపు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి రసీదు జతపరచి టెండరు దరఖాస్తు పెట్టవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు	టెండరు ఫారం	డిపాజిట్టు	పనిని పూర్తి చేయు కాల పరిమితి
1.	యస్. పి. ఆర్. యస్. యం. మునిసిపల్ హైస్కూలులో యాడ్ బెస్టాసు షీటు రూపు షెడ్డు నిర్మించుట.	రు. 12 000	రు. 3/-	రు. 300/-	2 నెలలు

సం॥ కె. కోటేశ్వరరావు,
కమిషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు.

సవరణ నెం. 131M
తేదీ 28-3-1973

వివరం: ఈ ఆఫీసు నెం. 4358-M తేదీ 2-12-1972 వలన జారీచేసిన టెండరు నోటీసు - మూడవ సవరణకు సంబంధించి.

రిఫరెన్స్: 1. ఈ ఆఫీసు చిట్ టెండరు నోటీసు నెం. 4358-M/2-12-1972
2. ఈ ఆఫీసు సవరణ నెం. 2-M తేదీ 1-1-1973.
3. ఈ ఆఫీసు సవరణ నెం. 62-M తేదీ 2-2-1973.

ఈ ఆఫీసు నెం. 62-M తేదీ 2-2-1973లో జారీచేసిన మార్పులకు తమవారి సవరణలు దిగువ ఇవ్వబడినవి:

వ.నెం.	అయిటం నెం.	లోగడ ఇవ్వబడినది	ఇపుడు మరుపుకోవలసినవి
1.	టెండరు షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ	3-3-1973	7-5-1973
2.	ఏ తేదీ నుండి టెండరు షెడ్యూళ్ళు సప్లయి చేయబడేది	7-2-1973 నుండి	9-5-1973 నుండి
		9-3-1973 వరకు	11-5-1973 వరకు
3.	టెండర్లు తీసుకొనే (తెరచే) తేదీ	12-3-1973 తేది మధ్యాహ్నం గం. 3.00 లు	16-5-1973 తేదీ మధ్యాహ్నం గం. 3.00 లు

ఇతర వివరములలో మార్పు లేదు.

టి. నబీసాహెబ్
సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి..
టి. బి. పి., హెచ్. పి. సర్కిల్, అనంతపురం.

తెనాలి మునిసిపాలిటీ ప్రకటన

తెనాలి మునిసిపాలిటీ 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టం 81 వ సెక్షను క్రింద నోటీసు.

తెనాలి మునిసిపల్ కౌన్సిలువారు ది 10-10-72 తేదీగల 436 తీర్మానంలో 1-4-1973 నుండి 1965 ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము 114 సెక్షన్ క్రింద మునిసిపల్ హద్దులలో ప్రకటనపై విధించిన దాన్లలో పడు ప్రకటనలపై సాలుకు ఎన్నులు విధించుటకు తీర్మానించి యున్నారు.

పడు తీర్మానముప్రకారం 2.14-11-72తేదీగల 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో సదరు తీర్మానము సాలుకు చెల్లించవలసిన రేట్లను ప్రకటించి ప్రజలనుండి ఎటువంటివైన అభ్యంతరములుగాని. సూచనలుగాని. పున్నచో వారి తెలియపర్చవలసినదిగా కోరబడినది. పడు తీర్మానమునకు ఎట్టి విరుద్ధమైన అభ్యంతరములుగాని. సూచనలుగాని వచ్చి యుండలేదు. తెనాలి మునిసిపల్ కౌన్సిలువారు ది. 20-12-72వతేదీగల 559 తీర్మానములో 10-10-72వ తేదీగల 436 తీర్మానములో కలపబడిన ఎన్నురేట్లను భాయివరచినయున్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు ది. 31-3-73 తేదీగల జి. ఓ. ఎం. ఎస్. నెం. 138 యం.ఎ. గల ఉత్తర్వులో పడుచేట్లను ఆమోదించియున్నారు.

కనుక ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయుటమేమనగా తెనాలి పురపాలక సంఘ పరిహద్దులలోగల అన్ని ప్రకటనలపైనగా మరియు అన్ని సినిమా హాలులలోని ప్రకటనలపైనగా స్లైడ్స్, పాట్సు మొదలగు వాటిపైనగా, అడ్వర్టైజ్‌మెంటు పన్ను ది. 1-4-1973 నుండి. 20-12-72 తేదీగల 559 తీర్మానములో భాయివరచిన రేట్లు ప్రకారము, అమలులోనికి వచ్చునని తెలియ జేయుచున్నది.

(సం) కె. కోటేశ్వరరావు.
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,
తెనాలి మునిసిపాలిటీ.

తెనాలి
ది. 5.4.73

"మున్సిపల్ ఎన్నికలు వెంటనే జరపాలి"

రాష్ట్ర ప్రజాపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి ఏప్రిల్ 7— రాష్ట్ర ప్రజాపార్టీ కార్యవర్గం నిన్న ఇక్కడ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన సమావేశమై ఆంధ్రోద్యమంలో అసువులు బాసిన అమర వీరులకు జోహారులర్పించాడు. ప్రత్యేక ఆంధ్రోద్యమంలో పాల్గొన్న ప్రత్యేకించి విద్యార్థులను. ఎస్.టి.టి. లను. వ్యాయామాధ్యాపకులను. డాక్టర్లను. కార్మిక మహిళా సంఘాల సభ్యులను అభినందించాడు. పరిస్థితిలో కనీసనీ ఎదుగని స్థాయికి ఉద్యమాన్ని తీసుకువెళ్ళినందుకు కొనియాడాడు.

జై ఆంధ్ర పదవుల లక్ష్యాలను కార్యవర్గం హృదయపూర్వకంగా అమోదించింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోరే వారందరూ జై ఆంధ్ర యునైటెడ్ ఫ్రంటులో చేరి, త్వరితంగా ప్రత్యేకాంధ్ర సాధనకు దానిని పటిష్టం చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఉద్యోగుల సమ్మె కాలాన్ని వేతనంతో కూడిన ప్రత్యేక సెలవుగా పరిగణించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

క్యూం చేయకుండా రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు వెంటనే జరపాలని కార్యవర్గం కోరింది. అందువల్ల, ప్రజలు, తమ భావాలకు అనుగుణమైన ప్రతినిధులను ఎన్నుకొనడానికి వీలుకలుగుతుందని వివరించింది.

జై ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సారిధ్య సంఘం

జై ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సారిధ్యసంఘం గతరాత్రి ఇక్కడ వారం సత్రంలో అధ్యక్ష వర్గసభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన సమావేశమైంది.

ఆ సమావేశంలో త్రియుతులు గొతులన్నవి. జి. సి. కొండయ్య. సుందర సత్యనారాయణ. డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు. కొమరగిరి కృష్ణమోహనరావు. తుమ్మల చౌదరి. ఎం. వి. ఎస్. సుబ్బరాజు. ఎం. వి. రామమూర్తి. జాగర్లమూడి చంద్రమౌళి. బి. రత్న సభాపతి. పి. వి. ఎస్. రాజు. ఎం.వి. శాస్త్రికూడా పాల్గొన్నారు.

విజయనగరంలో కోర్టులకు లాయర్లు హాజరు

విజయనగరం. ఏప్రిల్ 7— నిన్న ఉదయంనుంచి ఇక్కడ లాయర్లు కోర్టులకు హాజరవుతున్నారు.

పిలేకడలు కోర్టులన్నీ చూడగా లాయర్లతో నందడిగా కనిపించాయి.

ఉదయం 11 గంటలనుంచి సబ్జడ్జి శ్రీ కె. పద్మనాభ గౌడ్ కేసులు విచారిస్తున్నారు.

గురువారంనాడు మెడికల్ రిప్రజంటేటివ్స్ సంఘం సమావేశం జరిగింది.

నమస్కరం మందులు మార్కెట్‌లోకి రాకుండా చూడాలని శ్రీ పద్మనాభ గౌడ్ సలహా యిచ్చారు.

(5 వ పేజీ తరువాయి)

నని. మొదట పిల్లలచేత పూజ జరిగింది. కొంచెంసేపటికి స్టేజిపై గజేంద్రవినపడింది. మనిషి కనబడిన. ఒక క్షణంలో ఒక దారికారం. అలంకారంలో రంగవూజకు తగిన ముద్రలో. పుష్పాంజలిచే విలంబ్రద్ధ. చేతిలో పూలు ప్రేక్షకుల మీదికి జల్లి నృత్యం ప్రారంభించింది. అదారిక చిరంజీవి కౌసల్య. రాధారెడ్డి సోదరి. అంత చిన్న వయసులో నే నాట్యకళా ప్రతిభిగా సామాజికులను రంజింపజేస్తూ నాట్యంచేసి నమస్కార ముద్రలో రంగ నిష్క్రమణ చేసింది. కళా రంగంలో ఈమెకు చాలా భవిష్యత్తు వున్నది.

తరువాత రాజారెడ్డి తరంగనాట్యం. ఆహార్యంలోను. అభినయంలోను. పద విన్యాసంలోను చాలా నేర్పు ప్రదర్శించాడు. తిల్లానాలో పిల్లెపు అంచులపై నిలబడి మృదంగ వాద్యానికి అనుకూలంగా చేసిన నాట్యం ప్రేక్షకులను నిశ్చేష్టులను చేసింది.

రాధ వసంతసేనగా వేదికమీదికి ప్రవేశించింది "ఇతనోయమ్మ" అనే పదాభినయంలో సర్వాంగ సుందరంగా నాట్య ప్రదర్శన చేసింది. "హుంతి నోయమ్మా" అన్నపదం పాడుతూ జరిపిన విశేషభంగిమ ఇప్పటికీ కళ్ళకు కట్టినట్టుంది రూపలావణ్యం. గుడువులు వెర్చిన విద్యాసౌష్ఠవం ఈమెలో మూర్తీభవించినది. "ఇంతనోయమ్మ" అనే పదంలో ఈమెచేసిన అభినయం వసంతసేన ప్రేక్షకులకు ప్రదర్శించిన "పిజటింగు కార్డు" అని "హంమూన్‌కాల్ స్లిప్" చేసిన ప్రకంప ఇప్పుడు గుర్తుకువస్తున్నవి. ఢిల్లీలో జరిగిన "ఆసియా '72"లో కూడా ఈ దంపతులు నాట్యప్రదర్శనలు ఇచ్చారు తరువాత ఎరు "కుచిపుడి" వెళ్ళారు. ప్రస్తుతం వీరు ఇంద్రజాల్ రెహమాన్‌తో అమెరికాలో పర్యటిస్తున్నారు.

ఈ ప్రదర్శన ఒక గంటపైగా జరిగింది. సుందరీశంకరం గానం. జయరామారావు తాళం. శ్రీనివాసన్ ఫ్లూట్. సుబ్రహ్మణ్యం మృదంగం ప్రధాన వస్తు పోషకులుగా జరిపారు. భారతీయ సంస్కృతిలోని నాట్య సంప్రదాయం. అందులోను కూచిపూడి కళా విశేషం ఈ దేశకళా మంది రాలలోను. విదేశ హృదయాలాలలోను కాళ్ళ తంగా నిలనిపోయేటట్టు ఈ ప్రదర్శనలు జరిగినవి. ఈ రెండుదేశాల అనుబంధాలను. స్నేహసంబంధాలను ఈ ప్రదర్శనలు దృఢతరంచేసినవనటంలో అతిశయోక్తిలేదు వీరి రాకకు అవకాశం కల్పించిన భారత ప్రభుత్వం, అతిథి మర్యాదలు జరిపిన ఈదేశ ప్రభుత్వం అభినందనీయులు.

పశ్చిమ గోదావరి జిల్లా చెరుపువాడలో జరి అధికోత్పత్తి కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ ఎస్. వి. ఎస్. శాస్త్రి రైతుల ప్రశ్నలకు సమాధానాలిస్తున్న దృశ్యం (వ్యాసం రెండవ పేజీలో)

పరిశ్రమలలో కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

చట్టబద్ధమైన చర్యలను అమలుజరపాలని కేంద్ర ఉపమంత్రి శ్రీ వెంకటస్వామి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. ఏప్రిల్ 7— పారిశ్రామిక కార్మికుల భద్రత విషయంలో చట్టబద్ధ నిబంధనలను సమర్థంగా అమలు జరపాలని కేంద్ర కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి నేడు కోరారు. ఆ చర్యలను సమర్థంగా అమలు జరపడానికి పారిశ్రామికులు, కార్మికులమధ్య సహకారం అవసరమని. పారిశ్రామిక భద్రతకు వారిలో మరింత చైతన్యం అవసరమని ఆయన చెప్పారు.

పారిశ్రామిక కార్మికుల ఆరోగ్య భద్రత వ్యవహారాల జాతీయ సంస్థ రజతోత్సవ సభలో ప్రసంగిస్తూ శ్రీ వెంకటస్వామి ఈ విషయం చెప్పారు.

పరిశ్రమలలో జరుగుతున్న ప్రమాదాలు. కొంతమంది విమర్శిస్తున్నంత ఎక్కువగా లేకపోయినప్పటికీ. ఎత్త ఒక్కటి దృష్టిని ఆకర్షించేంతగా జరుగుతున్నయని మంత్రి చెప్పారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభకు గవర్నర్ సంహోదారు శ్రీ హెచ్. సి. సరిన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ మహాసభ ఇక్కడ జూబిలీ హాలులో జరుగుతున్నది. కార్మికుల ఆరోగ్య భద్రతకు దేశంలో ప్రాధాన్యం ఇవ్వవలసిందని శ్రీ సరిన్ విచారం వ్యక్తంచేశారు. కార్మికుల ఆరోగ్య భద్రతా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని. ఇందుకు యజమానులు. కార్మికులు విరాళాలు ఇవ్వాలని. ప్రభుత్వంకూడా విరాళం ఇవ్వాలని అయన సూచించారు.

సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ జి. సి. కొఠారి మాట్లాడుతూ. దేశంలోని ప్రస్తుత నాయకత్వం కొత్తదృక్పథం కలిగిందని. దాని పరిణామం మొత్తం ఆర్థిక విధాన పేద. వెనుకబడినవారి సంక్షేమానికి ఉపయోగపడే విధంగా చేయటం జరిగిందని చెప్పారు. అందువల్ల వైద్య వృత్తిలో వున్న వారు సమాజానికి దూరంగా ఉండలేరని. వైద్య సర్వీసులు. ఆరోగ్య భద్రతల అవగాహనలో పాల్గొనాలని. సాంఘిక. ఆర్థిక దృక్పథాలు అనుగుణంగా అది వుండాలని అయన చెప్పారు.

ప్రతివైద్య కళాశాలలోను. విశ్వవిద్యాలయంలోను వృత్తిని సంబంధించిన జబ్బులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని డాక్టర్ కొఠారి సూచించారు.

వైద్య విద్యార్థుల కోర్సులో వృత్తిని సంబంధించిన రోగాల అధ్యయనం జరిపేలా చేస్తాలని అయన సూచించారు.

శ్రీ సరిన్ తమ ప్రారంభోపన్యాసంలో. అభివృద్ధి చెందిన దేశాలలో అనుసరించిన చర్యలను అనుకరించవలదని హెచ్చరించారు.

కార్మికుల జీవితభద్రతకు ప్రయోజనాలకు ఒక్కొక్కప్పుడు కార్మికులే కాకుండా యజమానులుకూడా దుర్వినియోగం చేస్తున్నారని అయన అన్నారు. అయినప్పటికీ, ఆ పథకాన్ని కార్మికుల కంటుంబాలు. పోలీసు తోటలవంటి ఇతర పరిశ్రమలకుకూడా విస్తరించవలేయాలని అయన చెప్పారు.

కార్మికుల ఆరోగ్య భద్రతా సమస్య. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లకు మాత్రమే సంబంధించినదికాదని. అది వైద్య సమస్య అని. అందువల్ల వైద్య వృత్తిలో వున్నవారు. సంఘ సేవకులు పాల్గొనవలసి వుందని శ్రీ సరిన్ చెప్పారు.

అసోసియేషన్ ప్రదర్శించిన సూపెనీస్‌ను కేంద్రమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ఆవిష్కరించారు.

1956 లో మొత్తం 128.000 ప్రమాదాలు జరిగితే, 1971 నాటికి 3.20.000 కు పెరిగాయని శ్రీ వెంకటస్వామి చెప్పారు.

కార్మికుల ప్రయోజనాలకోసం స్వాతంత్ర్యానంతరం తరువాత ప్రభుత్వం చేసిన కనీస చట్టాలను గురించి వివరించారు.

ప్రస్తుతం పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులలో ఎక్కువ మందికి పనిముట్లను ఉపయోగించే విధానం తెలియనందున. ఫ్యాక్టరీలలో కార్మికులు గాయపడుతున్నారని అ విధంగా గాయపడిన వారి సంఖ్య 1970 లో దాదాపు 52 వేల వరకు ఉందని అయన చెప్పారు. ఈ అగాధాన్ని పూడ్చవలసిన బాధ్యత విషయం మీద వుందని. ఈ లోపం వున్నంతకాలం ప్రమాదాలు జరుగుతూ వుంటాయని మంత్రి చెప్పారు.

శాలువా అహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. లాల్ స్వాగతం చెప్పారు. కన్వీనర్ డాక్టర్ బి. ప్రభాకరరావు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి. ప్రధాని. ఇతర ప్రముఖులవద్ద నుంచి వచ్చిన సందేశాలను చదివారు.

రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. సి. ముఖర్జీ స్వాగతం చెప్పారు.

సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ కె. నరసింహరాజు వందన సమర్పణ చేశారు.

బంగారం ధర పెరుగుదల

బొంబాయి. ఏప్రిల్ 7— బంగారం ధరలు ఇవివర కెన్నడూ పెరగనంతటి హెచ్చుస్థాయిలో నిన్న ఇక్కడ పెరిగాయి. పదిగ్రాముల బంగారం ధర 291 రూపాయలకు పెరిగింది. పదిహేను రోజుల క్రితం పదిగ్రాముల బంగారం ధర 264 రూపాయలు వుంది.

కె. కొత్తపాలెంలో సమైక్యతా సభ

శ్రీ ఎం. వి. కృష్ణారావుపై పెద్ద డిటెగింపు

అవనిగడ్డ. ఏప్రిల్ 7— ఈ సమయంలో ప్రాంతీయ భాషా సమస్యలతో పరిపాలన మధ్యే పనిచేయలు ఏర్పడకుండా విధారకరమని కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామంలో ఆగాది నాడు జరిగిన పెద్దబహిరంగసభలో మాజీ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అన్నారు.

శ్రీ కృష్ణారావును 13 ఎన్ల జతలతో పూదిన రతంపిన కూర్చుడబెట్టి బొబ్బర్లింక. కొక్కిలిగడ్డ. కొత్తపాలెంలో మూడు రోజుల డిటెగింపు చేశారు.

సభకు సందాదుల్ స్పీకర్ శ్రీ మర్రి శ్రీరాములు అధ్యక్షత వహించారు.

సమితి మాజీ అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ పేదవారకు శ్రీ మండలి వెంకటకృష్ణారావు చేసినసేవలను కొనియాడారు.

శాసనసభ్యులు శ్రీ కసుమూరు పోచేశ్వరరావు ప్రజాస్వామ్యంలో ప్రతివారు పాటుపడే హక్కున్నదని. పేర్పాటువాదులు ప్రజాస్వామ్యాన్ని పట్టుపట్టి అలాచకాలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

రిక్షా కార్మికుల సంఘం

అవనిగడ్డ. ఏప్రిల్ 7— మాజీ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అవనిగడ్డ రిక్షా కార్మికుల యూనియన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

రిక్షా కార్మికులు గాంధి క్షేత్రంలో సమావేశమై శ్రీ మర్రిపూడి కృష్ణమూర్తి అధ్యక్షులుగా కార్మికుల యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు.

వ్యాగన్ల కొరతవల్ల ఎరువులరవాణాలో జాప్యం

ఆహారధాన్యాల సరఫరాకు కూడా ఆటంకం కలిగినట్టు ఆగ్నేయ రైల్వే వర్గాల ప్రకటన

శ్రీకాకుళం, ఏప్రిల్ 9

విజయవాడ

ఉ॥ 7.20 వార్తావ్యాఖ్య. 7.30 సంస్కృత పరిచయం. 7.40 ప్రాంతీయ వార్తలు. మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.40 మన పరిశ్రమలు-ఉద్యోగావకాశాలు. ప్రసంగం: ప్రభాకరరావు. 1.30 లక్ష్మీ శంకర్. విశ్వనాదేవి. సా॥ 5.30 కళాంతలా అనందరావు. 7.15 విమ్మ. ఇలాయి తొలలో పేసవి పొంగుపులు: పి శేషారావుతో పరిచయం. 7.45 సంగీత కచేరి కార్యక్రమం - సమర్పణ: శ్రీరంగనాథ్. కృష్ణం. 8.15 శ్రీరామరామం. 8.45 యువ భారతి.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని-రామాయణ కథాగానం. 6.40 సూక్తిముక్తావళి: కె.వి.ఆర్. సంబేదరావు. 7.15 సంస్కృత పరిచయం. కాళిదాసు కుమారసంభవం-పంచమ సర్గ: శేషమంతల సరసింహశాస్త్రి. 7.30 ఈ పాట నేర్చుకుందాం. 7.40 ప్రాంతీయ వార్తలు. 7.45 చిత్రసీమ. 8.20 డి.పరోజ: హెచ్. హెచ్. కృష్ణన్: మృదంగం. మ॥ 1.10 చిత్రసీమ. 1.30 కె. రాజామణి. సా॥ 7.45 మీరు కోరిన పాటలు. 9.15 పమ్మెల్ల భారతి. 9.45 రసమయి. 10.00 డి. పరోజ.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 వి. రాగిణి: వీణ. 7.50 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. 8.10 ఎం. వెంకటసుబ్బలక్ష్మి: వీణ. మ॥ 1.45 అమీర్ హుస్సేన్‌ఖాన్: తబ్లా. మాధవ్‌రావ్ అల్కూటేకర్: వయలిన్. సా॥ 5.30 ఎస్. అందాల్: వీణా. 7.05 టి. ఎస్. గాయత్రి. 8.25 గింగూదాయి అంగ్లో: 4.13 అజల సమీక్ష. 9.15 స్వాతి కైట్.

కరీంనగర్ ప్రధాని ముజిబుర్ రహమాన్ వ్యక్తిగత విమానానికి నాటౌట్ యూనియన్ రెండు ఇంజన్ల జెట్ విమానాన్ని. ఒక హెలికాప్టర్‌ను బహుకరించినట్టు ఢాకా వార్త.

జకరవరాక్ రాక్‌గుడు. 8.35 పార్లమెంటులో నేను.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 సంగీతామృతం - టి. కొడియమ్మ: వయలిన్. 8.20 ఎస్. ఆర్. కార్తస్కందన్. మ॥ 12.50 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి. 1.30 వి. గంగాధరం: వీణ: నారాయణరావు. 2.30 చెంబై వైద్యనాథ్ భాగవతార్. సా॥ 6.15 పాల్ఘాట్ కె. వి. నారాయణస్వామి.

మద్రాస్ — బి

ఉ॥ 7.15 పాల్ఘాట్ సంగీతం. సా॥ 4.13 అజల సమీక్ష. 9.15 స్వాతి కైట్.

తరవు నివారణలో యువకుల తోడ్పాటు

అఖిల భారత పథకానికి శ్రీకాకుళంజిల్లా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం. ఏప్రిల్ 5— పెద్ద విపత్తు నివారణకై యువకుల శక్తిని ఉపయోగించే పీమితం ప్రభుత్వం అఖిలభారత స్థాయిలో పరిశీలించి అమలుపర్చడానికి శ్రీకాకుళం జిల్లాను ఎన్నిక చేసినట్టు కలెక్టరు శ్రీ పుట్టా పోతిమనాయుడు ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లా క్రీడామండలి ఆధ్వర్యాన స్థానిక కాకాని మైదానంలో యువజన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించే సభకు అధ్యక్షత వహిస్తూ అలా అన్నారు

వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు ఆసక్తికరమైన ఈ పథకం శ్రీకాకుళం జిల్లాకు లభించింది. ఈ పథకం క్రింద విద్యార్థులు. యువకులు పరివార గ్రామాలకు వెడతారని. పిల్లాడాత్మక కార్యక్రమాలు చేపడతారని అన్నారు.

ప్రభుత్వం ఈ కార్యక్రమాలకు విడుదల సమకూర్చుతుందనీ; యువకులు. విద్యార్థులకు కార్యక్రమాలను విస్తరిస్తుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు జిల్లాలో (డాబరీ) పథకం శిబిరాన్ని ప్రారంభించారు.

జనసంఖ్య అమితంగావున్న మన దేశం ఇటీవల ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకమైనా పొందలేకపోవడం విచారకరమని అన్నారు.

అభివృద్ధి చెందిన యువకులను ఎన్నికచేయకపోవటంకేకణ గరవడానికి కష్టపడి ఏర్పాటుచేసుకొనలేకపోయినామని. దీనికి తగినట్టు పాడి కాహారంకూడా కొరతగా వేస్తున్నదని. మీ తిండి మీద మన జీవితంలో క్రీడలు ఒక భాగం కాలేదని శ్రీ ప్రభాకరరావు అన్నారు.

శ్రీయుతులు టి.ఎస్. శాస్త్రి. ఆర్.టి.ఎస్. పటులు. పి సూర్యనారాయణ ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ గావించారు.

శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి

హైదరాబాద్. ఏప్రిల్ 7— విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి. ఉపాధిలేనిన సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు.

విద్యావ్యవహారాల పరిశీలకులు. విద్యాశాఖ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ విద్యాశాఖ కార్యదర్శిగా పనిచేస్తారు.

విశాఖ పోర్టు ట్రస్టు కొత్త చైర్మన్

విశాఖపట్నం. ఏప్రిల్ 7—ఆల్ ఇండియా రేడియో డిప్యూటీ డైరెక్టరు జనరల్ శ్రీ టి. కె. రావు విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ పదవిలో ఆయన మూడేళ్ళు పనిచేస్తారు.

గత జనవరిలో శ్రీ హెచ్. సాంబమూర్తి రిటైరయిన తర్వాత ఆ పదవిలో శ్రీ రావు నియమితులయ్యారు.

ఆయన వాణిజ్యలో చేరడానికిముందు శ్రీ రావు హైదరాబాద్‌లో పబ్లిక్ రిపోర్టు మేనేజింగ్ డైరెక్టరు, సమాచార, ప్రచారశాఖ డైరెక్టరుగా కూడా పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

[illegible]

రాజమండ్రి [illegible] ఏప్రిల్ [illegible] 1973 మధ్యాహ్నం [illegible] 30-4-73 మధ్యాహ్నం [illegible] పాలకులు [illegible] రాజమండ్రి నందు [illegible] (1000) మీటరు [illegible] కిలోమీటరు [illegible] 30-4-73 మధ్యాహ్నం [illegible] పాలకులు [illegible] రాజమండ్రి నందు [illegible] ఆఫీస్ వారిచేనూ వారి అధీనములోని [illegible] వారిచేగాని [illegible] తీసుకొనబడును. [illegible]

[illegible] పూర్తి [illegible] పనిచేయవలసి వుంటుంది. హెచ్చు పాడినవారు వారి [illegible] పనిని [illegible] వారిచేగాని 1/10 వ వంతు [illegible] అందించి 7 రోజులలోగా మిగిలిన [illegible] మరియు మా [illegible] చెల్లించి [illegible] చేయవలెను.

ఇతర షరతులు ఏమైనా జిల్లా వారు ఆఫీసర్, నామిల్లు డివిజన్, రాజమండ్రి వుంతి [illegible] వచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
నామిల్లు డివిజన్,
రాజమండ్రి.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకమునకు వారీలు

[illegible] ఇంటి దగ్గిరలో మరియు 10 అడుగుల కెపాసిటీ మంచి పర్సింగ్‌కండిషన్‌లోవున్నవి.

రెండు : 1972 మోడల్ డాడ్జ్ లేక ఫార్జా

రెండు : [illegible] పరిస్థితిలో [illegible] ఎర్నాకులం 1971 మోడల్ ఫార్జా.

సంప్రదించండి: [illegible] కుంటుంబ రావు, కంట్రాక్టరు, కొండమూడివారిపేట నూర్నారావుపేట, [illegible] ఫోను 74313

టెండరు నోటీసు

కొండవరం గ్రామ పంచాయతీ

Rec No. 6/73 ది. 7.4.73

క్రింద [illegible] కొండవరం గ్రామ పంచాయతీ ఈ దిగువ పర్చిన పనికి టెండర్లు పిలువబడుచున్నవి. 22.4.73 న సాయంత్రం 5 గం. వరకు టెండరు గ్రామ పంచాయతీ ఆఫీసులో సర్పంచ్‌గారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని తీసుకొనబడును. పనిని టెండర్లు ఆహ్వానించి వారిచేగాని తీసుకొనబడును. [illegible] టెండరు ఫారం [illegible] రూ. 5/- లు చొప్పున చెల్లించి పనిని [illegible] టెండరు ఫారమును తీసుకొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

పనివివరం: [illegible]

ఎస్టిమేటు మొత్తం: రూ. 1550/-లు.

ఇట్లు పనిని పెంకయ్య సర్పంచ్,
కొండవరం గ్రామపంచాయతి,
పేరేచర్ల, కృష్ణాజిల్లా.

శ్రీ రామకృష్ణ యాత్రా స్పెషల్ సర్వీస్

నేపాల్

38 వ రోజు



కొత్త ఏజెంటు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, వార పత్రికలను స్వంత బార్యతలపై విక్రయించుటకు ఈ క్రిందివారిని మా న్యూస్ వెండర్‌గా నియమించడమైనది.

1-4-73 నుండి
పోరిగెట్టి హనుమంతరావు
ధనలక్ష్మి బుక్ డిపో
అద్దంకి, ఒంగోలుజిల్లా.

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి" విజయవాడ-10.







బిట్రగుంటలో రైల్వే వర్క్‌షాప్ ఏర్పాటు

ఎనిమిదికోట్లు ఆదా కాగలదని కార్మిక నాయకుడు శ్రీ చైతన్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 7—డ్రాడ్‌గేజ్ వ్యాగన్ వర్క్‌షాపు నిర్మాణానికి 18 కోట్ల 50 లక్షలు వ్యయం కాగలదని, అయితే బిట్రగుంటలో నెలకొల్పితే ఎనిమిదేళ్ల కొల్లలో పూర్తికాగలదని తద్వారా ఎనిమిదికోట్ల రూపాయలు ఆదా కాగలదని శ్రీ ఎ.వి.కె. చైతన్య మిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

శ్రీ చైతన్య ఆంధ్ర, తమిళనాడు, మైసూర్ రాష్ట్రాల రైల్వే కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి.

ఇక్కడకు 28 మైళ్ళ దూరాన గల బిట్రగుంటలో దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

ఈ ఫ్యాక్టరికి బిట్రగుంటలో అయిదు వందల ఎకరాల స్థలం కలదని, నిర్మాణం ముగిసిన వెయ్యి క్వార్టర్స్ కలవని, కోటి రూపాయలు విడవచేసే యాస్తులున్నవని, అంగేగాక నాలుగువేల లక్షల గ్యాలన్ల నీరు వస్తుంది అవుతున్నదని అందువల్ల డ్రాడ్‌గేజ్ రైల్వేవ్యాగన్ల వర్క్‌షాపుకు ఇది చాలా సముచితమైన ప్రదేశమని శ్రీ చైతన్య ఉద్ఘాటించారు.

శ్రీ వి.వి. నరసింహారావు ముఖ్యమంత్రిగావున్నపుడు కూడా ఈ ఫ్యాక్టరిని బిట్రగుంటలో నెలకొల్పడానికి అంగీకరించారని అన్నారు.

ఈ కర్మాగారాన్ని రాయగుండంలో నెలకొల్పినట్లయితే ప్రతిని నేకరించవలసివస్తుంది. అందువల్ల వ్యయం 20 కోట్ల రూపాయలు దాటుతుందని ఆయన హెచ్చరించారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎన్. కౌల్ అభిమానం తప్ప రాయగుండం పొందేదేమీ లేదని శ్రీ చైతన్య వ్యాఖ్యానించారు.

బిట్రగుంటలో జీవనవ్యయం 90 శాతం వుండగా రాయగుండంలో 150 శాతం కలదని. అక్కడ ఉద్యోగులకూడా చాలా అధికమని అన్నారు.

శ్రీ ఎన్. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కర్మాగారాన్ని బిట్రగుంటలో నెలకొల్పినట్లయితే అది నిజంగా ఆంధ్రాభివృద్ధి కార్యక్రమం అవుతుందని, మద్రాసు-విజయవాడ మార్గంలో బిట్రగుంట పెద్ద స్టేషన్ అని అన్నారు.

బిట్రగుంట పారిశ్రామికాభివృద్ధి సాధించిన పక్షాన నగరానికి దగ్గరగా వున్న పారిశ్రామిక ప్రగతి కాదుగా ప్రారంభ దశలోనూ లేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

సభకు డాక్టర్ డి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కె. మాధవరావు, ఎన్. వి. రమణయ్య, మాణిక్యారావు, వి. నరసింహారావు, టి. సుందరరామమూర్తి, కె. ఎస్. ఎన్. మూర్తి, సిహెచ్. శ్రీహరి ప్రసంగించారు.

స్థానిక సమస్యల గురించి శ్రీ ఇప్పగుంట రామమూర్తి ప్రసంగించారు.

శ్రీ ఎన్. లక్ష్మయ్య వందన సమర్పణ గావించారు.

ఈసభలో ఒక తీర్మానం ఆమోదిస్తూ నెల్లూరుజిల్లా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాలలో ఒకటని నలుపదిమంది పిర్యాదులు సిబ్బంది ఉపాధి కల్పించుటకు ఈ కర్మాగారాన్ని ఇక్కడ నెలకొల్పినట్లయితే నెల్లూరుజిల్లాకు న్యాయం చేకూరుతుందని పేర్కొన్నారు.

విపణి వీధి

విజయవాడ బుచియన్ మార్కెట్

విజయవాడ, ఏప్రిల్ 7—

వెండి 1 కి. గ్రా.	605_00
వెండి 10 గ్రా.	6_15

కొబ్బరి కాయలు (1000)

తమిళనాడు	780_00
ఆంధ్రప్రదేశ్	640_00

ధాన్యం

అప్పుచ్చు 100 కి. గ్రా.	66_00
నెంబర్లు	85_33

బియ్యం

అప్పుచ్చు 100 కి. గ్రా	120_00
నెంబర్లు	140_00

అపరాలు

కందులు	170_00
మినుములు	188_00
పెసలు	205_00
శనగలు	145_00
పేరుశనగ నూనె	670_00
పేరుశనగపప్పు	213_04
పేరుశనగపప్పు	32_00
నియాలు	225_00

మద్రాసు మార్కెట్టు

(టిపెనింగ్)

మద్రాసు, ఏప్రిల్ 7—

పేరుశనగపప్పు	235_00
పేరుశనగనూనె	588_00
పేరుశనగపిండి	70_00
ఆముదంనూనె	455_00

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

అమ్మకమునకు

గుడివాడలో — డాక్టరు అడ్డుమిల్లి నారాయణరావుగారి నర్సింగ్ హోమ్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారికి అమ్మబడును.

వివరములకు : విజయవాడ — ఫోను నెం. 76311

కృష్ణాజిల్లా రైస్ & ఆయిల్ మిల్లర్ల అత్యవసర సర్వసభ్య సమావేశం

పై సంఘ సర్వసభ్య సమావేశం ది 9-4-73వ తేదీ సోమవారం గం. 2-30 లకు మచిలీపట్టణం, గెడుగుపేటలో శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆర్య బియ్యపు యంత్రాలయ సంఘ భవనమందు జరుగును.

సభ్యులు ఇదే నోటీసుగా భావించి తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

విషయం : గవర్నమెంటువారి ప్రస్తుత బియ్యం ప్రొక్యూరుమెంటు విధానములోని సాధక, బాధకాలను గురించి చర్చించుట.

తుమ్మల రామబ్రహ్మం
కన్వీనర్
కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్.

విజయవాడ 6-4-73

అనంత్ నాకు నవతి తమ్ముడు. అతని తల్లి, చనిపోతూ అతన్ని నాకు అప్పగించి కన్నుమూసింది. అనంత్‌ని, అనంత్ ఆస్తిని కాపాడతానని ఆమెకు మాటయిచ్చాను. కాని అనంత్ అమాయకుడు. అతని ఆస్తికోసం అనేకమంది ఆడపిల్లలు అతని పెంటపడేవాళ్ళు. అలాంటిదే రోజాకూడా అనుకున్నాను నేను. రోజా ప్రవర్తన శంకించాను. అనంత్‌ను రోజాను విడదీయాలని బలవంతంగా ఆమెకు తాళికట్టాను. కాని నిజంతెలిసిన తరువాత తరగని బాధ అనుభవించాను.

నిసీయ.

4-ఖుదేదీయాలు
జీవనతరంగాలు
ఏప్రిల్ 20 విడుదల
నిర్మాత: ఎ.కోటేశ్వరరావు
దర్శకత్వం: కె.రామానాయుడు
సంగీతం: తాతినేని రామారావు
సినీయార్

అఖిల భారత అంకెల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు.

వెయ్యికి పైగా బహుమతులు పంచబడును.

జాగ్రత్తగా చదివి, తెలిసినా పరిష్కరించితే అదృష్టం మీ కొరకు బహుమతిగా ఎదురుచూస్తూ వుంటుంది.

మొదటి బహుమతి : న్యూ ఆటోమేటిక్ సెటి. రెండవ బహుమతి : అయిదువందలు. అల్ వరల్డ్ వెదర్ ప్రూఫ్ గోర్డన్ ట్రాన్సిస్టర్లు. ధర రు. 280/-. మూడవ బహుమతి : అయిదు వందలు. ఆలిండియా ట్రాన్సిస్టర్లు. హై ఫిడెలిటీ వెదర్ రు. 180/-.

మీరు చేయవలసినది?

3 (మూడు) నుంచి 11 (పదకొండు) వరకుగల అంకెలను బిలువుగా. అడ్డముగా. అయిమూలగా ఎటుకూడినా మొత్తము 21 (ఇరువది ఒకటి) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై భాగీ గులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 23-4-73. ఫలితం తేదీ: 25-4-73

సహాయము కొరకు 1; మొత్తముగం నమూనా.

5	10	3
4	6	8
9	2	7

పోటీకి నిబంధనలు : (1) నాదా కాగితము ఉపయోగించారి. (2) సవరణలు, దిద్దుబాటుల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము శాశ్వతమైనది, మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క పత్రబద్ధము మా అఫిషియల్ సీల్తుసొల్యూషన్‌తో పరిపోల్చి భద్రతంగా చూడబడును. సగదుగా బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో పత్రబద్ధముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డముగావున్న రెండు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును (7) మూడవబహుమతి: మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఎ వరుసలోనైనా సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) బహుమతి పొందినవారికి పోస్టేజి. ప్యాకింగ్. పెన్సు ఫీజు వగైరా చెల్లించుటకు తెలియచేయబడును. (9) బహుమతి గెలుపొందినవారు అందరూ పైన తెల్పిన బద్దులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించారి. మరియు మా నిబంధనలకు. మరియు లోబడి వుండారి. (10) ఫలితములు ఎక్స్‌ప్రెస్ లెటరీలో 40 పైసల పోస్టలుస్టాంపులు పంపారి. (11) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపారి. (12) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయారి. (13) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి. (14) ఆఖరి పోస్టింగ్ తేదీ మార్చుకొనే హక్కు ప్రమోటర్లు రిజర్వు చేసుకొనియున్నారు.

Director - Contest Department :
Wireless Corporation
Gita Colony, DELHI-31.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.



: కుమారి చంద్రకళ ఈ రోజు ఉదయం 9 గం॥లకు గుంటూరు — రాధాకృష్ణ టాకీస్‌లో మహిళలను కలుసుకుంటుంది!

"స్త్రీలకు మాత్రమే ప్రవేశము"